LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,253 | పేజీలు -12 | గురువారం - 08 - అక్టోంబర్ - 2026 | వెల రూ.2/-



## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. దర్శనానికి 12 గంటలు

- తిరుమల గిరులపై భక్తజన సందోహం
- టోకెన్లు లేకుండా వచ్చిన వారికి సర్వదర్శనానికి 12 గంటల సమయం
- భక్తులతో నిండిపోయిన 31 కంపార్ట్‌మెంట్లు
- మంగళవారం నాడు శ్రీవారి హుండీ ఆదాయం రూ. 5.33 కోట్లు



### విష్ణువు చివరి అవతారమైన 'కల్కి'గా మోదీ కనిపిస్తున్నారు..

## భూటాన్ ప్రధాని ఆసక్తికర వ్యాఖ్యలు

'వికసిత్ భారత్' అంటే 'వికసిత్ భూటాన్' కూడా అని వ్యాఖ్య

ప్రజా జీవితంలో మోదీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వ్యాఖ్యలు

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీపై భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే ప్రశంసల వర్షం కురిపించారు. మోదీని తనకు అన్నయ్యగా భావిస్తానని, ఆయనను విష్ణువు అవతారంగా కూడా చూస్తానని చెప్పారు. మోదీ 25 ఏళ్లుగా ప్రభుత్వ అధినేతగా మిగతా 2 లో

- ప్రధాని మోదీపై భూటాన్ ప్రధాని పీఎం టోబ్గే ప్రశంసల వర్షం
- గ్లోబల్ సౌత్ గొంతుకను ప్రపంచ వేదికపై వినిపించడంలో మోదీ కీలక పాత్ర పోషించారని వ్యాఖ్య
- 2019లోనే మోదీని విష్ణువు అవతారంగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసుకున్న టోబ్గే

### యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్..

## రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!

గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు

- ★ బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ
- ★ గరిష్ఠ డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి
- ★ జెన్‌కో, ట్రాన్స్‌కోల ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన డిప్యూటీ సీఎం



హైదరాబాద్: తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం మిగతా 2 లో

## ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక.. రెండు డీఏలు విడుదల



- ఉద్యోగులకు రెండు పెండింగ్ డీఏలు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- మొత్తం 6.37 శాతం పెరగనున్న కరువు భత్యం
- అక్టోబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపు
- ప్రభుత్వంపై ఏటా రూ. 2,500 కోట్ల అదనపు భారం

హైదరాబాద్: దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది.



## త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం.. బండి సంజయ్ నోట ఆసక్తికర మాటలు!

- బీజేపీ తనకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న కేంద్ర మంత్రి
- ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని వ్యాఖ్య
- పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని వెల్లడి
- కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి డ్రామాలని విమర్శ
- 'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపణ

### నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు..

## వాటిని మెడల్స్ గా భావిస్తా

తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌పై స్పందించిన రాహుల్ గాంధీ

- తనపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని వెల్లడి
- 'ఇండియా' కూటమి ఎంపీలతో ఖర్గే భోజన సమావేశం
- ఈసీపై పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయం
- భేటీ అనంతరం జంతర్ మంతర్‌లో నిరసనకు విపక్షాలు సిద్ధం



ఢిల్లీ: ఈసీ కార్యాలయం ముట్టడి నేపథ్యంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను తేలిగ్గా తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత, మిగతా 2 లో

### మూసీ ఒడ్డున ఓంకారేశ్వర ఆలయ

## అభివృద్ధికి రూ.1,108 కోట్లు

ఈ నిధులను ఆలయ అభివృద్ధి, ఆరు వరుసల రహదారి నిర్మాణానికి వినియోగించనున్నారు



- ఓంకారేశ్వర ఆలయానికి సాంకేతిక కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- కమిటీకి ఛైర్మన్‌గా ఆర్అండ్‌బీ ఇంజినీరింగ్ చీఫ్, కమిటీ కోఛైర్మన్‌గా పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ చీఫ్

హైదరాబాద్: మంచిరేవులలోని మూసీ నది ఒడ్డునున్న ఓంకారేశ్వర ఆలయ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రూ.1,108 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నిధులను ఆలయ అభివృద్ధి, ఆరు వరుసల రహదారి నిర్మాణానికి వినియోగించనున్నారు. మరోవైపు ఓంకారేశ్వర ఆలయానికి సాంకేతిక కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీకి ఛైర్మన్‌గా ఆర్అండ్‌బీ ఇంజినీరింగ్ చీఫ్, కమిటీ కోఛైర్మన్‌గా పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ చీఫ్ వ్యవహరించనున్నారు.



## కుమార్తె పెళ్లికి తమిళనాడు సీఎం విజయ్‌ను ఆహ్వానించిన వైఎస్ షర్మిల

- తమిళనాడు సీఎం విజయ్‌తో ఏపీసీసీ చీఫ్ షర్మిల భేటీ
- భర్త అనిల్ కుమార్‌తో కలిసి సీఎంను కలిసిన షర్మిల
- కుమార్తె అంజలి రెడ్డి వివాహానికి విజయ్‌ను ఆహ్వానించిన దంపతులు
- వివాహ పత్రిక అందించి వేడుకకు రావాల్సిందిగా విజ్ఞప్తి

# పాతికేళ్ల ప్రజా ప్రస్థానం..

## ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం

25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని కొనియాడిన రాష్ట్ర మంత్రివర్గం

- ★ భారత్ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై పెంచారని ప్రశంస
- ★ దూరదృష్టి, సమర్థ పాలనతో దేశానికి దిశానిర్దేశం చేస్తున్నారని కితాబు
- ★ దేశసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష



అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. అసాధారణ క్రమశిక్షణ, నిబద్ధత, గొప్ప దార్శనికతతో మోదీ దేశానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రివర్గం ప్రశంసించింది. తన దార్శనికత, స్పష్టమైన లక్ష్యాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలిపారని తీర్మానంలో పేర్కొంది. మౌలిక సదుపాయాలు, మిగతా 2 లో

### ఐదు లక్ష్యాలు నిర్దేశిస్తూ.. భారతీయులకు

## సరికొత్త నినాదం ఇచ్చిన ప్రధాని మోదీ

'మనం సాధించగలం' అంటూ మోదీ నినాదం

- ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని మోదీ
- 2047 నాటికి వికసిత భారత్‌తో పాటు ఐదు భారీ లక్ష్యాల ప్రకటన



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజల్లో సరికొత్త స్ఫూర్తిని నింపుతూ "మనం సాధించగలం" అనే కొత్త నినాదాన్ని ఇచ్చారు. తాను ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, మిగతా 2 లో

## ఐదు లక్ష్యాలు నిర్దేశిస్తూ.. భారతీయులకు
# సరికొత్త నినాదం ఇచ్చిన ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజల్లో సరికొత్త స్ఫూర్తిని నింపుతూ "మనం సాధించగలం" అనే కొత్త నినాదాన్ని ఇచ్చారు. తాను ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, బుధవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశం ముందు ఐదు భారీ లక్ష్యాలను ఉంచి, వాటిని సాధించి తీరాలని పిలుపునిచ్చారు. సరిగ్గా పాతికేళ్ల క్రితం, 2001 అక్టోబర్ 7న నరేంద్ర మోదీ తొలిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కేశూభాయ్ పటేల్ తర్వాత రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రత్యేకమైన రోజును కేవలం జ్ఞాపకాలకే పరిమితం చేయకుండా, దేశం కోసం కొత్త సంకల్పం తీసుకునే రోజుగా ఆయన మలిచారు. "ఈ రోజు కేవలం గతాన్ని స్మరించుకునేది మాత్రమే కాదు, మన సంకల్పంలో కొత్త శక్తిని నింపే రోజు. మనం ఏదైనా సాధించగలమనే వాగ్దానాన్ని పునరుద్ఘాటించే రోజు" అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యంతో పాటు మరో ఐదు కీలక లక్ష్యాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ముందుంచారు. అవి:

1. ప్రపంచంలోని మొదటి మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్‌ను నిలపడం.
2. ఆత్మనిర్భర్ భారత్ (స్వయం సమృద్ధి) సాధించడం.
3. భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా (గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్) తీర్చిదిద్దడం.
4. ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడం.
5. అంతరిక్షంలోకి మానవసహిత యాత్రను చేపట్టడం.

ప్రధాని మోదీ ఒక్కో లక్ష్యాన్ని ప్రకటిస్తున్నప్పుడు, స్టేడియంలోని వేలాది మంది ప్రజలు "మనం సాధించగలం" అంటూ మిన్నంటేలా నినదించారు. ఈ ఉత్సాహం, ఆత్మవిశ్వాసం అసాధారణమైనవని ప్రధాని ప్రశంసించారు.

సంక్షోభాలను ఎదుర్కొని నిలిచాం

గతంలో సంక్షోభాలు తలెత్తినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యేదని, కానీ నేడు సంక్షోభ సమయాల్లో భారత్ చూపుతున్న పటిష్ఠత, స్థితిస్థాపకత గురించి ప్రపంచం చర్చించుకుంటోందని మోదీ అన్నారు. "ఒకప్పుడు దేశంలో విధానపరమైన స్తబ్దత (పాలసీ పారాలిసిస్) గురించి చర్చ జరిగేది. నేడు సంస్కరణల ఎక్స్‌ప్రెస్ గురించి మాట్లాడుకుంటున్నారు" అంటూ అప్పటి యూపీఏ-2 ప్రభుత్వాన్ని ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. చిన్న లక్ష్యాలు పెట్టుకోవడం దేశ సామర్థ్యాన్ని తక్కువ చేయడమేనని, అందుకే భారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాలన్నీ 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకేనని మోదీ స్పష్టం చేశారు.

సవాళ్ల నడుమ స్ఫూర్తి నింపే ప్రయత్నం

ప్రతిపక్షాల నుంచి విమర్శలు, నిరసనలు ఎదురవుతున్న తరుణంలో, ఈ కార్యక్రమం ద్వారా పార్టీ శ్రేణుల్లో, మద్దతుదారుల్లో మోదీ ఆత్మవిశ్వాసం నింపే ప్రయత్నం చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) విషయంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ సాగుతున్న నిరసనలు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆరోపణలు, యూజీసీ మార్గదర్శకాలపై వ్యతిరేకత వంటి సవాళ్లను ప్రభుత్వం ఎదుర్కొంటోన్న నేపథ్యంలో, ప్రధాని ప్రసంగం బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది.

## అందుకు దేశ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా: ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రభుత్వాధినేతగా తాను నిరంతరాయంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకమే తనకు అతిపెద్ద బాధ్యత అని, తనపై ఈ దేశంలోని ప్రతి పౌరుడికీ గొప్ప హక్కు ఉందని ఆయన అన్నారు. నేడు ఢిల్లీలో జరిగిన 'వికసిత్ భారత్ సంకల్ప్ సభ'లో పాల్గొన్న మోదీ, ఈ చారిత్రక మైలురాయి సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీకి ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలు చల్లుతూ, బీజేపీ జెండాలు ఊపుతూ 'భారత్ మాతా కీ జై', 'స్వాగత్ హై భాయ్ స్వాగత్ హై, మోదీజీ కా స్వాగత్ హై' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చాలామంది ఈ దృశ్యాలను తమ ఫోన్లలో బంధించేందుకు ఉత్సాహం చూపారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ మైలురాయిని చేరుకుంటానని అస్సలు ఊహించలేదు. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదానికి నిదర్శనం. ప్రజాస్వామ్యంపై అపారమైన విశ్వాసం ఉన్న భారతీయ జనతా పార్టీ, ఎన్డీఏ, ఇతర రాజకీయ సహచరులందరికీ నా కృతజ్ఞతలు. దేశ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికలు ఏవైనా, గత 25 ఏళ్లుగా ప్రజలు నన్ను తమ సేవకుడిగా ఎంచుకున్నారు" అని తెలిపారు. "నాకు ప్రజలే దైవ స్వరూపం. లక్షలాది మంది దేశప్రజల నమ్మకం, కార్యకర్తల కష్టమే నాకు ఎప్పటికీ అతిపెద్ద బలం. ఈ దేశం నాకు ఎంతో ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత కూడా అతిపెద్దది. నాపై ఈ దేశంలోని ప్రతి పౌరుడికీ గొప్ప హక్కు ఉందని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను" అని మోదీ భావోద్వేగంగా ప్రసంగించారు. ఈ 25 ఏళ్ల ప్రస్థానం పూర్తయిన సందర్భంగా ఈరోజు ఉదయం ఢిల్లీలోని సరోజినీ నగర్‌లో ఉన్న శ్రీ వినాయక మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న తన కుటుంబ సభ్యుల (ప్రజల) సంతోషం, శ్రేయస్సు, ఆరోగ్యం కోసం ప్రార్థించినట్లు ఆయన వివరించారు. 2001 అక్టోబర్ 7న కేశూభాయ్ పటేల్ స్థానంలో నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. వినాశకరమైన భుజ్ భూకంపం అనంతర పరిణామాలు, రాజకీయ, పరిపాలనాపరమైన సవాళ్లతో రాష్ట్రం సతమతమవుతున్న క్లిష్ట సమయంలో ఆయన ఆ పదవిని అలంకరించారు. 2014 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగి, ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి మూడుసార్లు ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. ప్రధానమంత్రిగా మోదీ హయాంలో అంతర్జాతీయంగా భారత్‌కు గుర్తింపు గణనీయంగా పెరిగింది. ప్రభుత్వం దౌత్యపరమైన సంబంధాలను బలోపేతం చేయడం, ప్రపంచంలోని ప్రధాన దేశాలతో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించడం, 'గ్లోబల్ సౌత్' దేశాలకు భారత్‌ను కీలక గొంతుకగా నిలబెట్టడంలో ప్రత్యేక చొరవ తీసుకుంది.

## 12 అజెండా అంశాలకు ఆమోదం తెలిపిన ఏపీ కేబినెట్



అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని అభినందిస్తూ ఏపీ కేబినెట్ ప్రత్యేక తీర్మానం ఆమోదించిందని మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. 'తల్లికి వందనం'కు రూ.10,208 కోట్లు కేటాయించి 68.05 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి కల్పించడంతో పాటు.. వసతి గృహాలు, గురుకులాల డైట్ ఛార్జీలను 10 శాతం పెంచినట్లు చెప్పారు. విదేశీ, ప్రైవేట్ వర్సిటీలను ఆకర్షించే ఉన్నత విద్యా విధానం-2026, గిరిజన విద్యార్థులకు ఐఐటీ-జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్, రేపల్లె ఆస్పత్రి విస్తరణ వంటి కీలక నిర్ణయాలను కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. విధి నిర్వహణలో మృతిచెందిన ఆశా కార్యకర్తలకు రూ.1.50 లక్షల వరకు గ్రాట్యుటీ, కొండేపిలో గురుకులానికి 7 ఎకరాలు, ఆయుష్మాన్‌భవకు 7.66 ఎకరాల కేటాయింపుతో పాటు పేదల ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారానికి మంత్రుల సబ్‌కమిటీ ఏర్పాటు చేసినట్లు పార్థసారథి తెలిపారు.

కేబినెట్ భేటీలో 12 అంశాలకు ఆమోదం..

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన దాదాపు 3 గంటల పాటు సాగిన కేబినెట్ భేటీలో 12 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. హార్టికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కోసం రూ.20.62 కోట్ల ఇన్నొవేషన్ ప్రాజెక్టుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. విశాఖ మలివకాలనలో గిరిజన విద్యార్థుల కోసం ××-జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కేబినెట్ భేటీకి మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్‌రెడ్డి, సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్ గైర్హాజరయ్యారు. కేబినెట్ భేటీ అనంతరం రాజధాని భూముల అంశంపై మంత్రి నారాయణకు సీఎం పలు సూచనలు చేశారు. కేటగిరీ-4, ఎండోమెంట్ భూముల అంశంపై చర్చించారు. భూములకు సంబంధించిన న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత మరోసారి తన దృష్టికి తీసుకురావాలని సీఎం తెలిపారు.

# నిబద్ధతతో పనిచేస్తే నామినేటెడ్ పదవి

150 మంది కార్యకర్తలకు అవకాశం

తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి లోకేశ్ వెల్లడి

అమరావతి: పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకులు, కార్యకర్తలు కొందర్ని ఎవరి సిఫారసు అవసరం లేకుండా నేరుగా నామినేటెడ్ పదవులకు ఎంపిక చేసినట్లు తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. 2024 ఎన్నికలకు ముందు నుంచి పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన అన్ని కార్యక్రమాల్లోనూ పనితీరును ప్రామాణికంగా పనితీరు కనబరిచి, అవార్డులు అందుకున్నవారి నుంచి పదవులకు ఎంపిక చేస్తామన్నారు. మొత్తం ఆరు కార్యక్రమాల్లోనూ అత్యుత్తమ పనితీరు కనబరిచి, అవార్డులు అందుకున్నవారికి తొలి ప్రాధాన్యమిస్తామని చెప్పారు. ఆ తర్వాత ఐదు, నాలుగు కార్యక్రమాల్లో అవార్డులు సాధించినవారికి అవకాశమిస్తామన్నారు. మంగళవారం ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో అవార్డు విజేతలైన కార్యకర్తలతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. 'పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో నిబద్ధతతో పాల్గొన్నవారిని గుర్తించి.. వారి స్థాయిని, సామర్థ్యాన్ని బట్టి రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవుల్లో నియమిస్తాం. ఈ ప్రతిపాదనకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ఆమోదం తెలిపారు. తొలి దశలో 150 మందిని ప్రాథమికంగా గుర్తించాం' అని వివరించారు.

కార్యకర్తలను పట్టించుకోని ఎమ్మెల్యేలకు హెచ్చరిక

కార్యకర్తలకు మొదటి నుంచి తెదేపా పెద్దపీట వేస్తోందని, అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని లోకేశ్ తెలిపారు. వారి సంక్షేమానికి ఇప్పటి వరకు రూ.200 కోట్లు ఖర్చు చేశామన్నారు. 'ఎమ్మెల్యేలు నిరంతరం కార్యకర్తలతో మాట్లాడాలి, వారికి అందుబాటులో ఉండాలని చెబుతున్నాం. మాట వినని వారిని గట్టిగానే హెచ్చరిస్తున్నాం. కూటమి పార్టీల విస్తృత సమన్వయంతో పనిచేస్తున్నాం. ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలున్నా సర్దుబాటు చేసుకుంటూ ముందుకెళ్తాం. పార్టీ స్థాపించి నాలుగు దశాబ్దాలు దాటినా ఇంకా అన్ని జిల్లాల్లో కార్యాలయాల్లేవు. ప్రస్తుతం వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. భవిష్యత్తులో నియోజకవర్గ స్థాయిలోనూ పార్టీ కార్యాలయాలు నిర్మిస్తాం. ముఖ్యమంత్రి, నేను కార్యకర్తలతో నిర్వహిస్తున్న సమావేశాలు వచ్చే డిసెంబరు నాటికి 175 నియోజకవర్గాల్లోనూ పూర్తవుతాయి. తర్వాత రెండో దఫా సమావేశాలు ప్రారంభిస్తాం. ఇటీవల నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం 40 రోజుల కార్యక్రమంగా చేశాం. భవిష్యత్తుల్లో ఇంకా తక్కువ రోజుల్లోనే ఇంటింటికీ చేరాలన్న లక్ష్యంతో కార్యక్రమాలు రూపొందిస్తాం' అని లోకేశ్ వెల్లడించారు.

## పాతికేళ్ల ప్రజా ప్రస్థానం..
# ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం

అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. అసాధారణ క్రమశిక్షణ, నిబద్ధత, గొప్ప దార్శనికతతో మోదీ దేశానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రివర్గం ప్రశంసించింది. తన దార్శనికత, స్పష్టమైన లక్ష్యాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలిపారని తీర్మానంలో పేర్కొంది. మౌలిక సదుపాయాలు, సాంకేతికత, సంక్షేమం, పారిశ్రామిక రంగాల్లో దేశాన్ని అభ్యుదయ పథంలో నడిపిస్తున్నారని మంత్రివర్గం స్పష్టం చేసింది. సృజనాత్మకతకు, నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ పారదర్శకమైన, వేగవంతమైన పాలన అందిస్తున్నారని అభిప్రాయపడింది. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేస్తూ దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపిస్తున్నారని కొనియాడింది. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రధాని మోదీ దేశానికి స్థిరమైన, పటిష్ఠమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని కేబినెట్ వెల్లడించింది. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూనే, దేశ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చి అంతర్జాతీయ వేదికలపై భారత్ గౌరవాన్ని ఇనుమడింపజేశారని ప్రశంసించింది. వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా ప్రపంచ దేశాలతో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కృషి అనిర్వచనీయమని అభిప్రాయపడింది. ఆధునిక, సాంకేతిక, స్వయం సమృద్ధి కలిగిన నవభారత నిర్మాణానికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తీర్మానం తెలిపింది. మోదీ దార్శనికత, రాజనీతిజ్ఞతతో భారత ప్రగతికి పటిష్ఠమైన పునాదులు పడ్డాయని ఏపీ మంత్రివర్గం అభిప్రాయపడింది. 21వ శతాబ్దం ప్రధాని మోదీ నాయకత్వానిదేనని, దేశసేవలో ఆయన మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆకాంక్షిస్తూ కేబినెట్ తన తీర్మానంలో పేర్కొంది.

## నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు..
# వాటిని మెడల్స్ గా భావిస్తా: రాహుల్ గాంధీ

ఢిల్లీ: ఈసీ కార్యాలయం ముట్టడి నేపథ్యంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను తేలిగ్గా తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తన లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఎఫ్ఐఆర్ లు నమోదు చేసుకున్నా తానేమీ వెనుకంజ వేయబోనని, ఆ కేసులను మెడల్స్ గా భావిస్తానని అన్నారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేనని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో నేడు జన్‌పథ్‌లోని సాగర్ రత్న రెస్టారెంట్‌లో విపక్ష ఎంపీల భోజన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని, 'ఓట్ల దొంగతనం' అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా మాట్లాడుతూ.. 'ఇది లంచ్ మాత్రమే కాదు, ఒక లాంచ్ కూడా కావచ్చు' అని చమత్కరించారు. కాగా, మంవారం 'ఓట్ల దొంగతనం' జరిగిందంటూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న విపక్ష ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలు ఆకాశవాణి భవన్‌లోకి ప్రవేశించి సుమారు 8 గంటల పాటు బైఠాయించారు. అనుమతి లేకుండా భవనంలోకి ప్రవేశించినందుకు పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌పై స్పందిస్తూ రాహుల్ గాంధీ, "నాపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. నా లక్ష్యం 100" అని తేలికగా వ్యాఖ్యానించారు. భోజన భేటీ అనంతరం, ఎంపీలందరూ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లో బయలుదేరారు. మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, జ్ఞానేశ్ కుమార్ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసులు జంతర్ మంతర్, ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లే మార్గాల్లో భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు.

## కుమార్తె పెళ్లికి తమిళనాడు సీఎం
# విజయ్‌ను ఆహ్వానించిన వైఎస్ షర్మిల

అమరావతి: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తన కుమార్తె వివాహ వేడుకకు ఆయన్ను ఆహ్వానించేందుకు షర్మిల తన భర్త అనిల్ కుమార్‌తో కలిసి నేడు చెన్నై వెళ్లారు. అక్కడ ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం విజయ్‌ను నేరుగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. వచ్చే నెల 25న తన కుమార్తె వైఎస్ అంజలి రెడ్డి వివాహం జరగనున్నట్లు షర్మిల తెలిపారు. ఈ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని సీఎం విజయ్‌ను సాదరంగా కోరారు. ఈ సమావేశం అనంతరం షర్మిల సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. తమకు సమయం కేటాయించిన సీఎం విజయ్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆయన చూపిన ఆప్యాయత, అనురాగం ఎంతో ఆనందాన్ని కలిగించాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాబోయే దంపతులకు సీఎం విజయ్ తన శుభాకాంక్షలు తెలియజేసినట్లు వైఎస్ షర్మిల వివరించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## విష్ణువు చివరి అవతారమైన 'కల్కి'గా మోదీ
## కనిపిస్తున్నారు.. భూటాన్ ప్రధాని ఆసక్తికర వ్యాఖ్యలు

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీపై భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే ప్రశంసల వర్షం కురిపించారు. మోదీని తనకు అన్నయ్యగా భావిస్తానని, ఆయనను విష్ణువు అవతారంగా కూడా చూస్తానని చెప్పారు. మోదీ 25 ఏళ్లుగా ప్రభుత్వ అధినేతగా కొనసాగుతూ ప్రజా సేవ చేస్తున్న తీరును కొనియాడారు. మోదీ నాయకత్వంలో పొరుగు దేశాలతో సంబంధాలకు భారత్ ప్రాధాన్యం ఇస్తోందని టోబ్గే పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాల గొంతుకను ప్రపంచ వేదికపై బలంగా వినిపించడంలో మోదీ కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఆఫ్రికన్ యూనియన్‌ను జీ20లో శాశ్వత సభ్యుడిగా చేర్చడంలోనూ ఆయన కృషిని ప్రశంసించారు. మోదీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న టోబ్గే.. ఆయనను చాలాకాలంగా అన్నయ్యగా భావిస్తున్నానని తెలిపారు. తర్వాత ఆయనను మార్గదర్శకుడిగా కూడా చూసినట్లు చెప్పారు. 2019లో మోదీని విష్ణువు అవతారంగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. 2024లో ఢిల్లీలో మోదీని కలిసినప్పుడు తాను గతంలో చెప్పిన మాటల గురించి ఆలోచించానని, తాను తప్పుగా చెప్పలేదని తేల్చుకున్నానన్నారు. విష్ణువు చివరి అవతారమైన కల్కిగా మోదీ కనిపిస్తున్నారని టోబ్గే అన్నారు. అశాంతిని తొలగించి ధర్మాన్ని పునరుద్ధరించి కొత్త మార్పుకు నాంది పలికే అవతారమే కల్కి అని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' అంటే 'వికసిత్ భూటాన్' కూడా అని టోబ్గే వ్యాఖ్యానించారు. 2014లో ప్రధాని అయిన కొద్ది వారాల్లోనే మోదీ తన తొలి విదేశీ పర్యటనకు భూటాన్‌ను ఎంచుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆ పర్యటనలో భారత్-భూటాన్ సంబంధాలను 'బీ4బీ'గా మోదీ అభివర్ణించారని తెలిపారు. అంటే 'భూటాన్ కోసం భారత్.. భారత్ కోసం భూటాన్' అని వివరించారు. భూటాన్ అభివృద్ధి ప్రణాళికలకు భారత్ అందిస్తున్న సహకారాన్ని టోబ్గే ప్రశంసించారు. 13వ పంచవర్ష ప్రణాళిక కోసం భారత్ అందించే సాయాన్ని మోదీ ప్రభుత్వం రూ.10 వేల కోట్లకు పెంచిందని చెప్పారు. విద్య, వైద్యం, మౌలిక వసతులు, జల విద్యుత్, సాంకేతికత, వ్యవసాయం, వ్యాపార రంగాల్లో ఇరు దేశాల సహకారం విస్తరించిందన్నారు. భూటాన్ రాజు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీ ప్రాజెక్టుకు భారత్ పూర్తి మద్దతు ఇస్తోందని తెలిపారు. రైలు మార్గాలు, సరిహద్దు మౌలిక వసతులు, విమాన, డిజిటల్ కనెక్టివిటీ అభివృద్ధి దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..
# దర్శనానికి 12 గంటలు

తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. బుధవారం ఉదయం నాటికి, శ్రీవారి దర్శనం కోసం 31 వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 12 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. మంగళవారం (అక్టోబర్ 6) ఒక్కరోజే 73,629 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 27,525 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 5.33 కోట్లుగా నమోదైంది. అదేవిధంగా, టీటీడీ నిన్న 3.91 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయించింది. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద సత్రంలో 1.75 లక్షల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో 3,334 మందికి వైద్య సేవలు అందించినట్లు అధికారులు తెలిపారు. భక్తుల రద్దీ నేపథ్యంలో టీటీడీ తగిన ఏర్పాట్లు చేస్తోంది.

## రాయలసీమకు ఏం చేశారు?
## రూ.24,000 కోట్లు ఎక్కడ?: చంద్రబాబుపై రోజా ఫైర్

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాయలసీమలో కరవు, సాగునీటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, అభివృద్ధిపై కేవలం గొప్పలు చెబుతోందని ఆమె ఆరోపించారు. చిత్తూరులో మీడియాతో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ మాటలకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదన్నారు. "రాయలసీమపై ప్రేమ ఉందని చెబుతారు. కానీ ఈ ప్రాంతానికి ఏం చేశారు? రూ.24,000 కోట్లతో ప్రాజెక్టులు చేపట్టామని అంటున్నారు. అవి ఎక్కడున్నాయో ప్రజలకు చూపించండి" అని రోజా సవాల్ విసిరారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరవు, చంద్రబాబు కవలలని, ప్రస్తుత పాలనలో నీటి కొరత మరింత తీవ్రమైందని ఆమె వ్యాఖ్యానించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి, జగన్ హయాంలో చేపట్టిన సాగునీటి, వ్యవసాయ చర్యల నుంచి ప్రభుత్వం పాఠాలు నేర్చుకోవాలని రోజా సూచించారు. 'రైజింగ్ రాయలసీమ' అంటూ నినాదాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, కొత్తగా ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారో అధికారిక లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోటీ పడుతున్నారని ఆమె ఆరోపించారు.

## ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక..
## రెండు డీఏలు విడుదల

హైదరాబాద్: దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరవు భత్యాన్ని (డీఏ) మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 1వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, 2024 జనవరి 1 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి, 2024 జులై 1 నుంచి 40.04 శాతానికి పెరగనుంది. దీంతో ఉద్యోగుల డీఏ మొత్తం 6.37 శాతం పెరిగినట్లయింది. పెరిగిన డీఏను అక్టోబరు నెల వేతనంతో కలిపి చెల్లించనున్నారు. అంటే నవంబరు 1వ తేదీన ఈ మొత్తం ఉద్యోగుల ఖాతాల్లో జమ కానుంది. 2024 జనవరి నుంచి 2026 సెప్టెంబర్ వరకు పేరుకుపోయిన బకాయిలను జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) ఖాతాల్లో జమ చేస్తారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) పరిధిలోకి వచ్చే వారికి ఈ బకాయిలను విడతల వారీగా చెల్లించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ ఖజానాపై ఏటా సుమారు రూ. 2,500 కోట్ల అదనపు భారం పడనుందని అంచనా. కేవలం బకాయిల చెల్లింపు కోసమే దాదాపు రూ. 6,174 కోట్లు అవసరమవుతాయి. తాజా పెంపుతో రాష్ట్రంలోని సుమారు 7 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, ఇతర అర్హత కలిగిన సిబ్బంది లబ్ధి పొందనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే వెల్లడించారు.

## ఏపీలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు
# చేయబోతున్నాం: రామ్మోహన్ నాయుడు



అమరావతి: ఏపీలో కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. శ్రీకాకుళం, కుప్పం, నాగార్జున సాగర్ సమీపంలో, అమరావతి వంటి ప్రాంతాల్లో ఈ నూతన విమానాశ్రయాలు రానున్నాయని చెప్పారు. ఇప్పటికే శ్రీకాకుళం, కుప్పం ఎయిర్‌పోర్టులకు భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని మంత్రి స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంతో ఉత్తరాంధ్ర ప్రాంతం ఒక మినీ ఎకనామిక్ సిటీగా రూపాంతరం చెందనుందని కేంద్ర మంత్రి అన్నారు. ఈ ఎయిర్‌పోర్ట్ ఈ ప్రాంత అభివృద్ధికి ఒక చోదకశక్తిగా పనిచేస్తుందని, వలసలను నివారించడంలో కీలకపాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలో భారీ పారిశ్రామిక అభివృద్ధి జరగనుందని, భోగాపురం విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'విశాఖ ఎకనామిక్ రీజియన్' కూడా త్వరలోనే వాస్తవరూపం దాల్చనుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

## యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్..
# రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!

హైదరాబాద్: తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఇలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి బొగ్గు లింకేజీ ఇస్తామని హామీ ఇచ్చి యాదాద్రి ప్లాంట్‌ను ప్రారంభించిందని, కానీ ప్లాంట్‌కు అవసరమైన జీ9 గ్రేడ్ బొగ్గు సింగరేణిలో అందుబాటులో లేదని భట్టి గుర్తుచేశారు. సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నులు, మిగిలింది దిగుమతి చేసుకుంటామని ఒప్పందాలు చేసుకున్నా, బీఆర్ఎస్ హయాంలో వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. బొగ్గు అనుసంధానం లేకుండానే ప్లాంట్‌ను నిర్మించారా లేదా అనే దానిపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేసి మూడు యూనిట్లను ప్రారంభించిందని భట్టి వివరించారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలను ప్రైవేటీకరిస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు విద్యుత్ అంశంపై రాద్ధాంతం చేస్తున్నాయని, తమ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

## త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం..
# బండి సంజయ్ నోట ఆసక్తికర మాటలు!

అమరావతి: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు త్వరలో తెలంగాణ బీజేపీలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే ప్రచారం జరుగుతున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తనకు ఎన్నో పదవులు, అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని, కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో 'సేవా జ్యోతి' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్.. కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పడం అంతా డ్రామానేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై పోరాడే సత్తా బీఆర్ఎస్‌కు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సహా విపక్షాలు చేస్తున్న విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. 'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపించారు. 1946లో కాంగ్రెస్ పీసీసీలన్నీ సర్దార్ పటేల్ ప్రధాని కావాలని ప్రతిపాదించినా.. నెహ్రూను ప్రధాని చేశారని విమర్శించారు. దేశంలో బోగస్ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్సే చెప్పిందని, ఇప్పుడు వాటిని తొలగిస్తుంటే ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు. ప్రధాని మోదీకి ఓటు, సీటు చోరీ చేయాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబం, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు ఆయనకు అవసరం లేదని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సహా కొన్ని పార్టీలు చెప్పే మాటలు నమ్మి యువత మోసపోవద్దని బండి సంజయ్ సూచించారు. 2014కు ముందు, ఇప్పటి భారత్‌ను పోల్చి చూడాలని కోరారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ సంస్థ అని, అది బీజేపీ జేబు సంస్థ కాదన్నారు. రాజ్యాంగ సంస్థను బదనాం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఎన్నికల సంఘాన్ని కలవాలంటే అపాయింట్‌మెంట్ తీసుకోవాలని రాహుల్ గాంధీకి సూచించారు. వందల మందితో వెళ్లి దాడి చేస్తే పోలీసులు అడ్డుకోక ఏం చేస్తారని ప్రశ్నించారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్యమన్నారు. తెలంగాణలో అక్రమ చొరబాటుదారుల ఓట్లపై కూడా బండి సంజయ్ ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోనే 30 వేలకు పైగా రోహింగ్యాల ఓట్లు ఉన్నాయని అన్నారు.

## ప్రజాసేవలో ప్రధాని మోదీ పాతికేళ్లు..
# లోకేశ్ ప్రత్యేక పూజలు



అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అమరావతిలోని వెంకటపాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయన, ప్రధాని మోదీ పేరు మీద అర్చన జరిపించి స్వామివారిని దర్శించుకున్నారు. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రధాని మోదీ ప్రస్థానం ప్రారంభమై, నేటితో 25 ఏళ్లు (రజతోత్సవం) పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో లోకేశ్ పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ శ్రేయస్సు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రధానికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆయన తలపెట్టిన 'వికసిత్ భారత్' వజ్రసంకల్పం నెరవేరాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రధాని మోదీని 'ఆధునిక ఉక్కు మనిషి'గా అభివర్ణించిన లోకేశ్, ప్రపంచంలోనే దేశాన్ని అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలనే లక్ష్యంతో ఆయన నిస్వార్థంగా పనిచేస్తున్నారని అన్నారు. ఆయనకు దేవుడు మరిన్ని శక్తియుక్తులు ప్రసాదించాలని ఆకాంక్షించారు. మోదీ ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా 'సేవా సంకల్ప్ యాత్ర' నిర్వహించడం దేశాభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనమని లోకేశ్ వ్యాఖ్యానించారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## జనగామ గుండ్లగడ్డ లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో గణపతి పూజ,గుంజ పూజ కార్యక్రమం

శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం గుండ్లగడ్డ కిష్టబావి



**జనగామ జిల్లా. (ప్రతినిధి ):** జనగామ పట్టణంలో శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం గుండ్లగడ్డ కిష్టబావి ,నందు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా. బుధవారం రోజున ఉదయం 7:00లకు గణపతి పూజలిగుంజ (కర్ర)పూజ కార్యక్రమంలి అమ్మవారి ఆశీస్సులతో గురువులు పెద్దలు మాన్యులు కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమంలో గుదినియత్రియంబకేష్, కోయల్ కార్ శేషువిరాట్ జీ, ఆకుల నరేష్, సిరిమల్లె అనిల్, చెల్లోజు నవీన్ చారి, కొత్తపల్లి సత్తయ్య, గోగికార్ రేణుక బాయి, గుదినీయ వైష్ణవి, కోయల్ కార్ లలితాదేవి, సమన్య,చిదాన్వి శ్రీ, సోమాన్ష్,స్నిగ్ధశ్రీ ,భక్తులు, వార్డు ప్రముఖులు,కమిటీ సభ్యులు అందరు పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యతపై రాజీ లేదు : సర్పంచ్ దండు ప్రవీణ్

అప్పాయిగూడెంలో అభివృద్ధి పనులను ఆకస్మికంగా పరిశీలించిన ప్రాజెక్టు అధికారి శ్రీరామ్





**సింగరేణి, అక్టోబర్ 7 (లోకల్ గైడ్ న్యూస్):** అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం అభివృద్ధి పనులను ప్రాజెక్టు అధికారి శ్రీరామ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల పురోగతి, నాణ్యత, అమలు తీరును పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. అప్పాయిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న సామూహిక ఇంకుడు గుంత నిర్మాణ పనులను శ్రీరామ్ పరిశీలించారు. పనులు నిర్దేశిత ప్రమాణాల ప్రకారం జరుగుతున్నాయా, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు. పనుల్లో పాల్గొంటున్న కూలీలకు పని ప్రదేశంలో భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ దండు ప్రవీణ్ తెలిపారు. పనుల విషయంలో నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా సంబంధిత అధికారుల సూచనల మేరకు ముందుకు సాగుతామని పేర్కొన్నారు. పనుల్లో పారదర్శకత పాటించాలని, కూలీలకు అవసరమైన భద్రతా చర్యలు కల్పించాలని, నిర్ణీత కాలవ్యవధిలో పనులను పూర్తి చేయాలని అధికారులు సూచించారు. ఈ తనిఖీలో సహాయ ప్రాజెక్టు అధికారులు శ్రీదేవి, చలపతిరావు, మండల అభివృద్ధి అధికారి పద్మ, సర్పంచ్ దండు ప్రవీణ్, సహాయ కార్యక్రమ అధికారి కోటేశ్వరరావు, ఇంజినీరింగ్ అధికారి సుధీర్, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి, సాంకేతిక సహాయకులు వసంత్, రాంబాబు, పార్వతి, చేతిపంపుల మరమ్మతుల కార్మికుడు మోహన్‌రావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడాలి:గుడిపూడి తిరుమల రావు

పారదర్శకత, నిష్పక్షపాతమే ఎన్నికల సంఘానికి ప్రాధాన్యం కావాలి: గుడిపూడి తిరుమల రావు



**కారేపల్లి, అక్టోబర్ 7 (లోకల్ గైడ్ న్యూస్):** ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని కాపాడేలా కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమల రావు అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రతిపక్షాలు, ప్రజలు వ్యక్తం చేస్తున్న అనుమానాలు, ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పష్టమైన ఆధారాలతో సమాధానం ఇవ్వాలని కోరారు. ఓటర్ల జాబితాల రూపకల్పన నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో పారదర్శకత ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సంఘం పనితీరుపై వస్తున్న ఆరోపణలకు సంతృప్తికరమైన వివరణ ఇవ్వలేని పరిస్థితి ఉంటే, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని తిరుమల రావు డిమాండ్ చేశారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నప్పటికీ ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజల ఓటు హక్కును పరిరక్షించడం ద్వారా ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలని గుడిపూడి తిరుమల రావు కోరారు.

## మైనారిటీ సమస్యల పరిష్కారానికి రాందాస్ నాయక్ హామీ

సింగరేణి అభివృద్ధికి టోనీ చొరవ.. ఎమ్మెల్యేను కలిసి సమస్యలపై వినతి



**కారేపల్లి , అక్టోబర్ 7 (లోకల్ గైడ్ న్యూస్):** సింగరేణి మండలంలోని మైనారిటీ వర్గాల సమస్యల పరిష్కారానికి గ్రామ సర్పంచ్ మేదరి టోనీ చొరవ తీసుకున్నారు. ఈ మేరకు కొత్తగూడెంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను కలిసి మైనారిటీ వర్గాలకు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని మైనారిటీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సంబంధిత అంశాలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి మండల అభివృద్ధితో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అందిస్తున్న సహకారం అభినందనీయమని సర్పంచ్ మేదరి టోనీ తెలిపారు. గ్రామ అభివృద్ధి పనులతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. మైనారిటీ సంక్షేమం, గ్రామ అభివృద్ధి అంశాల్లో సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి షాదీఖానా చైర్మన్ యాకూబ్ అలీ, మైనారిటీ నాయకులు తాజుద్దీన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు హనీఫ్, అడ్డగోడ ఐలయ్య, ఆదేర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు జీవించాలని జ్యోతిర్లింగాల యాత్రను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్



**అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 7 నిర్మల్ :** నేటితో ప్రధాని నరేంద్ర మోడీ గారు 25 సంవత్సరాల అంకితభావంతో కూడిన ప్రజా పాలన పూర్తయిన సందర్భంగా మూడు పర్యాయాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా మూడు పర్యాయాలుగా దేశ ప్రధానిగా వరుసగా నిరంతరంగా ప్రజలకు సేవ చేస్తున్న శ్రీ నరేంద్ర మోడీ గా రికి కృతజ్ఞత తెలుపుతూ ఈరోజు బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రాశీనాథ్ గుజరాత్ రాష్ట్రంలోని పుణ్యక్షేత్రమైన సోమనాథ్ జ్యోతిర్లింగం దర్శించి సముద్రంలో వెలిసిన స్వయంభు శివ లింగానికి అభిషేకం నిర్వహించి నరేంద్ర మోడీ గారికి మరింత శక్తిని ప్రసాదించి వారి పాలనను ముందుకు తీసుకుపోతూ ప్రపంచానికే విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దే శక్తిని మోడీ గారికి అశీ దిచా లని ఆ పరమశివుని వేడుకోవడం జరిగింది వారికి ఆయురారోగ్యాలు ప్రసాదిస్తూ ప్రజల పాలనలో మరింత శక్తి ప్రసాదించాలని వేడుకోవడం జరిగింది

# నకిలీ సర్టిఫికెట్లు.. నియామక వ్యవస్థకు అద్దం

**35 మంది జూనియర్ లెక్చరర్ల తొలగింపు.. మరో 320 మంది ధ్రువపత్రాల పరిశీలన..**

**ఉద్యోగం పొందిన తర్వాతే అసలు తనిఖీ ఎందుకు?**




ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుడి అర్హతపై ఎలాంటి సందేహానికీ తావుండకూడదు. విద్యార్థులకు పాఠాలు చెప్పే వ్యక్తి విద్యార్హతలే ప్రశ్నార్థకమైతే.. అది ఒక్క ఉద్యోగి వ్యవహారంగా చూడలేం. నియామక ప్రక్రియ, సర్టిఫికెట్ల పరిశీలన, రెగ్యులరైజేషన్ విధానం, అధికారుల పర్యవేక్షణ-మొత్తం వ్యవస్థనే ప్రశ్నించాల్సి వస్తుంది. తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాశాఖ తాజాగా 35 మంది ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల నియామకాలను రద్దు చేసింది. వారు రెగ్యులరైజేషన్ సమయంలో సమర్పించిన విద్యార్హత ధ్రువపత్రాలను సంబంధిత విశ్వవిద్యాలయాలతో ధ్రువీకరించగా, అవి ఆ విశ్వవిద్యాలయాల నుంచి జారీ కాలేదని నిర్ధారణ అయినట్లు అధికారులు వెల్లడించారు. సంబంధిత లెక్చరర్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణలు తీసుకున్న అనంతరం ఈ చర్యలు చేపట్టినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇక్కడితో వ్యవహారం ముగియలేదు. మరో 320 మంది జూనియర్ లెక్చరర్లు సమర్పించిన సర్టిఫికెట్లపై అనుమానాలు ఉండటంతో వాటిని సంబంధిత విశ్వవిద్యాలయాలకు పంపి పరిశీలిస్తున్నట్లు సమాచారం. అంటే ఇప్పటివరకు బయటపడిన 35 కేసులు ఒక చివరి జాబితా కాకపోవచ్చు. అయితే ఈ 320 మందిపై ఎలాంటి తుది నిర్ణయం వెలువడలేదనే విషయాన్ని స్పష్టంగా గుర్తించాలి. ధ్రువీకరణ పూర్తయ్యే వరకు వారిని నకిలీ సర్టిఫికెట్లు సమర్పించిన వారిగా పేర్కొనడం సరికాదు.

### అసలు ప్రశ్న.. సర్టిఫికెట్లు ముందే ఎందుకు తనిఖీ కాలేదు

ఈ వ్యవహారం ఇప్పుడు అత్యంత కీలకమైన ప్రశ్నను ముందుకు తెస్తోంది. విద్యార్హత ధ్రువపత్రాల ప్రామాణికతను ఉద్యోగంలోకి తీసుకునే ముందు ఎందుకు నిర్ధారించలేకపోయారు రెగ్యులరైజేషన్ సమయంలో అర్హతలను పరిశీలించినప్పుడు సంబంధిత విశ్వవిద్యాలయాల నుంచి నేరుగా ధ్రువీకరణ తీసుకునే అవకాశం అధికారులకు ఉంది. కానీ ఇప్పుడు ఉద్యోగాలు క్రమబద్ధీకరించిన తర్వాత, అనుమానాలు లేదా ఫిర్యాదులు వచ్చిన తర్వాతే విస్తృత స్థాయిలో పరిశీలన జరుగుతోంది. ఇది కేవలం వ్యక్తుల తప్పిదాన్ని మాత్రమే కాకుండా వెరిఫికేషన్ వ్యవస్థలో ఉన్న లోపాలను కూడా వెలుగులోకి తెస్తోంది. తాజా చర్యలు అవసరమే. నకిలీ ధ్రువపత్రాలు సమర్పించినట్లు అధికారికంగా నిర్ధారణ అయితే శాఖాపరమైన, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. కానీ చర్యలతోపాటు అసలు లోపం ఎక్కడ జరిగిందో గుర్తించడం మరింత ముఖ్యం.

### రెగ్యులరైజేషన్‌కు ముందు వ్యవస్థ ఎక్కడ ఉంది

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో దీర్ఘకాలంగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బందిని 2023లో రెగ్యులరైజ్ చేసిన నేపథ్యంలో ఈ సర్టిఫికెట్ల పరిశీలనకు ప్రాధాన్యం ఏర్పడింది. దాదాపు 360 మంది లెక్చరర్ల సర్టిఫికెట్లను పరిశీలించిన ప్రక్రియలో 35 మంది విషయంలో ధ్రువపత్రాలు నకిలీవని నిర్ధారణ అయింది.ఇక్కడ ప్రశ్న వ్యక్తులపైనే ఆగిపోకూడదు. ఒక నకిలీ సర్టిఫికెట్ వ్యవస్థలోకి ఎలా వచ్చింది? దాన్ని మొదట ఎవరు పరిశీలించారు? ఏ దశలో అది చెల్లుబాటు అయ్యే పత్రంగా పరిగణించబడింది? అన్నది కూడా తేలాలి. విశ్వవిద్యాలయాలు ధ్రువీకరించగలిగే స్థాయిలో రికార్డులు ఉన్నప్పుడు, ఉద్యోగ నియామకానికి ముందు డిజిటల్ లేదా ప్రత్యక్ష ధ్రువీకరణ ఎందుకు జరగలేదు? భవిష్యత్తులో ఇదే సమస్య పునరావృతం కాకుండా ప్రతి నియామకానికి కేంద్రకృతమైన సర్టిఫికెట్ వెరిఫికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదా?

### విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం

ఇది అత్యంత సున్నితమైన అంశం. ఒక జూనియర్ లెక్చరర్ విద్యార్హతపై అధికారికంగా ప్రశ్న తలెత్తితే, ఆయన లేదా ఆమె బోధించిన విద్యార్థుల విద్యా ప్రయోజనాలపై కూడా సందేహాలు తలెత్తుతాయి. అయితే అందుబాటులో ఉన్న ఆధారాలు లేకుండా గతంలో బోధించిన విద్యార్థుల విద్యా ప్రమాణాలపై సాధారణీకరణ చేయడం సరికాదు. ప్రభుత్వం ఇప్పుడు తీసుకోవాల్సిన చర్య కేవలం ఉద్యోగాల రద్దుతో ఆగకూడదు. సంబంధిత కేసుల్లో నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు ఏమిటి? ప్రభుత్వానికి జరిగిన ఆర్థిక నష్టం ఉంటే దాని పరిహారం ఎలా? నియామక ప్రక్రియలో బాధ్యత వహించిన అధికారులు లేదా మధ్యవర్తుల పాత్ర ఏమైనా ఉందా? వంటి అంశాలపై కూడా స్పష్టత అవసరం.ఇంటర్మీడియట్ విద్యా జేఏసీ ఈ వ్యవహారంపై సమగ్ర విచారణకు డిమాండ్ చేసినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా గతంలో సర్టిఫికెట్లను ధ్రువీకరించిన వ్యవస్థలో ఎవరి పాత్ర ఉందన్నది కూడా పరిశీలించాలనే డిమాండ్లు వచ్చాయి. ఇవి డిమాండ్లుగానే పరిగణించాలి; వాటిపై తుది నిర్ణయం అధికారిక విచారణ అనంతరం మాత్రమే రావాలి.

### ఇకపై మారాల్సింది ఏమిటి

ప్రతి ప్రభుత్వ నియామకానికి ముందు విశ్వవిద్యాలయం నుంచి నేరుగా ధ్రువీకరణ తప్పనిసరి చేయాలి. ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయాల విషయంలో ప్రత్యేక ధ్రువీకరణ విధానం ఉండాలి. డిగ్రీ, పీజీ, బీటెక్ వంటి అర్హతలతో పాటు మార్కుల వివరాలు, కోర్సు విధానం, చదివిన కాలం వంటి అంశాలను కూడా అవసరానికి అనుగుణంగా పరిశీలించాలి. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన తర్వాతే నియామకం తుది రూపం దాల్చేలా వ్యవస్థ ఉండాలి. రెగ్యులరైజేషన్ సందర్భంలోనూ ఇదే ప్రమాణం వర్తించాలి. నకిలీ సర్టిఫికెట్ సమర్పించిన వ్యక్తిని గుర్తించడం అవసరం. కానీ ఆ సర్టిఫికెట్ ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియలోకి ఎలా ప్రవేశించిందో గుర్తించడం మరింత అవసరం. 35 మంది తొలగింపుతో ఒక దశ పూర్తయింది. మరో 320 మంది సర్టిఫికెట్ల పరిశీలనతో తదుపరి దశ మొదలైంది. ఈ పరిశీలనలో నిజమైన అర్హులపై అనవసర చర్యలు లేకుండా, అనర్హత నిర్ధారణ అయిన కేసుల్లో మాత్రం నిబంధనల ప్రకారం కఠిన చర్యలు ఉండాలి. విద్యా వ్యవస్థలో నాణ్యత తరగతి గదిలో మొదలవుతుంది. కానీ ఆ నాణ్యతకు మొదటి మెట్టు నియామక సమయంలోనే వేయాలి. సర్టిఫికెట్ చేతిలోకి వచ్చిన తర్వాత కాదు.. సర్టిఫికెట్ నిజమని నిర్ధారించిన తర్వాతే ప్రభుత్వ ఉద్యోగం చేతిలోకి రావాలి.

వనం రామకృష్ణ,9440724576 మేడ్చల్ జిల్లా ప్రతినిధి,లోకల్ గైడ్ దినపత్రిక మరియు మీడియా.

## స్వార్థం లేకుండా దేశ హితం కోసం ఆలోచించే వ్యక్తి ప్రధాని మోదీ



**అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 7 నిర్మల్ :** దేశ ప్రజలే కుటుంబ సభ్యులుగా భావించి ఎలాంటి స్వార్థం లేకుండా దేశహితం కోసమే ఆలోచించే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో సేవా సంకల్ప యాత్ర సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 13 సంవత్సరాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా ఆయన చేస్తున్న సేవలు శాశ్వతంగా ప్రజల గుండెల్లో ఉండిపోతాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ మూడవ స్థానానికి ఎగబాకి నేడు ప్రపంచాన్ని శాసించే స్థాయికి విశ్వ గురువుగా ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారంటే, రోజుకు 18 గంటల పాటు ఆయన ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. 370 ఆర్టికల్ రద్దు తో పాటు ఎన్నో విజయాలు సాధించిన ఘనత ప్రధాని దే నన్నారు... అయన ఆశయాలకు అనుగుణంగా బిజెపి, నాయకులు కార్యకర్తలు నడుచుకోవాలని సూచించారు.

## భాగ్యనగర్ తండాలో బోరు బావికి పునరుజ్జీవం

పనుల నాణ్యతపై పీడీ శ్రీరామ్ సంతృప్తి.. సర్పంచ్ హీరాలాల్‌కు అభినందనలు



**కారేపల్లి , అక్టోబర్ 7 (లోకల్ గైడ్ న్యూస్):** భవిష్యత్‌లో భూగర్భ జలాల కొరతను నివారించడంతో పాటు వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన బోరు బావి పునరుద్ధరణ పనులు భాగ్యనగర్ తండాలో తొలిసారిగా పూర్తయ్యాయి. వర్షపు నీటిని భూమిలోకి మళ్లించే విధానంలో భాగంగా చేపట్టిన ఈ పనులను ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు అధికారి కొండపల్లి శ్రీరామ్ పరిశీలించారు. పనుల నాణ్యత, నిర్మాణ విధానాన్ని పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో భూగర్భ జలాల పరిరక్షణకు ముందడుగు వేసిన సర్పంచ్ బానోత్ హీరాలాల్‌ను అభినందించారు. వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా భూమిలోకి ఇంకింపజేయడం ద్వారా భూగర్భ జలమట్టం పెరిగే అవకాశం ఉంటుందని పీడీ శ్రీరామ్ తెలిపారు. భవిష్యత్‌లో నీటి కొరతను ఎదుర్కోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఇటువంటి పనులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భాగ్యనగర్ తండాలో చేపట్టిన ఈ పని ఇతర గ్రామపంచాయతీలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారులు చలపతి, శ్రీదేవి, మండల అభివృద్ధి అధికారి పద్మ, సర్పంచ్ బానోత్ హీరాలాల్, సహాయ కార్యక్రమ అధికారి కోటేశ్వరరావు, ఇంజనీరింగ్ అధికారి సుధీర్, పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్, సాంకేతిక సహాయకులు రాంబాబు, వసంత్, గ్రామస్తులు గుగులోత్ బాబు, పంచాయతీ సిబ్బంది రాందాస్, హేంచంద్, నంద, లకన్, గణేష్, రమేష్, రాకేష్, రాధా తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో 9 అడుగుల కొండచిలువ కలకలం - చాకచక్యంగా బంధించిన రమేష్



**నల్లబెల్లి, అక్టోబర్ 07 (లోకల్ గైడ్):** నల్లబెల్లి మండల కేంద్రం సమీపంలోని రైతు పెద్ది కృష్ణారెడ్డి వ్యవసాయ భూమిలో భారీ కొండచిలువ ప్రత్యక్షం కావడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. సుమారు 9 అడుగుల పొడవు, లావుగా ఉన్న కొండచిలువ పొలంలో సంచరిస్తుండటం గమనించిన రైతులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన పిట్టల రమేష్ అక్కడికి చేరుకుని ఎంతో చాకచక్యంగా, ధైర్య సాహసాలతో కొండచిలువను బంధించాడు. అనంతరం దానిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చాడు. పోలీస్ స్టేషన్ లో ఎస్సై ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారి కిరణ్ కు కొండచిలువను అప్పగించారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో రైతులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ధైర్యంగా కొండచిలువను బంధించి అటవీ అధికారులకు అప్పగించిన రమేష్ ను గ్రామస్తులు, రైతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది కిరణ్, నాగరాజు, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 69వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

జిల్లా ప్రధాన కార్యదర్శి చౌ గోని సీత రాములు.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** కేజీ కేఎస్ 69వ వార్షికోత్సవ సభ జయప్రదం చేయాలని కోరుతూ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడి 69 సంవత్సరాలు అవుతుంది 1957 అక్టోబర్ 19న గార్లలో ఏర్పడిన సంఘం గీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అనేక విజయాలు సాధించింది వీటిని యాది చేసుకుంటూ ఈనెల 14వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య కళానిలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీతా కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్. చేశా రు. ఈరోజు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న అధ్యక్షతన స్థానిక వృత్తిదారుల కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగానే సీతారాములు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికీ పెన్షన్ ఇస్తామని వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇస్తామని ఈ జిల్లాలో కొత్తపింఛన్లు కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినట్లు గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలు వృత్తిలో ఆధునికరణ పద్ధతులు తీసుకురావాలని అన్నారు చెట్ల పెంపకానికి సొసైటీకి 5 ఎకరాలు భూమి ఇవ్వాలని జిల్లాలోఈత నీర తాటి ఉత్పత్తుల ప్రాజెక్టు వెంటనే ప్రారంభించాలని పెన్షన్ 4000 ఎక్స్‌సే 10 లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల కోసం జరుగుతున్న వార్షికోత్సవాల సభకు ఈ జిల్లాలోని సొసైటీ అధ్యక్షులు టిఎఫ్టి బాధ్యతలు గౌడ గీతా కార్మికులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నర్సింగ్ సైదులు. కాసాని సత్తయ్య. మాదా శ్రీనివాస్. కల్లూరి కంఠమహేశ్వర్. లింగయ్య. సోమయ్య.వెంకన్. చిత్త లక్ష్మయ్య చెట్ల నాగరాజు పనస చంద్రయ్య వనం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు కు మహర్దశ!

కొత్తగా పోలీస్ డివిజన్.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు

ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ లో ఆమనగల్లు కు కీలక స్థానం




**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 7:** ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఏర్పాటులో భాగంగా ఆమనగల్లు పోలీస్ పరిపాలనలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 90, తేదీ 06-10-2026 లో ఆమనగల్లు ప్రాంతానికి సంబంధించి పలు కీలక అంశాలను పొందుపరిచింది. ఇందులో భాగంగా ఆమనగల్లు పోలీస్ డివిజన్ (ఏసీపీ కార్యాలయం) తో పాటు ఆమనగల్లు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ను కొత్తగా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది.నాలుగు పోలీస్ స్టేషన్లతో ఆమనగల్లు పోలీస్ డివిజన్ కొత్తగా ఏర్పాటు కానున్న ఆమనగల్లు పోలీస్ డివిజన్ షాద్‌నగర్ జోన్ పరిధిలో, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌లో భాగంగా కొనసాగనుంది. ఈ డివిజన్ పరిధిలో ఆమనగల్లు, మాడ్గుల్, తలకొండపల్లి, కడ్తాల్ పోలీస్ స్టేషన్లు ఉండనున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల శాంతిభద్రతలు, పోలీస్ పరిపాలన మరింత సమర్థవంతంగా నిర్వహించే అవకాశం ఏర్పడనుంది. ఆమనగల్లు కు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆమనగల్లు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న వాహన రద్దీ, రహదారి విస్తరణ, భవిష్యత్‌లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి నేపథ్యంలో ఆమనగల్లు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను కొత్తగా ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మహేశ్వరం ట్రాఫిక్ డివిజన్, ట్రాఫిక్ జోన్--2 పరిధిలో కొనసాగనుంది. ఆమనగల్లు, మాడ్గుల్, తలకొండపల్లి, కడ్తాల్ శాంతిభద్రతల పోలీస్ స్టేషన్ల పరిధిలోని ట్రాఫిక్ వ్యవహారాలు ఈ కొత్త ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి రానున్నాయి. అభివృద్ధికి మరింత ఊతంఫ్యూచర్ సిటీ అభివృద్ధి వేగం పుంజుకుంటున్న నేపథ్యంలో ఆమనగల్లు ప్రాంతానికి ప్రత్యేక పోలీస్ డివిజన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు కావడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పోలీస్ పరిపాలన బలోపేతం కావడంతో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రత, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువయ్యే అవకాశం ఉంది. ఆమనగల్లు భవిష్యత్ అభివృద్ధిలో మరింత కీలకంగా మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఈవీఎం గోదామును పరిశీలించిన

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 7 లోకల్ గైడ్:** కామారెడ్డి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన ఈవీఎం గోదాము వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కామారెడ్డి జిల్లాలోని ఈవీఎం గోదామును నెలవారీ తనిఖీలో భాగంగా ఎన్నికల విభాగం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గోదాము వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోదాము వద్ద పోలీసు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన బందోబస్తు కొనసాగించాలని సూచించారు. గోదాము పరిసరాలను 24 గంటల పాటు సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

# దేవుని బండ తండాలో విద్యుత్ వైర్లు తగిలి వ్యక్తి మృతి

మృతి చెందిన బాలు నాయక్

బాలు నాయక్ కుటుంబాన్ని ఆదుకోవాలని రైతుల డిమాండ్



**లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని ఫరూక్నగర్ మండలం దేవుని బండ తండకు చెందిన మూడవత్ బాలు తండ్రి పేరు హనుమ వయసు దాదాపు 40 సంవత్సరాలు రాత్రి సమయంలో తన వ్యవసాయ పొలంలోని బోరుబావిని పరిశీలించడానికి వెళ్ళిన సమయంలో తన పొలంలో ఉన్న ఎల్టి లైన్ వైరు తెగిపడి ఉండడాన్ని రాత్రి సమయం కావడంతో గమనించని బాలు వైర్లకు తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతుడికి ముగ్గురు పిల్లలు ఉండడంతో ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. విద్యుత్ వైర్లను విద్యుత్ శాఖ పర్యవేక్షణ కూడా నిరంతరం ఉండేలా చూడాలని తండా ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు, విధివిధానాలపై చర్చించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డితో సమావేశం



**(లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డితో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు నేడు బంజారాహిల్స్ లో ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీల క్లబ్ హౌసులో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు ప్రక్రియ, అర్హతలు, ఎన్నికల విధివిధానాలు తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని నిర్ణయించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు ప్రక్రియను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సియన్ రెడ్డి, షాద్‌నగర్ నేతలు పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, బాదేపల్లి సిద్ధార్థ, కరుణాకర్, మాధవులు, జంగయ్య, నరసింహ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బైరంపల్లి గ్రామంలో విద్యుత్ కేబుల్ వైర్ల చోరీతో లబోదిబో మంటున్న రైతుకు....

అసలే వర్షాభావ.పరిస్థితులు ఎండుతున్న పంటలు అన్నదాతకు కన్నీళ్ళే దిక్కా.

వరుస దొంగ తనాలు 10 మంది రైతుల విద్యుత్ వైర్లు మాయం....





**లోకల్ గైడ్ న్యూస్ 07 కొందుర్గ్ :** రాత్రి వేళ్ళలో ఘరానా మోసానికి తెర లేపారు కన్నా కష్టాలు పడుతూ కాయా కష్టం చేసి పంటలు పండించి ,ప్రజల ఆకలి తీర్చే అన్నదాతను మోసం చేస్తున్నారు రాత్రి వేళలో ఒక ముఠా పథకం ప్రకారం పనిచేస్తూ రైతులకు తీవ్ర అన్యాయకి గురిచేస్తున్నారు..రైతుల పంటపొలోకి ప్రవేశించి వ్యవసాయ బోరు మోటార్ల సర్వీసు వర్ల దొంగతనానికి పాల్పడి మీటరు నుండి మోటార్ వరకు వైర్ దొంగీ లించారు ఈ సంఘటన రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. గత సంవత్సరం వ్యవసాయ రైతుల ట్రాక్టర్ల నుండి హై ఓల్టేజ్ బ్యాటరీ లను దొంగ తనం చేశారు గడచిన కాలంలోఈ ప్రాంతంలో రైతుల ఆవులు, ఎద్దులు బర్రెలను సైతం దొంగ తనం జరిగితే ఈ ప్రాంతం రైతులు స్థానికి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన ఎలాటి లాభం లేక పోయారు..వివరాలలోని వెళ్ళితే ,గడచిన రెండూ రోజులుగా వరుసగా రైతులకు సంబంధ వ్యవసాయ బోరు మోటర్ల వద్ద సర్వీస్ లైన్ వైర్ల గజ్జ దొంగ తనం జరిగిన విషయం తెలుసుకొని బైరం పల్లి ఉత్తరాసిపల్లి,టేకులపల్లి రైతులు దిగ్ర్భతికి గురయ్యారు,తమ వ్యవసాయ పంటపొలాల్లో, మోటార్ల వద్ద విద్యుత్ లైన్ల వేర్లు దింగతన చూసి కన్నీరు మున్నీరు చెందుతు తమను ఆదుకోవల్నట్టునారు రైతుల వివరాలు చూస్తే ,పెద్దబొక్కి నర్సింలు ,పెద్దబొక్కి చిన్న చెంద్రయ్య, నర్సింలు, కృష్ణయ్య,,రమేష్,,నాగులపల్లి కుమార్, కేశగూడెం,ఆంజనేయులు, యాదయ్య,మల్లేష్,టేకులపల్లి ,గ్రామంలో రెవెన్యూలో తెలుగు మల్లేష్, బుడ్డోనీ సాయిలు,ఇంకా చాలామంది రైతులు నష్టపోయారు గజ దొంగలు,గడీల,భరతం పట్టేదెప్పుడు, ముఠా ఆటా కు తెర పడేదెప్పుడు రైతు తన చమట చుక్కల సేద్యంతో దేశానికి అన్నం పెట్టే రైతన్నకు అన్యాయం చేస్తున్న వాడు ఎన్నటికి బాగుపడదని ఈ ప్రాంత రైతన్నలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తుంటారు...

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందినలు, సన్మానం

ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ :** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలంలో ఈ నెల 4వ తేదీన త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అర్హత పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన చిట్యాల మండలానికి చెందిన గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ అభినందించి సన్మానించారు. ఈ పోటీల్లో గ్రీన్ గ్రోవ్ పాఠశాలకు చెందిన కొత్తపల్లి సహస్ర బాలికల విభాగంలో, షేక్ సోను సోహల్ బాలుర విభాగంలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం మేడి హరికృష్ణ పాఠశాలను సందర్శించి,ఉపాధ్యాయుల సమక్షంలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు. అలాగే విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు త్రోబాల్‌లను బహూకరించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని మేడి హరికృష్ణ ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జె. వేణుగోపాల్ రెడ్డి వ్యాయమ ఉపాధ్యాయుడు జి. రాము మరియు ఉపాదాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తి తీసుకొచ్చే రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

8-12 శాతం లోపు తేమ ఉండేలా

పత్తిని సిద్ధం చేసుకోవాలి

జిల్లాలో 8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు

కేంద్రాలుగా నోటిఫై

129 రైతు వేదికల్లో మాయిశ్చర్ మీటర్లతో తేమ శాతం

పరీక్షించుకోవాలి

కౌలు రైతులు తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**ఖమ్మం, అక్టోబర్-07: లోకల్ గైడ్:** 2026--27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తిని కనీస మద్దతు ధర క్రింద విక్రయించేందుకు రైతులు పత్తిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసుకుని తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి కొనుగోళ్ల సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

**8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై :**

2026--27 సీజన్‌లో ఖమ్మం జిల్లాలో పత్తి కొనుగోళ్ల కోసం 8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం, మద్దులపల్లి, మధిర, వైరా ప్రాంతాల్లోని నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు పత్తిని తీసుకువచ్చే ముందు తమకు సంబంధించిన కొనుగోలు కేంద్రం, జిన్నింగ్ మిల్లు వివరాలను ముందుగానే తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. నోటిఫై చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి కనీస మద్దతు ధర ప్రయోజనం పొందాలని తెలిపారు.

**తేమ శాతాన్ని ముందుగానే పరీక్షించుకోవాలి:**

పత్తిలో తేమ శాతం నాణ్యత, ధరపై ప్రభావం చూపుతున్నందున రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చే ముందు తేమ శాతాన్ని తప్పనిసరిగా పరీక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 129 రైతు వేదికల్లో మాయిశ్చర్ మీటర్ల ద్వారా పత్తిలో తేమ శాతాన్ని పరీక్షించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. రైతులు తాము పండించిన పత్తిని సాధ్యమైనంత వరకు 8 శాతం లోపు తేమ ఉండేలా ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. 8 శాతానికి మించి తేమ ఉన్నప్పుడు ప్రతి అదనపు ఒక్క శాతం తేమకు రూ.86.67 చొప్పున ధరలో తగ్గింపు ఉంటుందని అధికారులు తెలిపారు. పత్తిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసుకుని తీసుకురావడం ద్వారా ధరలో కోతను నివారించవచ్చని అన్నారు.

**కౌలు రైతులు తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసుకోవాలి:**

కౌలు రైతులు సిసిఐ ద్వారా కనీస మద్దతు ధర క్రింద పత్తిని విక్రయించేందుకు అవసరమైన తాత్కాలిక రిజిస్ట్రేషన్ (ఎవఎజూశీతీఖతీఎ =వస్త్రఅర్‌తీఎ) ప్రక్రియను ముందుగానే పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి లేదా జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. సిసిఐ ద్వారా పత్తి విక్రయించే సమయంలో రైతు ఆధార్ ధృవీకరణ తప్పనిసరిగా చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. బయోమెట్రిక్ ద్వారా ఆధార్ ఆథెంటికేషన్ చేయించుకోవాలని, వేలిముద్రలు సరిపోని సందర్భాల్లో ఐరిస్ స్కాన్, ముఖ ధృవీకరణ లేదా ఓటిపి విధానం ద్వారా ఆధార్ ధృవీకరణ చేసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఓటిపి విధానం వినియోగించాలంటే ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం అయి ఉండాలని సూచించారు. ఆధార్ నంబర్ లేని రైతులు ఆధార్ నమోదు గుర్తింపు పత్రంతో పాటు పాన్ కార్డు, పాస్‌పోర్ట్, ఓటరు గుర్తింపు కార్డు, ఫోటోతో కూడిన బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ప్రభుత్వం గుర్తించిన ఇతర గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

**'కపాస్ కిసాన్' యాప్ ద్వారా స్లాట్ బుకింగ్:**

2026--27 సీజన్‌లో సిసిఐ ద్వారా కనీస మద్దతు ధర క్రింద పత్తిని విక్రయించేందుకు రైతులు 'కపాస్ కిసాన్' మొబైల్ యాప్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. మొబైల్ నంబర్, ఓటిపి ద్వారా యాప్‌లో లాగిన్ అయి సిసిఐ కి పత్తి విక్రయించేందుకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు కేంద్రాల వివరాలు, పత్తి విక్రయ వివరాలు, తక్పట్టి, చెల్లింపులు తదితర వివరాలను తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు. రైతులందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని కనీస మద్దతు ధర పథకం ప్రయోజనాలను పొందాలని సూచించారు. రైతుల సందేహాల నివృత్తికి వాట్సాప్ హెల్ప్‌లైన్ 8897281111, 'కపాస్ కిసాన్' యాప్ టోల్‌ఫ్రీ నంబర్ 18005995779 ను సంప్రదించాలని తెలిపారు.

**పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు:**

పత్తి కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంతో కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, రైతులకు నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, కొనుగోలు కేంద్రాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ముందుగానే అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు కూడా చివరి సమయంలో ఇబ్బందులు పడకుండా తేమ శాతాన్ని పరీక్షించుకోవడం, అవసరమైన రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవడం, ఆధార్ ధృవీకరణకు సంబంధించిన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవడం, తమకు సంబంధించిన జిన్నింగ్ మిల్లు/కొనుగోలు కేంద్రం వివరాలను తెలుసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని లక్ష్యాన్ని సాధించాలి.

క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో విజయం సాధించాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ..



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న యువతీ యువకులకు ఉద్యోగ సాధనకు అవసరమైన పలు సూచనలు చేస్తూ దిశా నిర్దేశం చేశారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే లక్ష్యంపై పూర్తి దృష్టి పెట్టడంతో పాటు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. శిక్షణలో అందించే బోధనను శ్రద్ధగా వినడంతో పాటు ప్రతిరోజూ స్వయంగా చదువుకునేందుకు సమయాన్ని కేటాయించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతీ యువకులకు ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సహకారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన సహకారం, ప్రోత్సాహం అందిస్తున్న జిల్లా కలెక్టర్ కి పోలీస్ శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ శిక్షణ కేంద్రంలో సుమారు 350 మంది యువతీ యువకులకు 45 రోజుల పాటు ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిర్వహించే రాత పరీక్షలతో పాటు ఉద్యోగ ఎంపిక ప్రక్రియలోని వివిధ దశలను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు సమగ్రంగా సిద్ధం కావాలని సూచించారు.పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి కేవలం శిక్షణ తరగతులకు హాజరు కావడం మాత్రమే కాకుండా, ప్రతిరోజూ క్రమం తప్పకుండా చదవడం, గత ప్రశ్నపత్రాలను పరిశీలించడం, మాక్ టెస్టులు రాయడం, సమయపాలన పాటించడం ఎంతో ముఖ్యమని ఎస్పీ తెలిపారు. శిక్షణ సమయంలో తమకు వచ్చే సందేహాలను వెంటనే శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు."మీ భవిష్యత్తును మార్చుకునేందుకు ఈ ఉచిత శిక్షణ ఒక మంచి అవకాశంగా భావించాలి45 రోజుల శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని, క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి. ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలి" అని ఎస్పీ యువతీ యువకులకు సూచించారు.యువత తమ లక్ష్య సాధనకు ఆటంకం కలిగించే అనవసర విషయాలకు దూరంగా ఉండాలని, మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాను అవసరమైన మేరకే ఉపయోగించాలని సూచించారు. శారీరక దృఢత్వానికి కూడా ప్రాధాన్యత ఇస్తూ ప్రతిరోజూ వ్యాయామం, పరుగు వంటి శారీరక శిక్షణలో పాల్గొనాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ శిక్షణ తరగతులను పరిశీలించి అభ్యర్థులతో మాట్లాడారు. శిక్షణలో అందుతున్న బోధన, అభ్యర్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, శిక్షణా విధానం తదితర అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ ఉచిత శిక్షణ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అధికారులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,డిటిసి డిఎస్పీ నగేష్,ఎస్బి సీఐ నాగరాజు,సీఐ కరుణాకర్,ఆర్.ఐ లు సంతోష్, హరిబాబు, ఎస్.ఐ లు,సిబ్బంది, శిక్షణ పొందుతున్న సుమారు 350 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

# అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం .

వాహనదారుల అప్రమత్తతే రోడ్డు ప్రమాదాల నివారణకు సరైన ఆయుధం: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, సర్వేజన ఫౌండేషన్ సహకారంతో చిట్యాల మండలం గుండ్రాంపల్లి వద్ద ఎన్‌హెచ్--65 జాతీయ రహదారిపై ప్రయాణించే భారీ వాహనాలు, ట్రక్కుల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి చూపు లోపాలు ఉన్న వారికి వైద్యుల సూచనల మేరకు ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రోడ్డు భద్రతలో డ్రైవర్ల ఆరోగ్యం, ముఖ్యంగా కంటి చూపు అత్యంత కీలకమని అన్నారు. భారీ వాహనాల డ్రైవర్లు ఎక్కువ దూరం, ఎక్కువ సమయం ప్రయాణించాల్సి ఉండటంతో కంటి అలసట, చూపు మందగించడం, నిద్రలేమి, శారీరక అలసట వంటి కారణాలు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. అందువల్ల డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, కంటి చూపును క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడంలో డిఫెన్సివ్ డ్రైవింగ్ ఎంతో ముఖ్యమని ఎస్పీ తెలిపారు. రోడ్డుపై ఇతర వాహనదారులు తప్పులు చేసే అవకాశం ఉందనే విషయాన్ని ముందుగానే ఊహించి, ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించి తగిన విధంగా వాహనం వేగాన్ని తగ్గించడం, సురక్షిత దూరం పాటించడం, అవసరమైన సమయంలో బ్రేకులు వేయడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రైవర్ తన వాహనాన్ని మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న వాహనాలు, పాదచారులు, రోడ్డు పరిస్థితులు, మలుపులు, రహదారి పక్కన ఉన్న ప్రమాదకర ప్రాంతాలను నిరంతరం గమనిస్తూ అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని అన్నారు.డ్రైవర్లు అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించడం వంటి ప్రమాదకర చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో హైవేలపై భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఎక్కువగా అలసట అనిపించినప్పుడు వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో నిలిపి విశ్రాంతి తీసుకున్న తర్వాతే ప్రయాణాన్ని కొనసాగించాలని తెలిపారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. గత సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో సుమారు 350 మంది ప్రాణాలు కోల్పోయారని, వారిలో హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య గణనీయంగా ఉందన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు హెల్మెట్ ధరించకపోవడం కారణంగా 32 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,వాహనంలో ప్రయాణించే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని ఎస్పీ సూచించారు. హెల్మెట్ కేవలం ట్రాఫిక్ నిబంధన కోసం కాకుండా ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణలో వాహనదారుల బాధ్యతతో పాటు రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరి అప్రమత్తత అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. "రోడ్డుపై మనం చేసే చిన్న తప్పిదం మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవచ్చు. అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా వాహనాలు నడపాలి" అని సూచించారు.ఎన్‌హెచ్--65 వంటి జాతీయ రహదారులపై నిరంతరం ప్రయాణించే భారీ వాహనాల డ్రైవర్ల కోసం నిర్వహిస్తున్న ఇలాంటి కంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎస్పీ తెలిపారు. డ్రైవర్ల కంటి చూపు, ఆరోగ్యం సరిగా ఉండటం రోడ్డు భద్రతకు ఎంతో అవసరమని, ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న సర్వేజన ఫౌండేషన్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ కే. శివరాం రెడ్డి, ఎస్‌బీ సీఐ నాగరాజు, ఎస్ఐలు వెంకట్ రెడ్డి, విష్ణు, డీటీఆర్‌బీ రిటైర్డ్ సీఐ అంజయ్య, స్థానిక సర్పంచ్ బొంత చంద్రా రెడ్డి,సర్వేజన ఫౌండేషన్ ప్రతినిధి ప్రవీణ్ కుమార్, డాక్టర్ ప్రదీప్, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, లారీ అసోసియేషన్ సభ్యులు,భారీ వాహనాల డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## మాజీ ఎంపీటీసీ శౌరి అనురాధ మృదేహానికి పూల మాళాలు వేసి నివాళులర్పించిన టిపిసిసి ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.:** కట్టంగూర్ మండల కేంద్రంలో హైకోర్టు న్యాయవాది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చత్రపతి సతీమణి మాజీ ఎంపీటీసీ అనురాధ అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల వెంకన్న మాజీ శివాలయం చైర్మన్ చనగోని వెంకన్న గౌడ్,చౌగోని సాయిలు మేడి ఈదయ్య నర్సింగ్ దుర్గయ్య సురేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది

## మరోసారి తన మంచి మనసు చాటుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**మూగ, చెవిటి దంపతుల బిడ్డకు వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల ఆర్థిక సాయం.**

**"బిడ్డకు మెరుగైన వైద్యం అందించేందుకు నేను అండగా ఉంటా.. ఏ సహాయం కావాలన్నా చేస్తా" అంటూ బాధిత కుటుంబానికి భరోసానిచ్చిన మంత్రి.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. కష్టాల్లో ఉన్న ఓ కుటుంబానికి అండగా నిలిచి, అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి వైద్య చికిత్స అందించేందుకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు.ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన పనిగిరి గ్రామ నివాసులు జంపాల మహేష్ కుమార్, రజిత దంపతులు ఇద్దరూ మూగ, చెవిటి వారు. వారికి జన్మించిన బిడ్డ కూడా మూగ, చెవిటి తనంతో పుట్టడంతో ఆ తల్లిదండ్రుల జీవితాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తమ బిడ్డకు సరైన వైద్యం అందిస్తే మాట్లాడే అవకాశం ఉందని వైద్యులు చెప్పడంతో ఆ కుటుంబంలో కొంత ఆశ చిగురించింది.అయితే, ఇందుకు లక్షల్లో ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ దంపతులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ని ఆశ్రయించారు.వారి పరిస్థితిని తెలుసుకున్న మంత్రి ఎంతో ఆప్యాయతతో స్పందించారు. చిన్నారిని స్వయంగా ఎత్తుకుని అక్కున చేర్చుకుని, తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. చిన్నారి వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు.అంతేకాకుండా, చిన్నారికి మెరుగైన వైద్యం అందించే విషయంలో వైద్యులతో స్వయంగా మాట్లాడుతానని మంత్రి హామీ ఇచ్చారు. "మీ బిడ్డ విషయంలో ఆందోళన చెందవద్దు. ఏ సహాయం కావాలన్నా నేను అండగా ఉంటాను" అంటూ ఆ దంపతులకు భరోసా కల్పించారు.

## సర్ ప్రక్రియ వెంటనే ఆపాలి

**ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్**

**కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి**




**లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది. ఒక్క ఓటు కూడా దేశ భవిష్యత్తును ప్రభావితం చేయగలదు. అందుకే ఓటర్ల జాబితా సవరణలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండాలి, అనర్హుల పేర్లు తొలగించాలి. సర్ పేరుతో అర్హులైన పౌరుల పేర్లు తప్పుగా తొలగించబడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి. ఓటర్లకు తమ పేరు జాబితాలో ఉందో లేదో తెలుసుకునే అవకాశం, అభ్యంతరాలు చెప్పే అవకాశం స్పష్టంగా ఉండాలి.

**పాత పద్ధతి ప్రకారమే సీఈసీ సెలక్షన్ ఉండాలి..**

ప్రజలను మరియు విద్యార్థులను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శ్రీకాంత్ ప్రశ్నించారు. సీఈసీ సెలక్షన్ చేసే పద్ధతి సరిగా లేదని వారు అన్నారు సీఈసీ సెలక్షన్ పీఎం - ఎల్ఓపి - సీజె సమక్షంలో జరగాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతి ప్రకారమే సీఈసీ సెలక్షన్ ఉండాలని పట్టుబట్టారు. 2002లో ఓ వ్యక్తికి ఓటు హక్కు ఉందని.. కానీ ఇప్పుడు 'సర్' ప్రక్రియలో పేరు ఎందుకు రావట్లేదని నిలదీశారు. అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ 'సర్'లో పేరు ఎందుకు ఉండట్లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఈసీ ఎన్నిక పద్ధతిలో బీజేపీ తీసుకువచ్చిన చట్టం మార్చాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు ఆదిల్, రామ్ చరణ్, తరుణ్ బబ్లు,రవీంద్ర, వంశీ,ధను, భాను, విష్ణు, భరత్,జగదీష్,సాయికిరణ్, అభిలాష్,తదితరులు పాల్గొన్నారు.

## కుష్ఠ వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక సమీక్షా సమావేశం మరియు శిక్షణా కార్యక్రమం



**లోకల్ గైడ్ మహబూబాబాద్, అక్టోబర్.07 :** మహబూబాబాద్ జిల్లాలో కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బుధవారం కేంద్ర పరిశీలకులు డాక్టర్ భాగ్యజ్యోతి, తెలంగాణ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు , తెలంగాణ రాష్ట్ర లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ రాజు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో సమీక్షా సమావేశం మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ అనిత మరియు సిబ్బందితో జిల్లాలో కుష్ఠ వ్యాధి గుర్తింపు, చికిత్స, నివారణ మరియు నిర్మూలన కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.అనంతరం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో పాటు =దీూఖ వైద్యాధికారులు మరియు వారి సిబ్బందికి కుష్ఠ వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించడం, చర్మంపై కనిపించే అనుమానిత మచ్చలను పరిశీలించడం, అనుమానిత కేసులను గుర్తించి వైద్య పరీక్షలకు పంపించడం మరియు అవసరమైన చికిత్స అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ప్రత్యేకంగా 5--18 సంవత్సరాల వయస్సు గల పాఠశాల విద్యార్థుల్లో కుష్ఠ వ్యాధి లక్షణాలను గుర్తించి, అనుమానిత కేసులను వెంటనే గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలని =దీూఖ సిబ్బందికి సూచించారు. అవసరమైన సందర్భాల్లో పిల్లల కుటుంబ సభ్యులను కూడా పరీక్షించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి తగిన చికిత్స అందించాలని తెలిపారు.కుష్ఠ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి పూర్తి స్థాయిలో చికిత్స అందించడం ద్వారా వ్యాధిని నయం చేయవచ్చని డాక్టర్ జాన్ బాబు మరియు డాక్టర్ భాగ్యజ్యోతి తెలిపారు. జిల్లాలో కుష్ఠ వ్యాధి కేసులను సమర్థవంతంగా గుర్తించి, చికిత్స అందిస్తూ మహబూబాబాద్ జిల్లాను కుష్ఠ వ్యాధి రహిత జిల్లాగా కొనసాగించేందుకు అన్ని స్థాయిల ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజల్లో కుష్ఠ వ్యాధిపై అవగాహన పెంచడంతో పాటు, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి అవసరమైన వైద్య మరియు ఆరోగ్య సేవలు అందించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.దఈ శిక్షణలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన నేలలో..

**రాయలసీమను రతనాల సీమ చేస్తానన్నది ఎవరు**

**ఉమ్మడి పాలమూరు జిల్లాకు తీరని అన్యాయం**

**మరో పోరాటంతప్పదు.**

**సామాజిక కార్యకర్త టి ఆర్ ఎస్ జిల్లా అద్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్**



**నారాయణపేట అక్టోబర్ 7:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు పోరాడారు. నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణకు జరిగిన అన్యాయమే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ప్రధాన కారణాల్లో ఒకటి. ముఖ్యంగా పాలమూ రు--నారాయణపేటతో పాటు దక్షిణ తెలంగాణ లోని రైతులకు సాగునీరు అందాలనే ఆకాంక్ష తెలం గాణ ఉద్యమానికి బలమై న స్ఫూర్తిని ఇచ్చింది.ఆ ఉద్యమ స్ఫూర్తితోనే పాలమూరు ప్రాంతానికి కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా రావాలని, దక్షిణ తెలంగాణ ప్రతి ఎకరాకు సాగునీరు అందాలని అనేక మంది ఉద్యమాలు చేశారు.పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు విస్త రణకు వ్యతిరేకంగా నేను, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (చీ+ు)ను ఆశ్రయించి కేసు వేశాను. తెలంగాణ ప్రయో జనాలకు, ముఖ్యంగా పాలమూరు--నారాయణపేటతో పాటు దక్షిణ తెలంగా ణ ప్రాంతాల నీటి హక్కుల కు నష్టం కలగకూడదనే లక్ష్యంతో ఈ న్యాయపో రాటం సాగింది. పోతి రెడ్డిపాడు ద్వారా కృష్ణా జలాలను అధికంగా తరలించే ప్రయత్నాలను ప్రశ్నిస్తూ సాగిన ఈ పోరాటం వెనుక ఉన్న ప్రధాన స్ఫూర్తి ఒక్కటే.పాలమూరు ప్రజలకు నీళ్లు రావాలి.నారాయణపేట రైతులకు సాగునీరు అందా లి.దక్షిణ తెలంగాణ ప్రతి ఎకరా పచ్చబడాలి.ఇది కేవలం ఒక ప్రాజెక్టుకు వ్యతి రేకమైన పోరాటం కాదు. తెలంగాణ ఏర్పాటుకు కారణమైన నీటి హక్కుల ఉద్యమ స్ఫూర్తిని కాపాడే పోరాటం.తెలంగాణ కోసం పోరాడిన నాయకత్వం.. రాయలసీమపై సానుకూల భాష ఎందుకు?అలాంటి తెలంగాణకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ హయాంలోనే పోతి రెడ్డిపాడు విస్తరణ, రాయల సీమ ఎత్తిపోతల పథకం విషయంలో ఆంధ్రప్రదేశ్‌తో తీవ్ర నీటి వివాదం తలె త్తింది.2020లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతి రెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44,000 క్యూసెక్కుల నుంచి 80,000 క్యూసెక్కులకు పెంచే ప్రతిపాదనతో పాటు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ముందుకు తీసు కెళ్లింది. తెలంగాణ సమా జం తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కూడా అయితే ఇదే సమ యంలో తెలంగాణలోని ప్రతిపక్షాలు, ప్రజలు నేను కూడా కేసీఆర్--జగన్ మధ్య రాజకీయ అవగా హన ఉందని, +ూ 203 రూపకల్పన వెనుక కేసీఆర్ శిబిరం పాత్ర ఉందని ఆరో పించాయి. ఇక కేసీఆర్ రాయలసీమ అభివృద్ధిపై చేసిన "రాయలసీమను రతనాల సీమ చేస్తాం" అన్న వ్యాఖ్య కూడా తర్వా త తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు వచ్చింది.ఇక్కడే తెలంగాణ ఉద్యమ కారుడిగా నాకు ఒక ప్రశ్న తలెత్తుతుంది:తెలంగాణ కోసం వేలాది మంది ప్రాణ త్యాగాలు చేసినప్పుడు, పాలమూరు--నారాయణపేటతో పాటు దక్షిణ తెలంగా ణకు కృష్ణా జలాలు రావా లనే స్ఫూర్తి ఉద్యమానికి బలంగా ఉన్నప్పుడు, తెలం గాణ ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ రాయలసీమ అభి వృద్ధిపై అంత సానుకూలం గా మాట్లాడటం ఎందుకు నా అభిప్రాయం ప్రకారం, తెలంగాణ ఉద్యమం ద్వారా ఏర్పడిన నీటి హక్కుల స్ఫూర్తిని కేసీఆర్ రాజకీయ విధానాలు దెబ్బ తీశాయని ప్రశ్నించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాల మూరు ప్రజలకు నీళ్లు రావాలనే లక్ష్యంతో మేము న్యాయపోరాటాలు చేస్తుం టే, తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా పాలమూ రు రైతు నీటి కోసం ఎదురు చూడాల్సి రావడం బాధాక రం.

పోతిరెడ్డిపాడు విషయంలో ప్రశ్నించాల్సిన అంశాలు

కృష్ణా జలాల వినియోగంపై అధికారిక రికార్డులను కూడా ప్రజల ముందుంచా లి.ఖ=వీదీ 2019--20 వార్షిక నివేదిక ప్రకారం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యు లేటర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ 169.668 ువీజ నీటిని డ్రా చేసినట్లు నమోదు అయిం ది.అదే సమయంలో తెలం గాణ ప్రభుత్వం కేంద్రానికి పంపిన లేఖలో 2019 --20లో పోతిరెడ్డిపాడు ద్వారా 179 ువీజ నీటిని తీసుకున్నట్లు పేర్కొంది.ఈ గణాంకాలను, ప్రాజెక్టు ల సామర్థ్యాలను, నీటి కేటాయింపులను ప్రజలకు స్పష్టంగా వివరించాల్సిన అవసరం ఉంది.

అందుకే ఇప్పుడు ప్రశ్నించాల్సింది

పాలమూరు ప్రజల నీటి హక్కులకు ఎవరు అడ్డుగా నిలిచారు?పోతిరెడ్డిపాడు విషయంలో ఎవరు ఏం చేశారుపాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధిం చిన నిర్ణయాలు ఎవరు ఎప్పుడు తీసుకున్నారు?కేసీఆర్--జగన్ రాజకీయ సాన్నిహిత్యంపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం ఏమి టి?తెలంగాణ ఉద్యమం ఇచ్చిన నీటి హక్కుల స్ఫూర్తి అధికారంలోకి వచ్చి న తర్వాత ఎందుకు బల హీనపడిందిరాయలసీమను "రతనాల సీమ" చేస్తా మని చెప్పిన రాజకీయ భాషలోపాలమూరు--నారాయణపేట రైతుల నీటి హక్కులకు స్థానం ఎక్కడ?

మా పోరాటం లక్ష్యం స్పష్టమే

పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుపై చీ+ులో కేసు వేయడం ద్వారా నేను చేపట్టిన న్యాయపోరాటం వెనుక వ్యక్తిగత ప్రయోజనం లేదు.పాలమూరు--నారాయణపేటకు నీళ్లు రావాలి.దక్షిణ తెలంగాణకు కృష్ణా జలాల న్యాయమైన వాటారావాలి.తెలంగాణ రైతు ప్రతి ఎక రాకు సాగునీరు అందాలి.

అదే తెలంగాణ ఉద్యమం ఇచ్చిన స్ఫూర్తి.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులు చేసిన త్యాగాల వెనుక ఉన్న ప్రధాన ఆకాంక్షల్లో నీటి హక్కు ఒకటి. ఆ నీటి హక్కుల కోసం పోరాడిన ఉద్యమకారుల స్ఫూర్తిని ఏ రాజకీయ ప్రయోజనం కోసం కూడా బలహీనప రచకూడదు.పాలమూరు ప్రజలకు కావాల్సింది నిందల రాజకీయాలు కాదు.కృష్ణా జలాల్లో తెలం గాణ హక్కుకు రక్షణ.పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి.పాలమూరు--నారాయణపేటకు సాగునీరు.దక్షిణ తెలంగాణ ప్రతి ఎకరాకు నీరు."తెలంగాణ కోసం త్యాగాలు చేసిన అమరుల ఆశయం నీరు; ఆ నీటి హక్కుల విషయంలో రాజ కీయ రాజీకి తావుండ కూడదు."పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం ఆపలేదని, వ్యూహాత్మకంగా పనులు కొనసాగించిందని శ్రీధర్ దేశ్‌పాండే నిన్న ఆంధ్ర జ్యోతిలో రాసిన వ్యాసంలో పేర్కొన్నారు.అయితే పాల మూరు ప్రజల తరఫున న్యాయపోరాటం చేసిన ఉద్యమకారుడిగా నేను అడిగే ప్రశ్నలు వేరుగా ఉన్నాయి.కాళేశ్వరం ప్రాజె క్టుకు ఎదురైన న్యాయప రమైన, అనుమతుల సంబంధిత సమస్యలను ప్రభుత్వం పరిష్కరించు కుంటూ ప్రాజెక్టు నిర్మాణా న్ని ముందుకు తీసుకెళ్లగ లిగినప్పుడు, పాలమూ రు--రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో ఎందుకు అదే స్థాయిలో వేగం కనిపించ లేదుపాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో మూల ప్రణాళికలు, నీటి వనరులు, కేటాయింపులు, పర్యావరణ అనుమతులు, కేంద్ర సంస్థల అభ్యంత రాలు, కోర్టు వివాదాలు---ఇవన్నీ ఏ క్రమంలో జరిగా యో ప్రజల ముందుంచాలి.2019--20లోనే పాలమూ రు--రంగారెడ్డి ప్రాజెక్టుపై రాజకీయ, నీటి హక్కుల వివాదాలు తీవ్రంగా ఉన్నా యి. కానీ ప్రశ్న మాత్రం మిగిలే ఉంది.తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచిన పాలమూరు ప్రాంతానికి కృష్ణా జలాలు అందించడంలో ఎందుకు ఇంతకాలం సమస్యలు కొనసాగాయి?తెలంగాణ ఉద్యమం నీళ్ల కోసం జరిగింది. పాలమూరు --నారాయణపేట రైతులు దశాబ్దాలుగా నీటి కోసం ఎదురుచూశారు. అలాంటి ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయంలో పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు న్యాయపరమైన, పరిపాలనా, అనుమతుల సమస్యల్లో చిక్కుకోవడం ఎందుకు జరిగిందో ప్రజలకు సమగ్రంగా వివరించాలి.కాళేశ్వరం--పాలమూరు మధ్య తేడా ఏమిటి?కాళేశ్వరం ప్రాజెక్టుకు కూడా అనేక అనుమతులు, డిజైన్, నీటికేటాయింపులు, న్యాయపరమైన అంశాలు ఎదురయ్యాయి. అయిన ప్పటికీ అప్పటి ప్రభుత్వం వాటిని అధిగమించే ప్రయత్నం చేసి నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లింది.కాళేశ్వరంపై తరువాత వచ్చిన విచారణల్లో కూడా అనుమతులు, నిర్ణయాల విధానం, ప్రాజెక్టు నిర్మాణం పై తీవ్రమైన ప్రశ్నలు లేవ నెత్తబడ్డాయి.అందువల్ల ప్రశ్నన్యాయపరమైన సమస్యలు ఉన్నాయనే కారణంతో ఒక ప్రాజెక్టును ఆపకుండా ముందుకు తీసుకెళ్లగలిగినప్పుడు, పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు అదే రాజకీయ, పరిపాలనా సంకల్పం ఎందుకు కనిపించలేదు?పాలమూరు ప్రజల అను మానాలకు సమాధానం కావాలి పోతిరెడ్డిపాడు విస్తరణకు వ్యతిరేకంగా నేను, గవినోళ్ల శ్రీనివాస్, చీ+ును ఆశ్రయించి న్యాయపోరాటం చేశాను. ఆ పోరాటం వ్యక్తిగత ప్రయోజనం కోసం కాదు.పాలమూరు--నారాయణపేటకు నీళ్లు రావాలి.దక్షిణ తెలంగాణకు కృష్ణా జలాల్లో న్యాయమైన హక్కు దక్కా లి.ప్రతి ఎకరా పచ్చబడా.ఇదే తెలంగాణ ఉద్య మం ఇచ్చిన స్ఫూర్తి.కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ స్ఫూర్తికి తగిన ప్రాధాన్యం పాలమూరుకు దక్కలేదనే భావన ఈ ప్రాంత ప్రజల్లో ఏర్పడింది. నా రాజకీయ విమర్శ ఏమిటంటే---తెలం గాణ ఉద్యమం ద్వారా వచ్చిన నీటి హక్కుల స్ఫూర్తిని కేసీఆర్ పాలన బలహీనపరిచింది.అందుకే నేను అడుగుతు న్నతెలంగాణ కోసం ఉద్య మం చేసిన పాలమూరు ప్రజలకు నీళ్లు ఇవ్వాల్సిన సమయంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పోతిరెడ్డి పాడు--రాయలసీమ నీటి ప్రయత్నాల విషయంలో రాజకీయ సాన్నిహిత్యం తెలంగాణ ప్రయోజనాలపై ఎలాంటి ప్రభావం చూపింది?ఇది ఎవరికైనా దేశద్రోహం లేదా వ్యక్తిగత ఆరోపణ చేసే ప్రశ్న కాదు.ఇది నీటి హక్కుల ప్రశ్న.ఇది పాలమూరు రైతు భవిష్యత్తు ప్రశ్న.ఇది తెలం గాణ ఉద్యమం ఆశయాల ప్రశ్న.పాలమూరు ప్రాజెక్టు విషయంలో ఎవరు ఏ నిర్ణయం తీసుకున్నారుఏ +ూ ఎప్పుడు జారీ అయింది?ఏ నీటి వనరు లను ప్రాజెక్టుకు అనుసంధా నించారు?ఎప్పుడు, ఎందు కు ప్రాజెక్టు రూపకల్పనలో మార్పులు జరిగాయిఏ కోర్టు కేసులు వచ్చాయిఏ అనుమతులు ఎందుకు ఆలస్యమయ్యాయి?ఏ ప్రభుత్వం ఏ సమయంలో ఏ చర్య తీసుకుందిఈ ప్రశ్నలకు సమాధానాలు పత్రాలతో ప్రజల ముందుం చాలి.అప్పుడే పాలమూ రు--రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో ఎవరి నిర్ణ యాలు ఏ ప్రభావం చూపా యో చరిత్ర తెలుస్తుంది.పాలమూరు ప్రజలకు కావాల్సింది రాజకీయ వాదోపవాదాలు కాదు.నీళ్లు కావాలి.కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కు కావాలి.పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి కావాలి.పాలమూరు--నారాయణపేట రైతుల ప్రతి ఎకరాకు సాగునీరు కావాలి. "తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచిన పాలమూ రు ప్రజలకు నీళ్లు అందిం చడం కంటే గొప్ప తెలంగా ణ ఉద్యమ గౌరవం మరొక టిలేదు."పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ని దుష్ట శక్తులు కోర్ట్ కెళ్ళి ఆపినని ఈ శ్రీధర్ దేశ్ పాండే అన్నారు. మరి అదే దుష్ట శక్తి కొల్లపూర్ ఎమ్మెల్యే హర్ష వర్ధన్ రెడ్డి ని కెసిఆర్ పార్టీ లో చేర్చుకొని పాలమూరు పట్ల పెద్ద దుష్ట శక్తి అయ్యా రు ఉద్యమసమయంలో అండగా ఉన్న ప్రజలకు నీళ్లు ఇవ్వకుండా పాలమూ రు ప్రజల ను మోసం చేశా రు కెసిఆర్.27 వేల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ఎకరం కి కూడా నీళ్లు ఇవ్వలేదు. తొమ్మిది న్నర సంవత్సరా లు కాలం గడిపి ప్రాజెక్ట్ పూర్తి చేయకుండా పాల మూరు ప్రజల కు తీరని ద్రోహం చేశారు కెసిఆర్ .. మరి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వం అలవాటు గానే మోసం దగా చేస్తుంది. మూడు సంవత్సరాలు అయినా కూడా మూడు అడుగులు కూడా ప్రాజెక్ట్ పనులు ముందుకు సాగ టం లేదు యిలా అన్ని పార్టీ లు పాలమూరు ప్రాజెక్ట్ ను పూర్తి చేయకుండా ప్రజల ను మోసం చేస్తున్నాయి .

## పేరుపల్లికి కమ్యూనిటీ హాల్ వరం!

**ఎమ్మెల్యే రామదాస్ నాయక్ చొరవతో నిర్మాణానికి ముందడుగు**



**కారేపల్లి , అక్టోబర్ 7 (లోకల్ గైడ్ న్యూస్):** పేరుపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ముందడుగు పడింది. ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్ ఆదేశాల మేరకు గ్రామంలోని శ్రీ గురువమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించి పంచాయతీరాజ్ శాఖ సహాయ ఇంజనీర్ స్థల పరిశీలన చేపట్టారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన అంచనా వ్యయం రూపొందించేందుకు స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణానికి అనువైన ప్రదేశం, అందుబాటులో ఉన్న స్థలం తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పేరుపల్లి సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చొరవ తీసుకున్న ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్‌కు సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయితే గ్రామంలో వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్



**లోకల్ గైడ్ అక్టోబర్ 7 మహబూబాబాద్ :** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 4వ వార్డు గాంధీపురంలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ తో ఉన్న మహిళకు చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ ఆధ్వర్యంలో సీమంత కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా, దృఢంగా ఉండవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు విద్యతో పాటు పోషకాహారం, ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన సేవలను అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో ూఖ+, ఖఖ+ స్థాయిలోనే రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు ఫీజులు చెల్లిస్తూ తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి, అక్కడి ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని చైర్‌పర్సన్ తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో సీడీపీఓ అఖిల , సూపర్వైజర్ భవాని,ఆట్ ంఎ, నజ్మ, స్వప్న సుజాత శివకుమారి, వివిధ వార్డుల అంగన్వాడీ టీచర్స్ మరియు సంబంధిత అంగన్వాడీ ఆయాలు కలిసి తదితరులు పాల్గొన్నారు...

## నారాయణపేటలో ఆజమాయిషీ కరువు...

**వ్యాపారుల సిండి కేటు**

**పత్తి రైతుల నిలువు దోపిడీ**





**నారాయణపేట అక్టోబర్ 7:** నారాయణపేట జిల్లాలో పత్తి రైతులను ఆదుకోవా ల్సిన సంబంధిత యంత్రాం గం పూర్తిగా నిర్లక్ష్యపు ధోర ణి వల్ల జిల్లాలో ఆజమా యిషీ కరువై మార్కెట్ అధికారి పర్యవేక్షణ లేకపోవడంతో పత్తి మిల్లు యజమానులు సిండికేట్ గా మారి రైతులను నిలు వునా దోపిడీ చేస్తున్నారు.

కనీస మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు:

ప్రభుత్వం ప్రకటించిన పత్తి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 8,667 ఉండగా, నారాయణపేట జిల్లాలోని కాటన్ మిల్లు యజమానులు రూ. 7,500 నుండి రూ. 8,000 మధ్యలో మాత్రమే కొను గోలు చేస్తు రైతులను దోచుకుంటున్నారు. క్విం టాలుకు దాదాపు రూ. 1000 వరకు రైతులు నష్ట పోతున్నారు.అదే పక్క నున్న కర్ణాటక రాష్ట్రంలో పత్తికి రూ. 9,600వరకు ధర పలుకుతున్నప్పటికీ, రవాణా ఖర్చులకు, మోసా లకు భయపడి రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో నారాయణపేట మార్కెట్ లోనే తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు.

తొలకరి వర్షాలకే గింజలు - దిగుబడిపై తీవ్ర ప్రభావం:

ఈసారి తొలకరి వర్షాలు ముందుగా పడటంతో రైతులు ముందుగానే పత్తి విత్తారు. దసరా, దీపావళి నాటికి పత్తి ఏరే పని దాదాపు పూర్తయ్యే పరిస్థితి ఉంది. ఎండ తీవ్రత పెరగ డం, గడిచిన నాలుగు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో భారీ వర్షాలు లేకపోవడం, అక్కడక్కడా అడపాదడపా వర్షాలు మాత్రమే పడటం వల్ల పత్తి మొక్కలు ఎండిపోతు న్నాయి.దీంతో రైతులు పంటకాలం పూర్తయ్యే వరకు మొక్కలను ఉంచే పరిస్థితి లేకుండా, ఒకటి రెండు సార్లు పత్తి తీయించి, వెంటనే దుక్కి దున్ని రెండవ పంట వేసుకునే ఆలోచనలో ఉన్నారు. దీనివల్ల సగటున ఎకరాకు 8 క్వింటాళ్లు రావాల్సిన దిగుబడి 4 నుండి 6 క్వింటాళ్లకు పడిపోయే ప్రమాదం ఉంది.

రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

**మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణు గోపాల్**

అధికారులు వెంటనే నారాయణపేట మార్కెట్ అధికారుల పర్యవేక్షణతో పట్టి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణు గోపాల్ డిమాండ్ చేశారు.పత్తి కొనుగోళ్లపై ఆజమాయిషీ పెట్టాలనీ కనీస మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేస్తున్న మిల్లు లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీసీసీఐ ద్వారా ప్రభుత్వమే పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలనీ కోరారు.తగ్గిన దిగుబడికి పంట నష్టపరిహారం అందిం చేలా కసరత్తు చేయాలనీ కోరారు.

# మక్తల్‌లో ఇరిగేషన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి శ్రీహరి



**నారాయణపేట అక్టోబర్ 7:** మక్తల్ పట్టణంలో రూ.4 కోట్ల వ్యయంతో నూతనం గా నిర్మించనున్న ఇరిగేషన్ శాఖ భవన నిర్మాణానికి రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య శాఖ క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ప్రియాంకతో కలిసి బుధవా రం భూమిపూజ చేశారు. అధికారులతో కలిసి శంకు స్థాపన కార్యక్రమాన్ని నిర్వ హించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మంత్రి వాకిటి శ్రీహ రి మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కార్యాలయాలు, సిబ్బంది విధుల నిర్వహణకు మెరు గైన వసతులు కల్పించేం దుకు నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సౌకర్యాలతో, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. మక్తల్ పట్టణంలోని ఇరిగేషన్ శాఖకు చెందిన స్థలాల్లో గోదాముల నిర్మా ణానికి ప్రతిపాదనలు పంపించినట్లు మంత్రి తెలిపారు. గోదాముల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకకు సూచించారు. అదేవిధంగా మక్తల్ పట్టణంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణా నికి అవసరమైన మున్సి పల్ స్థలాన్ని కేటాయించా లని జిల్లా కలెక్టర్‌ను మంత్రి సూచించారు. మక్తల్ నియో జకవర్గ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధా న్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. సాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతు లను అభివృద్ధి చేస్తూ ప్రజ లకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, నీటి పారుదల శాఖ ఈ ఈ గోపాల చారి, డీ ఈ ఈ లు సురేష్,మహేశ్, శివుడు, వెంకట రమణ, శేఖర్, ఏ. ఈ లు , వార్డు కౌన్సిలర్, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట అక్టోబర్ 7:** మక్తల్ పట్టణంలోని మహా త్మా జ్యోతిబా పూలే బాలు ర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల లోని పదో తరగతి తరగతి గదిని సందర్శించి విద్యార్థు లతో ముచ్చటించారు. వారి విషయ పరిజ్ఞానం, చదువు పై ఆసక్తి, భవిష్యత్ లక్ష్యాల ను అడిగితెలుసుకున్నారు. పదో తరగతి అనంతరం ఏం చదవాలని అనుకుంటు న్నారని విద్యార్థులను కలె క్టర్ ప్రశ్నించారు. డాక్టర్లు, ఇంజనీర్లు, పోలీసు అధి కారులు కావాలనుకునే విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకున్నారు. ఐఏఎస్ కావాలంటే ఏ విధంగా చదవాలి, సివిల్స్ పరీక్షల్లో ఎలాంటి అంశాలు ఉంటాయనే విషయాలను విద్యార్థులకు వివరించారు. సివిల్స్ పరీక్షల్లో ప్రాథమిక విషయ పరిజ్ఞానానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, 8, 9, 10వ తరగతుల్లో చదివే సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లోని ప్రాథమిక అంశాలపై అవ గాహన అవసరమని కలెక్టర్ తెలిపారు. కేవలం బట్టీ పట్టి చదవడం కాకుండా విషయాన్ని అర్థం చేసుకుని చదివే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. పోటీ పరీక్షల్లో లక్షలాది మంది పాల్గొన్నప్ప టికీ తమ లక్ష్యాన్ని సాధిం చేందుకు నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఇతరులు చదవడం లేదనే కారణంతో తాము చదువును నిర్లక్ష్యం చేయవద్దని, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగా లని అన్నారు. చదువుతో పాటు ఆటలు ఆడాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం 5, 6వ తరగతి విద్యార్థులు రాస్తున్న ఎస్ఏ-1 పరీక్షను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణ తీరును, విద్యార్థుల హాజరును పరిశీలించారు. పాఠశాల వంటగదిని సందర్శించిన కలెక్టర్ కూరగాయల నిల్వ లు, విద్యార్థులకు అందిస్తు న్న మెనూ వివరాలను పరిశీలించారు. అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించి అక్కడ పాఠశాల యూని ఫాంలు, బెడ్‌షీట్లు నిల్వ ఉంచడంపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ సతీష్ కుమార్, పాఠశాల హెచ్ ఎం, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ కోసం ప్రధానికి వెన్నుదన్నుగా నిలుద్దాం

ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి





నారాయణపేట అక్టోబర్ 7:వికసిత భారత్ 2047 వరకు ప్రధాని నరేంద్రమోడీ కి ప్రజలంతా వెన్ను దన్నుగా నిలవాలని ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి కోరారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు ప్రధాని నరేంద్రమోడీ 25 ఏళ్ల ప్రజాసేవ పూర్తి చేసుకున్న. సందర్భంగా వికసిత భారత్ సంకల్ప సభ లో భాగంగా పట్టణంలో భారీ కాగడాల ప్రదర్శన ర్యాలీ నిర్వహించా రు. అనంతరం ఎస్ ఆర్ గార్డెన్ లో డిజిటల్ తెరపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి మాట్లాడుతు ప్రధాని నరేంద్రమోడీ 13 ఏళ్లు గుజరాత్ సి ఎం గా 12 ఏళ్లు భారత ప్రధాని గా ప్రజాసేవలో ఉండడం గర్వకారణమని అన్నారు. 12 ఏళ్లలో ప్రధాని నరేంద్రమోడీ భారత దేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టారు అని అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధితో పాటు ప్రజాసంక్షేమం లో మచ్చలేని ప్రధానిగా నిలిచారన్నారు. దేశాన్ని 2047 నాటికి విశ్వ గురు స్థానంలో నిలబెట్టాలని పట్టుదలతో ఉన్నారని అన్నారు. అలాంటి ప్రధానికి దేశ ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కానీ ప్రతిపక్షాలకు అధికారం పగటి కలగా భావించి సర్ పేరుతో అసత్య ప్రచారం ఆందోళనలు చేస్తున్నాయ ని విమర్శించారు. వారి ఆరోపణల్లో విశ్వసనీయత లేదని అన్నారు. కాంగ్రెస్ కూటమి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి,బి.కొండయ్య,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,బలరామ్రెడ్డి,తిరుపతి రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్,వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి,కౌన్సిలర్ల బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్,జిల్లా,మండల పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొల్లూర్ సర్పంచ్ కుటుంబాన్ని పరామ ర్శించిన మంత్రి శ్రీహరి



**నారాయణపేట అక్టోబర్ 7:** మాగనూరు మండలం కొల్లూర్ గ్రామ సర్పంచ్ ముద్ద రాములు ఇటీవల మృతి చెందడంతో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి బుధవారం వారి స్వగృ హానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించా రు. సర్పంచ్ మృతికి సంతా పం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

# రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం సందర్భంగా నల్గొండ ప్రసూతి స్త్రీ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం నల్గొండలోని దీప్తి నర్సింగ్ కాలేజీలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నా లోగ్స్ అధ్యక్షురాలు డా వసంత కుమారి నర్సింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రొమ్ము క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించడం, సరైన సమయంలో చికిత్స తీసుకోవడం ఎంతో ముఖ్యమని వివరించారు. రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించిన సాధారణ ప్రమాద కారకాలు, హెచ్చరిక లక్షణాలు మహిళలు తమ రొమ్ముల ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. నా లోగ్స్ కార్యదర్శి డా. రాజేశ్వరి ప్రవీణ్ మాట్లాడుతూ, సమాజంలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంలో నర్సింగ్ విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మహిళలకు రొమ్ము ఆరోగ్యం గురించి అవగాహన కల్పించాలని, అనుమానాస్పద లక్షణాలను గుర్తించి, వెంటనే వైద్యులను సంప్రదించేలా ప్రోత్సహించాలని సూచించారు. డా. విశ్వజ్యోతి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అవగాహన కార్యక్రమానికి తమ సహకారం అందించారు. ఈ సందర్భంగా రొమ్ములో కొత్తగా గడ్డ ఏర్పడటం, రొమ్ము పరిమాణం లేదా ఆకారంలో మార్పులు రావడం, చర్మం లేదా చనుమొనలో మార్పులు, అసాధారణమైన చనుమొన స్రావం రావడం, చంకలో వాపు లేదా గడ్డ కనిపించడం వంటి హెచ్చరిక లక్షణాల గురించి వివరించారు. వయస్సు , వ్యక్తిగత ప్రమాద కారకాలను బట్టి అవసరమైన రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం కూడా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు. భవిష్యత్తులో ఆరోగ్య సేవలందించే నర్సింగ్ విద్యార్థులు సమాజంలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించే ఆరోగ్య అవగాహన రాయబారులుగా పనిచేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంకా ఇందులో డైరెక్టర్ కొండేటి మల్లయ్య, కాలేజీ ప్రిన్సిపాల్ జయకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.






# గుండ్రతిమడుగులో బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్

**లోకల్ గైడ్ కురవి, అక్టోబర్ 07:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలం గుండ్రతిమడుగు గ్రామంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి సత్యవతి రాథోడ్ బుధవారం పర్యటించి అనారోగ్యంతో ఉన్నవారిని,మరియు మృతుల కుటుంబాలను పరామర్శించారు. గ్రామానికి చెందిన ఎండీ రషీదా గౌస్ ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, వారి నివాసానికి చేరుకున్న సత్యవతి రాథోడ్ వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన కోటపాటి వెంకన్న ఇటీవల మృతి చెందడంతో వారి నివాసానికి చేరుకున్న సత్యవతి రాథోడ్. వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు అలాగే గ్రామానికి చెందిన ఎస్.కె. అలీమా రంజాన్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, వారి నివాసానికి వెళ్లిన సత్యవతి రాథోడ్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కురవి మండల బీఆర్ఎస్ నాయకులు ఐలి నరహరి గౌడ్, బొడ శ్రీను నాయక్,మాజీ కౌన్సిలర్ వెన్నమల్ల అజయ్, ఎస్.కె. రంజాన్, బస్వ శ్రీనివాస్, చిరబోయిన బిక్షం, ఎండీ గౌస్, కారం సందీప్, పోలోజి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ప్రకటించడం మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేసేందుకుసంసిద్ధంగా ఉండాలి.

జిల్లా కలెక్టర్ బి . చంద్రశేఖర్

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026- 27 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేసేందుకు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ మార్కెటింగ్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. 2026- 27 పత్తి మద్దతు ధర సేకరణపై బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఖరీఫ్ లో జిల్లాలో సుమారు 5 లక్షల 93,795 ఎకరాలలో పత్తి సాగు అవ్వగా, 3 లక్షల 56 వేల 257 మెట్రిక్ టన్నుల పత్తి మార్కెట్ కి వచ్చే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ అధికారు లు సమర్పించడం జరిగిందని, అందుకు తగ్గట్టుగా పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తి కొనుగోలుకు జిల్లాలో 26 జిన్నింగ్ మిల్లులు ఉండగా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 10 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పత్తికి సిసిఐ ద్వారా క్వింటాలుకు 8667 రూపాయల మద్దతు ధరను ప్రకటించింది. తేమశాతం 8 వరకు ఉంటే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వస్తుందని తెలిపారు. ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పత్తి రైతులు ఇబ్బందులు పడకుండా కిసాన్ కపాస్ యాప్ ,అలాగే పత్తి మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా పత్తి పండించిన ప్రతి రైతుకు పై విషయాలతో పాటు, పత్తి కొనుగోలు కేంద్రాల వివరాలు, పత్తిని కొనుగోలు చేసే రోజులు, సెలవు రోజుల వివరాలన్నింటినీ ముందుగానే తెలియజేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద ముందుగానే నెల రోజుల షెడ్యూల్ ను, అలాగే మద్దతు ధర వివరాలు, తేమశాతం తదితర వివరాలన్నింటినీ ఫ్లెక్సీ రూపంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు . జిన్నింగ్ మిల్లుల యజమానులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు మించి ప్రైవేట్ గా పత్తిని కొనుగోలు చేసి రైతులకు లాభం చేకూర్చాలని, ఎల్ నినో పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో రైతులకు సహకరించాలని, అదేవిధంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కూడా పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ కోరారు. అన్ని పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా టాయిలెట్లు, తాగునీరు, రైతులు వేచి ఉండేందుకు నీడ, అవసరమైతే రాత్రి సమయంలో గడిపేందుకు వసతి, మైకు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద పోలీస్ పికటింగ్ ,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పత్తి అమ్మిన రైతులకు తక్షణమే చెల్లింపులు చేసేలా సిసిఐ అధికారులు చర్యలు తీసుకోవాలని, పత్తి కొనుగోలు ముగిసే వరకు మార్కెటింగ్ శాఖ సెక్రెటరీలు, సిబ్బందికి ఎలాంటి సెలవులు మంజూరు చేయడం జరగదని కలెక్టర్ వెల్లడించారు. కపస్ కిసాన్ ఆప్ ,పత్తి కొనుగోలు నాణ్యత ప్రమాణాలపై ఈనెల 8న జిల్లాలోని ఏఈఓ లకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు . పత్తి కొనుగోలు కేంద్రాలలో సీసీఐతో పాటు, జిన్నింగ్ మిల్ యజమానులు తేమశాతం వచ్చిన వెంటనే పత్తిని కొనుగోలు చేసేలా చూడాలని ,ఈ సంవత్సరం ఎల్ నినోవల్ల ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా తేమతో ఎలాంటి ఇబ్బంది ఉండదని, ప్రతి రెండు రోజులకు ఒకసారి తేమను తనిఖీ చేసేలా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పత్తి జిన్నింగ్ మిల్లుల యజమానులు మాట్లాడుతూ పత్తి స్లాట్ బుకింగ్ లో సమస్యలు ఉన్నాయని ,జిన్నింగ్ మిల్లుల సామర్థ్యాన్ని బట్టి మిల్లులకు పత్తిని కేటాయించాలని , డిండి, చారగొండ ప్రాంతంలో ట్రాన్స్పోర్ట్ పేరుతో స్థానికులు కొందరు డబ్బులు వసూలు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఎవరైనా ట్రాన్స్పోర్ట్ పేరుతో మిల్లర్లు , వాహనదారులు, రైతులనుండి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకొంటామని, ఈ విషయంపై ప్రత్యక్షంగా తనిఖీ చేసి వివరాలు సమర్పించాలని జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారిని ఆదేశించారు. స్థానిక పోలీస్ అధికారులు కూడా ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. పత్తి కొనుగోలుకు గాను ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ ,మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, పోలీసు సబ్ ఇన్స్పెక్టర్, మార్కెటింగ్ సెక్రటరీ, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి, అలాగే రైతుల తరఫున ఒకరితో తక్షణమే స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద రెండు రోజుల్లో సమావేశాలు నిర్వహించి కపాస్ కిసాన్ ఆప్ ,పత్తి నాణ్యత ప్రమాణాలపై పత్తి రైతులకు తెలియజేయాలని, కొనుగోలు కేంద్రాలు లేని చోట తహసిల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రమేష్ , సిసిఐ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ దిలీప్ ,మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిన్నింగ్ మిల్లుల యజమానులు, మార్కెటింగ్ ,లీగల్ మెట్రాలజీ, ఫైర్, ట్రాన్స్పోర్ట్ శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.





## కొరటికల్ గ్రామంలో 9 వ పోషణ మాసం కార్యక్రమము

జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ చక్రవర్తి



**మునుగోడు లోకల్ గైడ్ ప్రతినిధి :** మునుగోడు మండలం కొరటికల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ చక్రవర్తి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్నారులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు పోషకాహారంతో ఆరోగ్యం శారీరక ఎదుగుదల మెరుగు పడుతుందని తెలిపారు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని గర్భిణీలు బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అద్దంకి రామ లింగయ్య ఉపసర్పంచ్ మందుల అంజయ్య మండల సూపర్డెంట్ విజయభాస్కర్ పంచాయతీ కార్యదర్శి ఎస్ శ్రీనివాస్ ఏఎన్ఎం సిహెచ్ పద్మ అంగన్వాడి కార్యకర్తలు అండాలు సుజాత యాదమ్మ ఆశలు మొదలైన వారు పాల్గొన్నారు

## ఎయిడ్స్‌పై అవగాహన కోసం రెడ్ రన్ కార్యక్రమం




**నారాయణపేట అక్టోబర్ 7:** హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజ ల్లో అవగాహన కల్పించ డం, హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్షను నివారించడం, ఆరోగ్యకర మైన సమాజ నిర్మాణం లక్ష్యంగా రెడ్ రన్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రెడ్ రన్‌లో ,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమం ద్వారా "హెచ్ఐవీపై అవగాహన -- వివక్షకు దూరం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. హెచ్ఐవీ వ్యాప్తి నివారణకు సురక్షితమైన జీవన విధా నాన్ని పాటించాలని, అను మానం ఉన్నప్పుడు సమీ పంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో హెచ్ఐవీ పరీక్షలు మరియు కౌన్సెలింగ్ పొందాలని అధికారులు సూచించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి సమాజం అండగా నిలవాలని, వారి పట్ల ఎలాంటి వివక్ష చూప కూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.మెర్సీ వసంత, డాక్టరు.సీ హెచ్ శంకర్.ప్రోగ్రామ్ ఆఫీసర్ హెచ్ ఐ వి,టీబీ డాక్టర్.సత్యప్రకాశ్ రెడ్డి , శ్రీధర్ టీబీ కో ఆర్డినే టర్.యన్ సి సి.విద్యార్థు లు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణకు దరఖాస్తుకు నేడే చివరి అవకాశం

ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట అక్టోబర్ 7:** నారాయణపేట జిల్లా నిరుద్యోగ యువతకు పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల సాధన కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఉచి త ప్రత్యేక శిక్షణ కార్యక్ర మానికి దరఖాస్తు చేసుకు నేందుకు ఈ నెల 8 చివరి తేదీ అని జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ తెలిపారు. పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న బీద, మధ్యతరగతి కుటుంబా లకు చెందిన యువతకు ఉచితంగా నాణ్యమైన శిక్షణ, సరైన మార్గదర్శక త్వం అందించాలనే ఉద్దే శంతో ఈ ప్రత్యేక కార్యక్ర మాన్ని చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఈ శిక్షణకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఈ నెల 11వ తేదీన చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశా లలో ఎంట్రన్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఫిజికల్ ఫిట్నె స్, రాత పరీక్ష, మాక్ టెస్టు లు, పర్సనాలిటీ డెవల ప్మెంట్, పోటీ పరీక్షలపై మార్గదర్శకత్వం తదితర అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు అవసరమైన స్టడీ మెటీ రియల్‌ను కూడా అందించ నున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎంట్రన్స్ పరీక్షకు దరఖాస్తు చేసుకోని నిరుద్యోగ యువ తకు నేటితో చివరి అవ కాశం ఉన్నందున, ఇప్పటి వరకు నమోదు చేసుకోని అర్హులైన యువత వెంటనే క్యూ ఆర్ కోడ్ లేదా గూగు ల్ లింక్ ద్వారా తమ వివ రాలను నమోదు చేసుకో వాలని ఎస్పీ సూచించారు. పోలీస్ ఉద్యోగం సాధించా లనే లక్ష్యం ఉన్న ప్రతి యువతి, యువకుడు ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నేటి లోపే నమోదు చేసు కోవాలని ఎస్పీ పిలుపు నిచ్చారు.

## నెమలి నగర్ ప్రజా సమస్యలను పరిష్కరించాలి

డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన వాసిరెడ్డి నరేష్





**గండిపేట, అక్టోబర్ 7 (లోకల్ గైడ్):** నార్సింగి సర్కిల్ పరిధిలోని 127--మణికొండ డివిజన్ నెమలి నగర్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త--మీడియా, కమ్యూనికేషన్స్ వాసిరెడ్డి నరేష్ కోరారు. ఈ మేరకు బుధవారం నెమలి నగర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నెమలి నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల అశోక్, ఉపాధ్యక్షుడు నాగేష్ గౌడ్, జాయింట్ సెక్రటరీ జగన్మోహన్, కోశాధికారి ఎం. రమణజనేయులు తదితరులు కాలనీలో నెలకొన్న సమస్యలను డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా కాలనీలో వారానికి రెండు రోజులు మాత్రమే చెత్త సేకరణ జరుగుతోందని, దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చెత్త వేయడానికి అవసరమైన డస్ట్‌బిన్లు అందుబాటులో లేకపోవడంతో కొందరు రోడ్లపై చెత్త వేస్తున్నారని, ఫలితంగా దుర్వాసనతో పాటు దోమల బెడద పెరుగుతోందని వివరించారు. కాలనీలో రోజువిడిచి రోజు చెత్త సేకరణ చేపట్టడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని, దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రేయింగ్ వంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని వాసిరెడ్డి నరేష్ కోరారు. దీనిపై డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### తాగునీటి సమస్య పరిష్కారానికి వినతి

అనంతరం హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ మేనేజర్ మజీద్‌ను కలిసి నెమలి నగర్‌లో నెలకొన్న తాగునీటి సమస్యపై వినతిపత్రం సమర్పించారు. ఒక్కో క్వార్టర్‌లో 24 ఫ్లాట్లు ఉండగా, మొత్తం 18 క్వార్టర్లకు ఒక్కో క్వార్టర్‌కు ఒకే నీటి కనెక్షన్ ఉండటంతో సరిపడా నీరు అందడం లేదని వివరించారు.

ప్రస్తుతం రోజువిడిచి రోజు కేవలం ఒక గంట మాత్రమే నీటి సరఫరా జరుగుతోందని, దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతి 24 ఫ్లాట్ల క్వార్టర్‌కు అదనంగా మరో నీటి కనెక్షన్ మంజూరు చేయాలని, కొత్త కనెక్షన్ ఏర్పాటు చేసే వరకు ప్రస్తుత కనెక్షన్ ద్వారా అదనపు సమయం నీటి సరఫరా చేయాలని కోరారు. నెమలి నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటామని, కాలనీ వాసులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని వాసిరెడ్డి నరేష్ తెలిపారు.

## పారిశుద్ధ్య సిబ్బంది, వాహన డ్రైవర్లతో మున్సిపల్ చైర్‌పర్సన్ సమావేశం



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 7 :** ఆదిలాబాద్ మున్సిపల్ ఫిల్టర్ బెడ్ వద్ద శానిటేషన్ సిబ్బంది, ట్రాక్టర్లు, టాటా ఏస్ వాహనాల డ్రైవర్లు, శానిటేషన్ జవాన్లు, ఎస్ఐలతో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ ఆదిలాబాద్ పట్టణంలో జనాభా, విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పట్టణంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా వాహన డ్రైవర్లు తమకు కేటాయించిన ప్రాంతాల్లోని చెత్తను పూర్తిగా తరలించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విధులను తప్పనిసరిగా నిర్వహించి, తమకు కేటాయించిన ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే శానిటేషన్ జవాన్లు, ఎస్ఐల ద్వారా లేదా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడంలో శానిటేషన్ సిబ్బంది, ట్రాక్టర్ డ్రైవర్లు, టాటా ఏస్ డ్రైవర్లు, జవాన్లు, ఎస్ఐలు సమన్వయంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి ఆదిలాబాద్ పట్టణాన్ని స్వచ్ఛమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఎస్ఐ శంకర్ గారు , జవాన్లు శానిటేషన్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణాపై ఉక్కుపాదం

ఆమనగల్లులో 35 కిలోల గంజాయి పట్టివేత.. ఇద్దరు నిందితుల అరెస్ట్

రూ.17.60 లక్షల విలువైన సొత్తు స్వాధీనం.. ప్రధాన సరఫరాదారు కోసం ప్రత్యేక బృందాల గాలింపు

**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 7:** గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎస్‌వోటీ, స్థానిక పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 35 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీసీపీ నారాయణరెడ్డి వెల్లడించారు.

### మార్కెట్‌యార్డు వద్ద పట్టివేత

అక్టోబర్ 6న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆమనగల్లు మార్కెట్‌యార్డు సమీపంలో పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. ఎస్‌వోటీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్‌వోటీ ఎస్ఐ సురేష్, ఆమనగల్లు ఇన్‌స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఎ. సంతోష్ కుమార్ తమ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా 17 ప్యాకెట్లలో సుమారు 35 కిలోల గంజాయి బయటపడిందని డీసీపీ తెలిపారు.

### ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున ఆఫర్

విచారణలో ఆంధ్రప్రదేశ్‌లోని రంపచోడవరం ప్రాంతానికి చెందిన 'అభి' అనే గంజాయి డీలర్ నిందితులకు ఆమనగల్లులో గంజాయిని చేరవేస్తే ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున చెల్లిస్తానని ఆఫర్ చేసినట్లు వెల్లడైందని డీసీపీ తెలిపారు. ఆ ఆఫర్‌ను అంగీకరించిన నిందితులు రాజమండ్రి మీదుగా హైదరాబాద్ మార్గంలో గంజాయిని ఆమనగల్లుకు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. మార్కెట్‌యార్డు వద్ద గంజాయిని స్వీకరించాల్సిన వ్యక్తి కోసం వేచి ఉండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు.



35 కిలోల గంజాయి.. రూ.17.60 లక్షల సొత్తు

నిందితుల నుంచి 17 ప్యాకెట్లలో ఉన్న సుమారు 35 కిలోల గంజాయి, ఒక వివో సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నామని డీసీపీ తెలిపారు. స్వాధీనం చేసుకున్న మొత్తం సొత్తు విలువ సుమారు రూ.17.60 లక్షలు ఉంటుందని వెల్లడించారు.

### ఇద్దరు నిందితులు అరెస్ట్

అరెస్టయిన వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రంపచోడవరం మండలం తామరపల్లి గ్రామానికి చెందిన కుంజం చందు బాబు దొర (26), దేవీపట్నం మండలం పాముగండి గ్రామానికి చెందిన లికోసు వెంకట సాయి బాబు దొర (23)లిగా గుర్తించినట్లు డీసీపీ తెలిపారు. చందు బాబు దొర ఫ్లిప్‌కార్ట్ డెలివరీ బాయ్‌గా, వెంకట సాయి బాబు దొర మేస్త్రీగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

### ప్రధాన సరఫరాదారు కోసం గాలింపు

ఈ కేసులో ప్రధాన గంజాయి సరఫరాదారు 'అభి' పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతని కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నామని డీసీపీ నారాయణరెడ్డి వెల్లడించారు. అలాగే గంజాయిని స్వీకరించాల్సిన వ్యక్తి వివరాలను కూడా దర్యాప్తులో సేకరిస్తున్నట్లు తెలిపారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం--1985 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని, ఈ ఘటనకు సంబంధించి క్రైమ్ నంబర్ 276/2026 కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



### పోలీసు బృందానికి అభినందనలు

ఈ ఆపరేషన్‌లో కీలకంగా వ్యవహరించిన ఎస్‌వోటీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్‌వోటీ ఎస్ఐ సురేష్, ఎస్‌వోటీ సిబ్బంది, ఆమనగల్లు ఇన్‌స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఎ. సంతోష్ కుమార్, హెచ్‌సీలు రాజినీకాంత్, రోషణప్ప, కానిస్టేబుళ్లు నైనల్ శివకుమార్, మల్లయ్య, ఎస్‌పీఓ ఇబ్రహీంను డీసీపీ అభినందించారు. ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి తగిన రివార్డులు అందజేస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, ఐపీఎస్, మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణరెడ్డి, మహేశ్వరం ఏసీపీ జానకి రెడ్డి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

### సమాచారం ఇవ్వండి

గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసిన వెంటనే డయల్ 112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని డీసీపీ నారాయణరెడ్డి కోరారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే మాదకద్రవ్యాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

డివిజన్ పాఠశాల కరస్పాండెంట్లు సభ్యులు పాల్గొన్నారు

## బాహ్య మూల్యాంకనం కేంద్రాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి ఏ. శారద





**పెద్దపల్లి జిల్లా అక్టోబర్07 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ మండలం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరుగుతున్న 9వ తరగతి సమ్మేటివ్ 1 బాహ్య మూల్యాంకనం ను సందర్శించారు. మూల్యాంకన విధానాన్ని పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. తదనంతరం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు జరుగుతున్న సమ్మేటివ్ పరీక్షలను పరిశీలించడం జరిగింది మరియు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ మూల్యాంకన కార్యక్రమంలో ప్రతిరోజు 322 పరీక్ష పత్రాలను చేయడం జరుగుతుంది. ఈ పరిశీలనలో జిల్లా విద్యాధికారితోపాటు పరీక్షల కమిషనర్ వి. హనుమంతు పాల్గొన్నారు. ఈ మూల్యాంకన కేంద్రంలో మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, క్యాంప్ ఆఫీసర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్ రెడ్డి, కే. లింగయ్య, 9 మంది మూల్యాంకకులు సి ఆర్ పిలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారమే లక్ష్యం

ట్రస్మ ఆమనగల్లు డివిజన్ నూతన అధ్యక్షుడిగా అవ్వారి శివలింగం

విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తాం



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 7:** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మ) ఆమనగల్లు డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల్, కడ్తాల్, వెల్దండ మండలాలతో కూడిన ఆమనగల్లు డివిజన్‌కు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. నూతన అధ్యక్షుడిగా అవ్వారి శివలింగం, ప్రధాన కార్యదర్శిగా చెన్నయ్య, కోశాధికారిగా శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా జంగయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అవ్వారి శివలింగం మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల మనుగడను కాపాడుతూ, పాఠశాలల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు వారి విద్యా, వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించేందుకు తమ కార్యవర్గం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేసి, విద్యారంగ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ట్రస్మా సభ్యులు రాష్ట్ర సభ్యులు తల్లోజు వెంకటయ్య చారి, ట్రస్మ రంగారెడ్డి జిల్లా సభ్యులు చుక్క అల్లాజిగౌడ్, అవ్వారి నిరంజన్, సుధీర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మహమూద్, గోలి శ్రీనివాస్, మాడ్గుల్ శ్రీనివాస్, బీజు, శ్రీనివాస్, కోట్ల వెంకటేష్, శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మణ్, లక్ష్మణస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్, జంగయ్య, వెంకన్న, నిరంజన్ గౌడ్,

## " సేవా జ్యోతి కలశ యాత్ర" లో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి "



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 7 (నిర్మల్) :** నిర్మల్: గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 25 ఏళ్ల అంకితభావంతో కూడిన ప్రజాసేవకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నిర్మల్‌లోని ఆర్.కె. కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం ప్రధాని గారి 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని స్మరించుకుంటూ, ఆయన సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహించిన "సేవా జ్యోతి కలశ యాత్ర" ర్యాలీలో ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సేవా, సంకల్పం, దేశాభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న అంకితభావాన్ని ప్రజలకు తెలియజేయడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే శ్రీ రామారావు పటేల్, బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ రితేష్ రాథోడ్, జిల్లా ఇన్‌చార్జ్ శ్రీమతి గోపిడి శ్రావణి రెడ్డి, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కాంగ్రెస్ నేతల కృతజ్ఞతలు

ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరైన సందర్భంగా పాలాభిషేకం

సీఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డికి కాంగ్రెస్ నేతల కృతజ్ఞతలు





**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 7:** ఆమనగల్లు మండల కేంద్రానికి ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు కావడంతో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషితో ఆమనగల్లుకు ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు కావడం సంతోషకరమన్నారు. ఆమనగల్లు ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పరిపాలనా సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆమనగల్లుకు ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు కావడంతో పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్య నాయక్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి రఘురాములు, మార్కెట్ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, ఆదివాసీ సమన్వయకర్త కృష్ణ నాయక్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, ఎంపీపీ విజయ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ ఫరీద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండల్‌రెడ్డి, వగ్గు మహేష్, మల్లేష్ నాయక్, ఉప్ప సర్పంచ్ విజయ్ నాయక్, అమర్‌సింగ్, గాజుల శ్రీను, బాబా, అలీం, సురేష్, నాసర్, రాఘవేందర్, రహీం, కృష్ణ యాదవ్, కండె సాయి, రాజు, మహేష్, కరీం, గౌస్, రఫీ, శివ, హరిలాల్, పరమేష్, నర్సింహ, గోపాల్, మైసయ్య, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో 25వ ఉద్యోగ మేళా

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం: ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 7:** యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, వారు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకునేందుకు సహకరించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25వ ఉద్యోగ మేళాను నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఆయన సహకారంతో నిర్వహిస్తున్న ఈ ఉద్యోగ మేళా ఈ నెల 13న ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని తెలిపారు. 18 నుంచి 32 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రముఖ ఎలక్ట్రానిక్, ఇతర కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. మహిళలకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉద్యోగం కోసం హాజరయ్యే అభ్యర్థులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ తదితర విద్యా ధ్రువపత్రాలు, బ్యాంకు ఖాతా పాస్‌బుక్, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో పాటు అన్ని ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను తీసుకురావాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలతో పాటు ఉచిత బస్సు, ఉచిత భోజన వసతి కల్పించనున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఉద్యోగం పొందాలనుకునే ఆసక్తి గల యువత ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు: 9848244119

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ: నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి

షాద్‌నగర్‌లో వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అన్నారు. షాద్‌నగర్‌లోని వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బతుకమ్మ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మనకున్న అనుబంధానికి, తెలంగాణ సంస్కృతి--సంప్రదాయాల గొప్పతనానికి ప్రతీక అని పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పిస్తూ బతుకమ్మ వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, వారితో కలిసి ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సంబరాల్లో భాగమయ్యారు. "తెలంగాణ మట్టి వాసన.. బతుకమ్మ పాటలో ఉంది.. తెలంగాణ ఆత్మగౌరవం.. మన సంస్కృతి, సంప్రదాయాల్లో ఉంది" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయ్ కుమార్, అధ్యాపక బృందం సభ్యులు కుమారస్వామి, రమాదేవి, శైలజ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## వినాయక ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడంపై ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపిన విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 7 (నిర్మల్)నిర్మల్:** వినాయక చవితి ఉత్సవాలు విజయవంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సహకరించిన నిర్మల్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత శ్రీ ఏలేటి ɹహేశ్వర్ రెడ్డి గారిని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్న శరణ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహాలక్ష్మీ ఆలయంలో నిర్వహించనున్న ప్రత్యేక ఉత్సవాలకు ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు విచ్చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు సాదరంగా ఆహ్వానించారు.ఎమ్మెల్యే గారు ఆహ్వానాన్ని స్వీకరించి, ఉత్సవాల నిర్వహణకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

## ప్రజల భాగస్వామ్యంతో చింతకుంట గ్రామంలో 20 సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్పీ డా. జి. జానకి షర్మిల,





**అదిలాబాదు లోకల్ గైడ్ అక్టోబర్ 7 (నిర్మల్) :** "గ్రామ భద్రత -- మనందరి బాధ్యత" అనే నినాదంతో ముధోల్ మండలం చింతకుంట గ్రామంలో ప్రజల సౌజన్యంతో గ్రామ పంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన 20 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఖూూ ప్రారంభించారు. వీటి ద్వారా గ్రామంలోని ముఖ్య ప్రాంతాలు, ప్రధాన రహదారులు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలపై నిరంతర నిఘా కొనసాగుతుంది. "నేరాల రహిత గ్రామం -- సీసీ కెమెరాల నిఘాలో మన చింతకుంట" అనే లక్ష్యంతో గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించడం అభినందనీయమని ఎస్పీ తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను గుర్తించడంతో పాటు, దొంగతనాలు, ప్రమాదాలు తదితర ఘటనల దర్యాప్తులో కీలక ఆధారాలు లభిస్తాయని పేర్కొన్నారు.

ప్రజల సహకారంతోనే సమగ్ర భద్రత

"ప్రజల సహకారం -- పోలీసుల సమన్వయం -- సురక్షిత గ్రామం" అనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. చింతకుంట గ్రామ ప్రజలు తమ గ్రామ భద్రత కోసం ముందుకు వచ్చి 20 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.గ్రామ భద్రత ప్రజలందరి సమిష్టి బాధ్యత అని పేర్కొంటూ, ఇతర గ్రామాల ప్రజలు కూడా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి నేరాల రహిత, సురక్షిత గ్రామాల నిర్మాణానికి సహకరించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భైంసా-ఖూూ సాయి కిరణ్, ఖూూ, జ× దీపక్, ా× ప్రదీప్, ఔ× పెర్సిస్, గ్రామ పెద్దలు, ఎణజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు విద్యుత్ సబ్ స్టేషన్లకు ఐదు కోట్ల 90 లక్షల రూపాయల నిధులు

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్





**అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 7 (భైంసా) :** నియోజకవర్గంలో రెండు విద్యుత్ సబ్ స్టేషన్ లకు ఐదు కోట్ల 90 లక్షల 18 వేల రూపాయల నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు.. లో వోల్టేజీ సమస్య వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో సమస్యను పరిష్కరించేందుకు ఈ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తానూరు మండలంలోని భామ్ని గ్రామంలో 33/ 11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి లిరెండు కోట్ల 87 లక్షల 98 వేలు నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. కుబీర్ మండలంలోని వాయి లింగి గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి మూడు కోట్ల రెండు లక్షల 20వేల రూపాయలు నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. సమస్యను గత నెల11 న సంబంధిత శాఖ మంత్రి కి విన్నవించడంతో వెంటనే నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల కు కృతజ్ఞతలు చెప్పారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

## న్యూ కంజర్ భూ సమస్యలకు త్వరలో పరిష్కారం

చామన్‌పల్లిలో రీ-సర్వే పకడ్బందీగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**అదిలాబాదు లోకల్ అక్టోబర్ 7. (నిర్మల్) :** లక్ష్మణచందా మండలం న్యూ కంజర్, చామన్‌పల్లి గ్రామాల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం పర్యటించి భూ సమస్యలు, రీ-సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. ముందుగా న్యూ కంజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులు, గ్రామస్తులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో భూముల పట్టాలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యల పరిష్కారంలో గ్రామస్తుల సహకారం కీలకమని పేర్కొన్నారు. భూ సమస్యలపై గ్రామసభలు నిర్వహించి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరి సమస్యను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. భూముల పట్టాలకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు లేదా సమస్యలు ఉంటే గ్రామసభల్లో అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. గ్రామస్తుల సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా అధికారులు చొరవతో పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం చామన్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ-సర్వే పురోగతి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలి ఉన్న కమతాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన రీ-సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.రీ-సర్వేలో పూర్తి పారదర్శకత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వే బృందం సిబ్బంది పర్యవేక్షణలో, సంబంధిత భూ కమతాల రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, ఏడీ ల్యాండ్ సర్వే రికార్డ్స్ విఠల్, తహసీల్దార్ సరిత, ఎంపీడీవో వనజ, సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, లక్ష్మి, ఉప సర్పంచ్‌లు ముత్యం, గంగారెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# సరిహద్దు ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

రూ.12 లక్షలతో నూతన ఇన్‌పేషెంట్ వార్డు ప్రారంభం

రూ.5 లక్షల ఐటీడీఏ నిధులతో అత్యాధునిక వైద్య పరికరాల వితరణ

గిరిజనులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

ఐటీడీఏ పీవో రాహుల్







**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లోని నిరుపేదలకు సంజీవనిలా మారిన అశ్వారావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి మహర్దశ పట్టింది. ఆసుపత్రిలో మౌలిక వసతులు, వైద్య సేవల విస్తరణలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి (పీవో) బి. రాహుల్ చేతుల మీదుగా రూ. 12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఇన్‌పేషెంట్ వార్డు ఘనంగా ప్రారంభమైంది. అదేవిధంగా ఐటీడీఏ ప్రత్యేక నిధుల నుంచి సమకూర్చిన రూ. 5 లక్షల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా రుక్మిణికి లాంఛనంగా అందజేశారు.

పేదలకు వైద్య సేవలు మరింత చేరువ : ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

వార్డు ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న ఈ ఆసుపత్రికి నిత్యం వందలాది మంది రోగులు వస్తుంటారని, వారి అవసరాలకు తగినట్లుగా డెంటల్ చైర్స్, రోగుల మంచాలు, ఆక్సిజన్ సిలిండర్లు, ఫీటల్ డాప్లర్ల వంటి కీలక పరికరాలను సమకూర్చినట్లు తెలిపారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోగులకు అంకితభావంతో సేవలు అందించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఆసుపత్రిని మరింత విస్తరించి, అన్ని రంగాల్లో ఆధునికీకరిస్తామని స్పష్టం చేశారు.

స్థానికంగా ఉండి ఆదివాసీలకు అండగా నిలవాలి: ఐటీడీఏ పీవో రాహుల్

ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ, ఏజెన్సీ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కొండకోనల నుంచి వ్యయప్రయాసలకోర్చి వచ్చే ఆదివాసీ గిరిజనులకు నాణ్యమైన వైద్యం అందేలా వైద్యులు తప్పనిసరిగా స్థానికంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఐటీడీఏ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు.? ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌వో సైదులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆర్‌ఎంవో మౌనిక, ఆసుపత్రి వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చారిత్రక అన్వేషణలో స్త్రీవాదులు.. గీతం వర్సిటీలో ఊర్వశి బుటాలియా ఉపన్యాసం

-అణగారిన గొంతులను వెలికితీయడమే ఆర్కైవ్ ల లక్ష్యం..

జుబాన్ బుక్స్ సహ వ్యవస్థాపకురాలు



**పఠాన్ చేరు, అక్టోబర్ 07 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** ప్రముఖ స్త్రీవాద రచయిత్రి, ప్రచురణకర్త, కార్యకర్త, జుబాన్ బుక్స్ సహ వ్యవస్థాపకురాలు ఊర్వశి బుటాలియా బుధవారం హైదరాబాదులోని గీతం విశ్వవిద్యాలయంలో 'ఆర్కైవ్ అన్వేషణలో స్త్రీవాదులు' అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్ల, ఇతర భాషల విభాగం నిర్వహించింది. సాంప్రదాయ చారిత్రక రికార్డులలో కనిపించని మహిళలు, అణగారిన వర్గాల గొంతులు, అనుభవాలను వెలికితీయడంలో ఆర్కైవ్ ల ప్రాముఖ్యతను బుటాలియా విశ్లేషించారు. ఎవరి చరిత్రలు భద్రపరచ బడుతున్నాయి, ఎవరి గొంతులు వినిపించడం లేదు అనే ప్రశ్నలను వేయడం ముఖ్యమని, ప్రత్యామ్నాయ, సమాజ ఆధారిత ఆర్కైవ్ లు అణగారిన వర్గాల చరిత్రలను స్పష్టంగా అర్థమయ్యేలా చేస్తాయని వివరించారు. దాదాపు 1,500 పోస్టర్లు, 120 మౌఖిక చరిత్ర ఇంటర్వ్యూల సేకరణ, డిజిటలైజేషన్ తో సహా భారతదేశ వ్యాప్తంగా స్త్రీవాద ఉద్యమాలను నమోదు చేయడానికి జుబాన్ చేస్తున్న ప్రయత్నాలను ఆమె వివరించారు. పరిరక్షణ, మెటాడేటా సృష్టి, కాపీరైట్, సమ్మతి వంటి సవాళ్లు, డిజిటల్ ఆర్కైవ్ ల పాత్ర గురించి చర్చించారు. అనంతరం డిజిటల్ ఆర్కైవ్ ను ప్రదర్శించి విద్యార్థులు, అధ్యాపకుల ప్రశ్నలకు బదులిచ్చారు. తొలుత జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్-ఇన్-ఛార్జ్ డాక్టర్ శామ్యూల్ థరు అతిథిని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్లం, ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మోండల్, అధ్యాపక బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ - నిర్మల్ జిల్లా

**అదిలాబాదు లోకల్ గైడ్ అక్టోబర్ 7 (నిర్మల్) :** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం - ×ఙూా-2026 కార్యక్రమం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో ×ఙూా - 2026 కార్యక్రమాన్ని గురువారం, 08-10-2026న నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి జి. వినూత్న తెలిపారు. ఈ కార్యక్రమం నిర్మల్ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్లో ఉదయం 11:00 గంటలకు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. వయోవృద్ధుల పట్ల సమాజంలో గౌరవం, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు సమాజంలో వారి క్రియాశీల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్మల్ జిల్లా పరిధిలోని వయోవృద్ధులు పెద్ద సంఖ్యలో హాజరై ×ఙూా-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి జి. వినూత్న ఒక ప్రకటనలో కోరారు.

## అంగన్వాడీ టీచర్ల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

ధ్రువీకరణ పత్రాల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**అదిలాబాదు లోకల్ గైడ్ అక్టోబర్ 7 (నిర్మల్) :** నిర్మల్ జిల్లాలో 89 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో అంగన్వాడీ టీచర్ల పోస్టుల భర్తీ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల వారీగా అందిన దరఖాస్తుల వివరాలు, అర్హతల పరిశీలన, ధ్రువీకరణ పత్రాల వెరిఫికేషన్ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్ల భర్తీ ప్రక్రియలో అర్హత కలిగిన అభ్యర్థులకు న్యాయం జరిగేలా నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. దరఖాస్తుదారులు సమర్పించిన ధ్రువీకరణ పత్రాలను పకడ్బందీగా పరిశీలించాలని, ఎలాంటి సందేహాలకు అవకాశం లేకుండా అవసరమైన స్థాయిల్లో పత్రాలను మరోసారి ధ్రువీకరించుకోవాలని ఆదేశించారు. భర్తీ ప్రక్రియకు సంబంధించిన సమాచారం, తదుపరి దశల వివరాలను దరఖాస్తుదారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. మండల, గ్రామ స్థాయిల్లో సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అర్హత పత్రాల పరిశీలనను పూర్తి చేయాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల భర్తీ ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారమే, పారదర్శకంగా జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, భర్తీ చేయిస్తామని చెప్పే వ్యక్తులకు ఎలాంటి డబ్బులు చెల్లించవద్దని ఆయన సూచించారు. భర్తీ ప్రక్రియకు సంబంధించి అధికారిక సమాచారం మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, సీడీపీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత: జిల్లా కలెక్టర్ రాజర్షిషా





**అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 7 :** మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. రామ్‌ల్యాం' అమలులో భాగంగా ఎన్ఆర్ఎల్ఎం పథకం కింద బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదిలాబాదు గ్రామీణ మండలం రాజర్షిషాగూడ గ్రామానికి చెందిన అర్హులైన మహిళ సంఘాల సభ్యులకు ఆయన ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పథకం అమలులో భాగంగా గొర్రెలు, మేకల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ఝాన్సీ లక్ష్మీ, అంజలి మహిళా సంఘాలను గుర్తించి వారికి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా ఒక్కో గ్రూపులో నలుగురు సభ్యుల చొప్పున గుర్తించి, వారికి రూ. 1 లక్ష చొప్పున (ఒక్కొక్కరికి రూ. 25,000) రుణం అందించామని తెలిపారు. ఈ ఆర్థిక సహాయంతో మహిళలు మేకల పెంపకం చేపట్టి, వాటిని సక్రమంగా పెంపకం చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రవీందర్ రాథోడ్, ఏపిఎం అనిల్, డిపిఎం శోభా, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి కాలనీ అండర్ పాస్ కు మళ్లీ ఊపిరి పోసిన మారబోయిన రవి యాదవ్

-గిడప్ప చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరించాలి..సీఎంను డిమాండ్ చేసిన రవి యాదవ్




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 07 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి కాలనీ రైల్వే అండర్ పాస్ ను మారబోయిన రవి యాదవ్ మరోసారి తన సొంత ఖర్చులతో శుభ్రం చేయించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. వర్షపు నీరు, మట్టి, చెత్త పేరుకుపోయి కొన్ని రోజులుగా మూసుకుపోయిన ఈ అండర్ పాస్ లో నిలిచిన నీటిని తొలగించి రాకపోకలకు మార్గం పునరుద్ధరించారు. గత 3 ఏళ్లలో 12 సార్లు సొంత ఖర్చులతో ఈ అండర్ పాస్ ను శుభ్రం చేయించిన రవి యాదవ్, శాశ్వత పరిష్కారం కోసం 20 సార్లు ఫిర్యాదు చేసినా పరిష్కారం కాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, కార్మికులకు కీలకమైన ఈ మార్గానికి సిఎంసి అధికారులు, స్థానిక ఎమ్మెల్యే శాశ్వత పరిష్కారం చూపాలని రవి యాదవ్ డిమాండ్ చేశారు. అదేవిధంగా పాపిరెడ్డి కాలనీ ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న గిడప్ప విద్యుత్ షాక్ కు గురై ప్రైవేటు ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న ఘటనపై రవి యాదవ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉదయం 8 గంటల నుంచే రవి యాదవ్, గిడప్ప కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాఠశాల వద్దకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. పాఠశాల నీటి ట్యాంక్ కు సమీపంలో ప్రధాన విద్యుత్ సరఫరా లైన్ ఉండటంపై ప్రశ్నలు లేవనెత్తిన రవి యాదవ్, పాఠశాల విద్యుత్ వ్యవస్థ భద్రతా ప్రమాణాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఎంఈఓని ప్రత్యేకంగా డిమాండ్ చేస్తూ గిడప్ప చికిత్సకు అయ్యే పూర్తి ఆసుపత్రి ఖర్చులను ప్రభుత్వమే భరించాలని, కుటుంబంపై భారం పడకూడదని, ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. చిన్నారుల ప్రాణ భద్రతలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించకూడదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, వెంకట్ రెడ్డి, ఆర్.అనిత, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చామలపై దుష్ప్రచారం తగదు...

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్వతం వేణు.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్:** టిఆర్ఎస్ నేతల పదేళ్ల అక్రమాస్తులను బయటపెడుతున్నందుకే చామలపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్వతం వేణు విమర్శించారు . బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు..కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత కలిగిన ఒక నికార్సైన కాంగ్రెస్ నాయకులు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పై టిఆర్ఎస్ సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలు చేస్తే రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సింది అని హెచ్చరించారు. పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిని బయట పెట్టినందుకు టిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని హెచ్చరించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఇకనైనా మానుకోకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ కార్యకర్తలే తగిన బుద్ధి చెప్తారని తెలిపారు.టి యు డబ్ల్యూ జే- ఐజేయు జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదినం సందర్భంగా....

## తెలంగాణ తెచ్చింది మేము.. ఏలుతున్నది ఎవరు? ఉద్యమకారుల ఆవేదన

-తిండి లేని ఉద్యమకారులు, ఆస్తులు పెంచుకుంటున్న పాలకులు

-తెలంగాణలో ఇదేం న్యాయం? - ఉద్యమకారుల ఆవేదన




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 07 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** కష్టపడి తెలంగాణ తెచ్చుకుంటే, తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేని వ్యక్తులే ఇవాళ రాష్ట్రాన్ని ఏలుతున్నారని తెలంగాణ ఉద్యమకారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రేవంత్ రెడ్డి ఎవరు? ఆయన భార్య ఎవరు? బిడ్డ ఎవరు? మనమడు ఎవరు? ఆంధ్రాయన అయిన ఆయన అల్లుడు ఎవరు? బావమరిది ఎవరు? అన్నదమ్ములు ఎవరు? అసలు వీళ్ళందరికీ తెలంగాణకు ఏం సంబంధం ఉందని ఉద్యమకారులు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ఉద్యమం చేసినోళ్లకు ఇవాళ తిందామంటే తిండి లేదని, పిల్లలకు ఫీజులు కట్టలేని పరిస్థితి ఉందని వారు ఆవేదన చెందుతున్నారు. కొంతమందికి కనీసం ఇండ్లు కూడా లేవు, కొంతమంది చనిపోయారు, కొంతమంది జీవితాలు నాశనమయ్యాయి, కొంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఉద్యమం చేసి ఒక్క రూపాయి సంపాదించింది లేదని వారు అంటున్నారు. మరి మీరు వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఏలడం, మీ బిడ్డకు స్కూళ్లు, మీ అల్లుడికి ఫార్మా కంపెనీలు, మీ భార్య తమ్ముడికి షోరూంలు, మీ అన్నదమ్ములకు స్థలాల కబ్జాలు, సెటిల్మెంట్లు దీని కోసమే ముఖ్యమంత్రి అయ్యారా? ప్రజలకు ఏం చెప్పారు? ఇవాళ తెలంగాణకు ఏం చేశారని ఉద్యమకారులు నిలదీస్తున్నారు. ఇంత అన్యాయం జరుగుతుంటే ఇక్కడి పత్రికలు ఎందుకు రాయడం లేదు, మీడియా ఛానళ్లు ఎందుకు చూపించడం లేదు, యూట్యూబ్ ఛానళ్లు ఎందుకు మాట్లాడడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. పెద్ద మీడియాలు అని చెప్పుకుంటున్న వాళ్ళు ఏం చేస్తున్నారు. కొన్ని యూట్యూబ్ ఛానల్ ఎవరైనా మాట్లాడితే భయపెట్టించి నోరు మూయించే ప్రయత్నం చేస్తున్నారని, దొంగే దొంగ అన్నట్లుగా తయారైందని ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ స్కూల్ స్థలంలో ప్రైవేట్ విగ్రహమా సురభి కాలనీలో వివాదం

-నిబంధనలు ఏంటి అనుమతి ఎవరిచ్చారు మారబోయిన రవి యాదవ్ ప్రశ్నల వర్షం




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 07 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సురభి కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ప్రభుత్వ స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగిస్తున్న తీరుపై మారబోయిన రవి యాదవ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పాపిరెడ్డి కాలనీని దివంగత పీజేఆర్ తన తండ్రి పేరుతో స్థాపించిన నాటి నుంచి ఎంతోమంది ప్రముఖ నాయకులు ఈ ప్రాంతానికి వచ్చారని, అయితే ఇప్పటివరకు ప్రభుత్వ స్థలాల్లో వ్యక్తిగతంగా ఎవరి విగ్రహాలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం సురభి కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం పూర్తిగా ప్రభుత్వ ఆస్తి అయినప్పటికీ, మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ తన భార్య విగ్రహాన్ని అక్కడ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని రవి యాదవ్ తెలిపారు. "ఉద్యమకారిణి కానప్పుడు, దేశం కోసం, రాష్ట్రం కోసం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధురాలు కానప్పుడు ప్రభుత్వ స్కూల్ స్థలంలో విగ్రహం ఎలా నిర్మిస్తారు? దీనికి ఏ ప్రాతిపదికన అనుమతి ఇచ్చారు?" అని ఆయన ప్రశ్నించారు. ప్రజా సేవకు గుర్తింపుగా విగ్రహాలు ఏర్పాటు చేయడానికి ఉన్న నిబంధనలు, ప్రభుత్వ అనుమతులు, అధికారిక నిర్ణయాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమి ప్రజల అవసరాల కోసమే ఉండాలని, వ్యక్తిగతంగా విగ్రహం పెట్టుకోవాలనుకుంటే ప్రైవేట్ స్థలంలో చట్టబద్ధమైన అనుమతులతో పెట్టుకోవాలని, ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకోవడం సరికాదని రవి యాదవ్ స్పష్టం చేశారు. ఈ విగ్రహ ఏర్పాటుకు ఎవరు అనుమతి ఇచ్చారు? ఏ నిబంధనల ప్రకారం ఇచ్చారు? దీనికి వెనుక ఎవరు మద్దతు ఇస్తున్నారో అధికారులు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. 24 గంటల్లోపు సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే విగ్రహ ఏర్పాటును నిలిపివేసి తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఈ అంశాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం దృష్టికి, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం తదుపరి చర్యలు చేపడతామని మారబోయిన రవి యాదవ్ హెచ్చరించారు.

# ఈవీఎం గోదామును పరిశీలించిన



**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్. లోకల్ గైడ్ 5అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి :** కామారెడ్డి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన ఈవీఎం గోదాము వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కామారెడ్డి జిల్లాలోని ఈవీఎం గోదామును నెలవారీ తనిఖీలో భాగంగా ఎన్నికల విభాగం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గోదాము వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోదాము వద్ద పోలీసు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన బందోబస్తు కొనసాగించాలని సూచించారు. గోదాము పరిసరాలను 24 గంటల పాటు సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# సేవ జ్యోతి యాత్రకు హాజరైన కంజర్ల కృష్ణమూర్తి

-మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితానికి ప్రతీకగా సేవా యాత్ర..వికసిత్ భారత్ పై చర్చ



**పటాన్ చేరు, అక్టోబర్ 07 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం, దేశ సేవ, సుపరిపాలనకు ప్రతీకగా బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలో నిర్వహించిన సేవ జ్యోతి యాత్రలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ కంజర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహకార సమాఖ్య స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం మోదీ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని వీక్షించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో నూతన సమృద్ధి, స్వావలంబన భారత నిర్మాణానికి ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు ప్రతి ఒక్కరిలో కొత్త స్ఫూర్తిని నింపిందని, దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సుపరిపాలన లక్ష్యంగా 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ దేశ్ పాండే, బీజేపీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాణిక్ రావు, రామ్మూర్తి, ప్రవీణ్, భాస్కర్, లక్ష్మణ్, నందా రెడ్డి, నరసింహ, శ్రీకాంత్, విశాల్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, మోదీ అభిమానులు పాల్గొన్నారు.

# 98 వ రోజు లయన్స్ క్లబ్ 'అన్నదానం'



**నారాయణపేట అక్టోబర్ 7:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేట్ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ము బుధవారం నాటికి 98 వ రోజు కు చేరుకుంది. లైన్స్ క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో కొనసాగింది . లయన్ హరినారాయన భాట్టడ్ స్వర్గీయ రాంజివన్,మాజీ కౌన్సిలర్ గోవింద్ పసారి తనసోదరుడు విశాల్ జ్ఞాపకార్థం అన్నదానం స్పాన్సర్ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక సెంటర్ చౌరస్తా లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిలవడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం..మూడు జోన్లలో 17 కూల్చివేతలు

-నిబంధనలు పాటించని భవనాలపై కొనసాగుతున్న తనిఖీలు, 16 అక్రమ నిర్మాణాల గుర్తింపు



**సైబరాబాద్, అక్టోబర్ 07 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు జోన్లలో అక్రమ నిర్మాణాలపై సీఎంసీ అధికారులు కొరడా ఝుళిపించారు. భవన నిర్మాణ నిబంధనలను ఉల్లంఘించి చేపట్టిన అనధికార నిర్మాణాలను గుర్తించి క్షేత్రస్థాయిలో తనిఖీలు, కూల్చివేత చర్యలను ముమ్మరం చేశారు. సోమవారం చేపట్టిన తనిఖీల్లో మొత్తం 16 అక్రమ నిర్మాణాలను గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 17 నిర్మాణాలను కూల్చివేశారు. అదేవిధంగా 3 నిర్మాణాలకు నోటీసులు జారీ చేయగా, మరో 3 అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారు. జోన్ ల వారీగా చూస్తే.. శేరిలింగంపల్లి జోన్ లో 5, కూకట్ పల్లి జోన్ లో 4, కుత్బుల్లాపూర్ జోన్ లో 8 కూల్చివేతలు చేపట్టారు. మూడు జోన్ లలో సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు, అమలు చర్యలను నిరంతరం కొనసాగిస్తున్నాయని అధికారులు తెలిపారు. గుర్తించిన ప్రతి కేసుపై నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని, నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల హక్కుల గొంతుకగా టీజేఎంయు

నేడు టీజేఎంయూ నియోజకవర్గ ప్రథమ మహాసభ
అశ్వరావుపేట కెమిలాయిడ్స్
గెస్ట్ హౌస్‌లో చారిత్రక సదస్సు
జర్నలిస్టుల సంక్షేమం, భద్రతపై గళమెత్తనున్న
తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్
ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ,
యూనియన్ రాష్ట్ర నాయకత్వం




**అశ్వారావుపేట : లోకల్ గైడ్ :** ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ, సమాజ హితం కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల హక్కుల సాధనకు తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయు) సమర శంఖం పూరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్‌లో గురువారం అక్టోబర్ 8 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రథమ మహాసభ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగనుంది. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న విలేకరుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణే ప్రధాన అజెండాగా సాగనున్న ఈ మహాసభలు నియోజకవర్గ పాత్రికేయ చరిత్రలో సరికొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయి. సవాళ్ల సుడిగుండంలో కలం యోధులు ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ, పాలకులను ప్రశ్నించే జర్నలిజం నేడు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అవినీతి, అక్రమాలను నిగ్గదీస్తున్నారన్న కక్షతో విలేకరులపై అక్రమ పోలీసు కేసులు బనాయించడం, వేధింపులకు గురిచేయడం నిత్యకృత్యమైంది. జాతీయ స్థాయిలో కలం వీరులపై భౌతిక దాడులు, కిరాయి ముఠాలతో హత్యలు చేయిస్తున్న దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు పాలకులు జర్నలిస్టుల కనీస సంక్షేమాన్ని గాలికి వదిలేశారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు సైతం అక్రిడేషన్ కార్డులు ఇవ్వకపోవడం, చిన్న-పెద్ద మీడియా సంస్థలనే వివక్షతో అవమానాలకు గురిచేయడం పరిపాటిగా మారింది. దశాబ్దాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకుంటున్న సంఘాలు సైతం క్షేత్రస్థాయి విలేకరుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవడంతో జర్నలిస్టులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు. ఈ గడ్డు పరిస్థితుల్లో విలేకరుల పక్షాన నిలబడి, వారి గొంతుకగా పోరాడేందుకు ఒక బలమైన శక్తిగా 'తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్' ఆవిర్భవించింది.

**హాజరుకానున్న ప్రజాప్రతినిధులు, రాష్ట్ర నాయకత్వం**

నేడు జరగనున్న ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ జూపల్లి శశికళ రమేష్, అశ్వారావుపేట సీఐ పింగళి నాగరాజు రెడ్డి, యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇనపనూరి ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ యాదవ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సామల ప్రవీణ్ కుమార్, జి. ఉదయరాఘవేంద్రలు ముఖ్య వక్తలుగా పాల్గొని జర్నలిస్టులకు దిశానిర్దేశం చేయనున్నారు. నియోజకవర్గ పరిధిలోని మండలాల నుంచి ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ మహాసభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సదస్సు స్థానిక జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి ఐక్యతకు బలమైన వేదికగా నిలవనుంది.

# వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

-పెద్దపల్లిలో ఘనంగా సేవా సంకల్ప జ్యోతి యాత్ర..
భారీ బైక్ ర్యాలీ



**పెద్దపల్లి , అక్టోబర్ 07:(లోకల్ గైడ్ ):** ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ, సుపరిపాలన ప్రస్థానాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లిలో భాగంగా పెద్దపల్లి పట్టణంలో 'సేవా జ్యోతి యాత్ర--భారీ బైక్ ర్యాలీ'ని ఘనంగా నిర్వహించారు. బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో ప్రధాని నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్'పై చేసిన ప్రసంగాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎల్ఈడీ స్క్రీన్‌పై వీక్షించారు. అనంతరం సేవా సంకల్ప్ అభియాన్ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో భారీ బైక్ ర్యాలీని ప్రారంభించారు. సిరి ఫంక్షన్ హాల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా పెద్దపల్లి బస్టాండ్ వరకు ఉత్సాహంగా కొనసాగింది. పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు బైక్‌లపై పాల్గొని జాతీయ జెండాలు, పార్టీ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా మూగ జయశ్రీ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ప్రజల సంక్షేమం, సుపరిపాలన, దేశ అభివృద్ధి కోసం ప్రధాని చేస్తున్న కృషిని ప్రజలకు వివరించడమే సేవా సంకల్ప్ అభియాన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే 'వికసిత్ భారత్' లక్ష్యమని, ఈ మహా సంకల్పంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, యాత్రలు ప్రజల్లో దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, గ్రీన్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇవ్వడం, ఆత్మనిర్భర్ భారత్ దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ నేతలు పేర్కొన్నారు. రక్షణ రంగం నుంచి నిత్యావసర వస్తువుల వరకు దేశీయ తయారీని పెంచడంతో పాటు, వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధి సాధించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లేందుకే సేవా సంకల్ప జ్యోతి యాత్ర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, దొంగ ఓట్లకు చెక్ పెట్టేందుకే సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ చేపట్టామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. నిజమైన ఓటర్లకు ఎలాంటి నష్టం జరగదని, సర్ పై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో పారదర్శకత కోసం చేపడుతున్న ఈ ప్రక్రియపై ప్రజలు అపోహలకు గురికావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి నాగపూర్ రాజమౌళి గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుగ్యాల ప్రదీప్ కుమార్, గొట్టిముక్కల సురేష్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సేవా సంకల్ప్ అభియాన్‌ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు.

# నల్గొండలో ఘనంగా వికసిత్ భారత్ సంకల్ప సభ మరియు సేవా జ్యోతి యాత్ర

2001 లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి
నేటికీ 25 సంవత్సరాలుగా విశ్రాంతంగా
ప్రజాసేవలో ఉన్నారు.
గుజరాత్ ను అభివృద్ధి మోడల్గా నిలిపి ప్రధానమంత్రిగా
భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా మోదీ
గెలిపారు.
బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, బీజేపీ నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణ గడియారం సెంటర్ లో వికసిత్ భారత్ సంకల్ప సభ మరియు సేవా జ్యోతి యాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి అధ్యక్షతనబి జరిగింది. ముఖ్య అతిథిగా బీజేపీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి విచ్చేసి ప్రసంగించారు.ఉదయం 8 గంటలకు జిల్లా కార్యాలయంలో అల్పాహారంతో ప్రారంభమైన కార్యక్రమం, 9 గంటలకు గడియారం సెంటర్ లో సాంస్కృతిక కార్యక్రమాలతో కొనసాగింది. ఉదయం 10 గంటలకు ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియం నుండి ప్రధాని మోదీ చేసిన వర్చువల్ ప్రసంగాన్ని నల్గొండలోని బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద తెరపై తిలకించారు. అనంతరం గడియారం సెంటర్ నుండి ఎన్.జి. కాలేజ్ వరకు బిసేవా జ్యోతి కాగడాల ర్యాలీ భారీగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ "నరేంద్ర మోదీ 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, నేటికి 25 సంవత్సరాలుగా అవిశ్రాంతంగా ప్రజా సేవలో ఉన్నారు.గుజరాత్ ను అభివృద్ధి మోడల్ గా నిలిపి, ప్రధానమంత్రిగా భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపారు" అని కొనియాడారు. మోదీ 25 ఏళ్ల పాలనలో ప్రధాన సంక్షేమ పథకాలు, జన్ ధన్ యోజన, ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, స్వచ్ఛ భారత్, ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ నిధి, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి చారిత్రాత్మక పథకాలు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, మహిళలు, యువత, నరేంద్ర మోదీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు....

విద్యార్థులు పండుగలను పరీక్షలను ఒకే విధంగా చూడాలి.
ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి.





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్07(లోకల్ గైడ్ న్యూస్) :** విద్యార్థులకు సంస్కృతిక సాంప్రదాయాలను చెప్పడమే ప్రధాన ఉద్దేశం, హనుమకొండ, ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు విద్యాసంస్థల చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి హాజరై వేడుకలను ప్రారంభించారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలను తెలియచేసేందుకే కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు పండుగలను పరీక్షలను సమానంగా చూస్తూ ఒత్తిడి లేని విద్యను అభ్యసించాలని సూచించారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పూలనే దేవతగా భావించి కొలిచే అతి గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అల్ ఫోర్స్ విద్యా సంస్థల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

-- తోటపల్లి రమణ, అందుర్తి వెంకట్రావు




**చర్ల, లోకల్ గైడ్ న్యూస్ :** నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు తోటపల్లి రమణ, ఉపాధ్యక్షులు అందుర్తి వెంకట్రావు కోరారు. సంప్రదాయ కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న నాయి బ్రాహ్మణులు ప్రస్తుతం అనేక ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి సంబంధించిన ప్రభుత్వ పథకాలు, చట్టాలు, జీవోలను సమర్థవంతంగా అమలు చేయాలని వారు కోరారు. అర్హులైన వారికి సబ్సిడీ రుణాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు కులవృత్తిని కొనసాగిస్తున్న వారికి ఆధునిక పరికరాలు, వృత్తి అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాలు అమల్లో ఉన్నప్పటికీ వాటి ప్రయోజనాలు అర్హులైన నాయి బ్రాహ్మణ కుటుంబాలకు పూర్తిస్థాయిలో అందడం లేదని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నాయి బ్రాహ్మణుల సంక్షేమం, కులవృత్తి పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తోటపల్లి రమణ, అందుర్తి వెంకట్రావు ప్రభుత్వాన్ని కోరారు.

## జిల్లా వైద్యాధికారిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, అక్టోబర్ 07:** జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్య సేవలు, ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలు, ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, ప్రజారోగ్య సమస్యలపై ఇరువురు చర్చించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత మెరుగుపరచడంతో పాటు, ప్రజలకు అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, ప్రజారోగ్యానికి సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో వైద్య రంగానికి సంబంధించిన అంశాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమన్వయంతో పనిచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## సీఎంసీ పరిధిలో అనధికార నిర్మాణాలపై ఉక్కుపాదం..17 కూల్చివేతలు

-మూడు జోన్ లలో ముమ్మర తనిఖీలు..

నిబంధనల అమలుకు సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్



**సైబరాబాద్, అక్టోబర్ 07 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోని మూడు జోన్ లలో అనధికార నిర్మాణాలపై సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను ముమ్మరం చేశాయి. బుధవారం చేపట్టిన చర్యలలో 16 అనధికార నిర్మాణాలను గుర్తించగా, 17 కూల్చివేతలు చేపట్టారు. అదేవిధంగా 2 నోటీసులు జారీ చేశారు. జోన్ ల వారీగా కూల్చివేతల వివరాలు: శేరిలింగంపల్లి జోన్-6 కూకట్‌పల్లి జోన్-4 కుత్బుల్లాపూర్ జోన్-7 మూడు జోన్ లలో సీఎంసీ బృందాలు నిర్మాణ నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం చర్యలు చేపడుతున్నాయి. గుర్తించిన ప్రతి కేసును నిర్దేశిత విధానం ప్రకారం పరిశీలించి తదుపరి చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. అనధికార నిర్మాణాలను నియంత్రించేందుకు క్షేత్రస్థాయి తనిఖీలు, ఫాలోఅప్ చర్యలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## మాచారెడ్డి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో సైబర్ నేరాలపై అవగాహన



**లోకల్ గైడ్ 5అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి :** సైబర్ నేరాలు ఆూ లు ఎవరికీ చెప్పవద్దని ఎవరు అడగరని జాగ్రత్తగా ఉండాలని కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ గారి ఆదేశానుసారం మాచారెడ్డి సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ.విజయ్ సార్ ఆధ్వర్యంలోలి పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 మాదక ద్రవ్యాల నిర్మూలన టోల్ ఫ్రీ నం.1908 ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని అత్యవసర సమయంలో డైల్ 112 కాల్ చేయాలని మహిళలకు రక్షణగా షి టీమ్ ఉంది షి టీమ్ నం:8712686094 అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం హెల్మెట్ ధరించాలని దొంగ తనాలపై జరుగకుండా తగు జాగ్రతలు తీసుకువాలని గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యక్రమం చేయనైనది పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్స్.రామంచ తిరుపతి.ఖ.శేషరావు కానిస్టేబుల్.సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీ.రాజు గారు మాచారెడ్డి హెడ్ కానిస్టేబుల్ శ్రీ.తిరుమలయ్య ఎ+. భాస్కర్ గారు కామారెడ్డి షి టీమ్ ఫౌజ.ప్రవీణ షి టీమ్ గురించి వివరించారు. మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బ్యాంక్ కస్టమర్స్ పాల్గొన్నారు

## ఈ నెలలోనే జిల్లా కోర్టు భవన నిర్మాణానికి స్థల సేకరణ



పోర్ట్ ఫోలియో జడ్జి అనీల్

**నారాయణపేట అక్టోబర్ 7:** నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు భవన నిర్మాణానికి 15 ఎకరాల స్థల సేకరణ ఈ నెలలోనే చేపట్టడం జరుగుతుందనీ నారాయణపేట,వనపర్తి పోర్ట్ ఫోలియో జడ్జి అనీల్ తెలిపారు.బుధవారం నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఉపాధ్యక్షుడు నంద నామాజీ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,మక్తల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తిమ్మాన్న న్యాయవాదులు హైద్రాబాద్ లో పోర్ట్ ఫోలియో జడ్జి అనీల్ నీ కలిసి త్వరగా స్థల సేకరణ చేసి నిర్మాణం ప్రారంభించాలని కోరారు.అందుకు జడ్జి అనీల్ స్పందిస్తూ త్వరగానే స్థల సేకరణ చేపట్టనున్నట్లు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సలీం,భీమ్రెడ్డి,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లా బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా డాక్టర్ జమీర్ పాషా



**నారాయణపేట అక్టోబర్ 7:** నారాయణపేట జిల్లా బిజెపి మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా డాక్టర్ జమీర్ పాషా నియమితులయ్యారు.పార్లమెంట్ సభ్యురాలు డి కే.అరుణ నివాసంలో జమీర్ పాషా కు సన్మానించారు. జమీర్ పాషా మాట్లాడుతూ నామీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు .తనకు పదవి లభించడానికి సహకరించిన ఎంపి డీకే అరుణమ్మ, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగు రావు నామాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ పాండు రెడ్డి రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు జగన్మోహన్ సింగ్ జి మాజీ జిల్లా అధ్యక్షులు పడకుల శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మహబూబలి పట్టణ అధ్యక్షులు పోశాల్ వినోద్ మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత సత్య యాదవ్ వైస్ చైర్ పర్సన్ జి ఆర్ మంజుల ఓ బి సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు రామయ్య గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు కొండయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ కౌన్సిలర్ మేరిశెట్టి నాగేశ్వరరావు మృతి

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సంతాపం.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొరిశెట్టి నాగేశ్వరరావు ఆకస్మిక మరణం పట్ల నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తమ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తనను ఈ మధ్యనే తమ నివాసం వద్ద కలిసి, ప్రజా సమస్యలపై మాట్లాడారని, తన ఆరోగ్యం గురించి వాకబు చేయగా, ఆరోగ్యం గానే ఉన్నట్టు తెలిపారని కానీ ఇంతలోనే మనల్ని వదిలి వెళ్ళిపోవటం తనను తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సౌమ్యుడు, వివాద రహితుడు, నిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి సిన్సియర్ గా పనిచేసే వ్యక్తి మొరిశెట్టి నాగేశ్వరావు ఆని అన్నారు. వారు అంతకుముందువేరే పార్టీలో ఉన్న,తనతో ఆత్మీయంగా ఉండేవారని ,బిఆర్ఎస్ పార్టీలో చేరి కార్పొరేటర్ గాపోటీ చేసి ఓడిపోయినప్పటికీ, అధైర్య పడకుండా తన అనారోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రజల మధ్య వారి సమస్యల పరిష్కారం కొరకు ఆఖరి వరకు పనిచేశారన్నారు.వారు తను నమ్ముకున్న ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి,సంక్షేమ, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారని, వారి మరణం, నగర బి ఆర్ ఎస్ పార్టీ కి తీరని లోటని ,వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేసారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,వారి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని ధైర్యవచనాలు చెప్పారు.

## పత్తి కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..



**లోకల్ గైడ్ 5అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి :** కామారెడ్డి: పత్తి కొనుగోళ్లను సజావుగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పత్తి కొనుగోళ్లపై జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించి, కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలు, కొనుగోలు ప్రక్రియ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత సీజన్‌లో పత్తికి క్వింటాల్‌కు రూ.8,667 కనీస మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పత్తిలో తేమ శాతం, నాణ్యత, రకాన్ని బట్టి ధరలో మార్పులు ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులు పత్తిని ఇంటి వద్దనే బాగా ఆరబెట్టి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులకు పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తితే వ్యవసాయ మార్కెటింగ్ శాఖ టోల్‌ఫ్రీ నంబర్ 1800-599-5779ను సంప్రదించి సలహాలు, సూచనలు పొందవచ్చని తెలిపారు. అలాగే జజ× వాట్సాప్ చాట్‌బాట్ నంబర్ 88972-81111 ద్వారా సీసీఐ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన సేవలు, సమాచారాన్ని పొందవచ్చని చెప్పారు. గత సంవత్సరం మాదిరిగానే కపాస్ కిసాన్ యాప్ ద్వారా జిల్లాలోని మద్నూర్‌లో ఉన్న 7 జిన్నింగ్ మిల్లులు, గాంధారిలోని 1 జిన్నింగ్ మిల్లులో పత్తిని విక్రయించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకుని 67 రైతు వేదికల్లో 67 తేమ కొలిచే పరికరాలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకురావడానికి ముందే రైతు వేదికల వద్ద తేమ శాతాన్ని పరీక్షించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. పత్తి కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ అధికారి విజయభారతి, అటవీ శాఖ అధికారులు సంధాన, విజయ్, మద్నూర్, గాంధారి మార్కెట్ కమిటీ కార్యదర్శులు, డీఎస్పీ, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు, ఎఫ్‌పీవోల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు పది వేల జరిమానా.

చౌదరిగూడెం మండలానికి చెందిన షేక్ అజ్మీర్ ను నిందితుడిగా కోర్టు వెల్లడి..

షాద్‌నగర్ ప్రత్యేక పోక్సో కోర్టు సంచలన తీర్పు...

షాద్ నగర్ న్యాయమూర్తి ఎస్. స్వాతిరెడ్డి తీర్పు వెల్లడి




**లోకల్ గైడ్ న్యూస్ 07 జిల్లేడు చౌదరి గూడెం..:** రంగారెడి జిల్లా చౌదరిగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలో పోక్సో కేసు నిందితుడికి షాద్‌నగర్‌లోని ప్రత్యేక పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించినది నిందితుడిని మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌదరిగూడెం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 121/2021గా కేసు నమోదైంది. ఈ కేసు ప్రత్యేక సెషన్స్ కేసు నంబర్ 55/2022గా విచారణకు వచ్చింది. భారతీయ శిక్షాస్మృతిలోని 354-డి, 323, 506 సెక్షన్లతో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 11 రెడ్‌విత్ 12 కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో చౌదరిగూడెం మండలానికి చెందిన షేక్ అజ్మీర్ (42)ను నిందితుడిగా పోలీసులు పేర్కొన్నారు. కేసును విచారించిన షాద్‌నగర్‌లోని అత్యాచారం, పోక్సో కేసుల విచారణ, పరిష్కారానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన న్యాయస్థానం న్యాయమూర్తి ఎస్. స్వాతిరెడ్డి బుధవారం తీర్పు వెలువరించారు. నిందితుడిని ఐపీసీ సెక్షన్ 506, పోక్సో చట్టంలోని సెక్షన్ 11 రెడ్‌విత్ 12 కింద దోషిగా నిర్ధారించిన కోర్టు.. ఒక్కో సెక్షన్‌కు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల చొప్పున జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా నెల రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొంది. ఈ కేసులో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానా వాదనలు వినిపించారు. దర్యాప్తు అధికారిగా చౌదరిగూడెం ఎస్ఐ కె. వెంకటేశ్వర్లు వ్యవహరించారు. షాద్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. శ్రీనివాస్ పర్యవేక్షణలో కేసు దర్యాప్తు జరిగింది. ప్రస్తుతం చౌదరిగూడెం ఎస్ఐగా బి. వెంకటేష్ విధులు నిర్వహిస్తున్నారు. కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ పి శ్రీశైలం, సమన్స్ విభాగం సిబ్బంది శ్రీ నికేతన్, లైజన్ ఆఫీసర్ సక్రియా నాయక్ మహిళా కానిస్టేబుల్ కే జ్యోతి తదితరులు ఈ కేసు సహకరించారు.

## ఖానాపూర్‌లో డిప్యూటీ కమిషనర్ పర్యటన..

ప్రజల మౌలిక వసతుల సమస్యలపై సమీక్ష

అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా అవసరమైన చర్యలు.

నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి






**గండిపేట, అక్టోబర్ 07 (లోకల్ గైడ్):** నార్సింగి సర్కిల్--గండిపేట డివిజన్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో బుధవారం "వన్ డే--వన్ వార్డ్" కార్యక్రమంలో భాగంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, మంచినీరు, డ్రైనేజీ, దోమల నివారణ, రహదారుల సమస్యలపై స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు.ఖానాపూర్‌లో ఫిరంగినాల పూర్తిగా చెత్త పేరుకుపోవడంతో వెంటనే శుభ్రం చేసి పరిశుభ్రంగా ఉంచాలని స్థానికులు కోరారు. అలాగే భూగర్భ మురుగు కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో సుమారు 1.5 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు.స్థానిక ప్రజలతో డిప్యూటీ కమిషనర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, సాంకేతికంగా సాధ్యమైన మేరకు, అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గుర్తించిన సమస్యాత్మక ప్రాంతాలను సంబంధిత ఇంజినీరింగ్, శానిటేషన్, ఇతర ఫీల్డ్ సిబ్బంది వెంటనే పరిశీలించి, అవసరాలను అంచనా వేసి తదుపరి చర్యలు చేపట్టాలని డిప్యూటీ కమిషనర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నె గండయ్య ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామేశ్వరం నరసింహ, మాజీ కౌన్సిలర్ గున్నల అమరేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ తోలుకోటె కృష్ణ, గండిపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె నరేందర్ ముదిరాజ్, పసుల ఉపేందర్ ముదిరాజ్, ఏఈ సంతోష్, బిల్ కలెక్టర్ రవీందర్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ ప్రభాకర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం, వర్క్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గాదెపాడులో పింఛన్లపై అధికారుల ఫోకస్

డీపీఓ--ఎంపీఓ క్షేత్రస్థాయి పరిశీలన.. సర్పంచ్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో సంక్షేమ వేడుకలు






**కారేపల్లి, అక్టోబర్ 7 (లోకల్ గైడ్ న్యూస్):** గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలో చేయూత పథకం కింద అందుతున్న వితంతు, వికలాంగుల పింఛన్లపై ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్, సింగరేణి మండల ఎంపీడీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. పింఛన్ లబ్ధిదారుల వివరాలు, అర్హతలను పరిశీలించి సంబంధిత అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గాదెపాడు-2 అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవ కార్యక్రమంతో పాటు గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలను సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో డీపీఓ వినోద్ కుమార్, ఎంపీడీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, అంగన్వాడీ సీడీపీఓ, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీపీఓ వినోద్ కుమార్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భధారణ సమయంలో తీసుకునే ఆహారం తల్లి ఆరోగ్యంతో పాటు శిశువు ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని తెలిపారు. చిన్నారులకు సమతుల్యమైన పోషకాహారం అందిస్తూ వారి ఆరోగ్యం, ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల్లో విద్యపై ఆసక్తిని పెంపొందించేందుకు అక్షరాభ్యాస కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన పింఛన్ లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అంగన్వాడీ కేంద్రాల సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, చిన్నారులు, గ్రామ ప్రజలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పరిశుభ్రత త్రాగునీటిపై అవగాహన కల్పించాలి

రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేకానంద




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడంతో పాటు నీటి వనరుల పరిరక్షణ,పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.భీమారం మండలం దాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బాలవికాస నీటి శుద్ధికరణ పథకాన్ని అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు బాలవికాస నీటి శుద్ధికరణ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.3లక్షల 25వేల రూపాయలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.5రూపాయలకు 20లీటర్ల శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.నీటిని పొదుపుగా వినియోగించడం,త్రాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడం,నీటి కాలుష్యాన్ని నివారించడం వంటి అంశాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.గ్రామాలలోని నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తు ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గృహజ్యోతి పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులకు 200యూనిట్ల ఉచిత విద్యుత్,రేషన్ కార్డుదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10లక్షల రూపాయల విలువ గల కార్పొరేట్ స్థాయి వైద్యం,వ్యయపరిమితి దాటిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం,విద్యారంగ అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో సుమారు10వేల మంది ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని సోమనపల్లిలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.బతుకమ్మ కొరకు హైమాస్ లైట్లు,బోర్లు ఏర్పాటు చేసి నీటిని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.చెన్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అదనపు గదులు,మరుగుదొడ్లు,స్నానపు గదులను గిరిజన సంక్షేమ అధికారి సురేష్,మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,చైర్మన్ పెద్దింటి పద్మ,మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ ప్రసాద్,అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 38లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో అదనపు తరగతి గదుల మిగిలిన నిర్మాణ పనులు,35లక్షల సి.ఎస్.ఆర్. నిధులతో అదనపు గదులు,ప్రధాన,సాధారణ మరమ్మత్తులు,మరుగుదొడ్లు,స్నానపు గదుల పనులు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు.విద్యా రంగాన్ని బలోపేతం చేస్తు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు10వేల మంది ఉపాధ్యాయులను నియమించి ప్రభుత్వ విద్యా సంస్థలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు 2జతల ఏకరూప దుస్తులు,మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన ఆహారం,శుద్ధమైన త్రాగునీరు,నోట్ పుస్తకాలు,పాఠ్యపుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని,క్రమశిక్షణ,ఏకాగ్రతతో చదివి వార్షిక పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని కోరారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## అత్యంత పారదర్శకంగా అంగన్వాడీ టీచర్ నియామక ఇంటర్వ్యూలు: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 7 :** గాదిగూడ మండలంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్ల నియామక ఇంటర్వ్యూ ప్రక్రియను పూర్తిగా పారదర్శకమైన విధానంలో విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో మంద మకరందుతో కలిసి ఆయన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో మహిళా శిశు సంక్షేమాన్ని బలోపేతం చేయడంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి అభ్యర్థికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ అంగన్వాడీ టీచర్ నియామక ప్రక్రియను పకడ్బందీగా చేపట్టామన్నారు. ఈ నియామకానికి సంబంధించి మొత్తం 283 దరఖాస్తులు రాగా, అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి 47 మందిని అర్హులుగా, మిగతా 236 దరఖాస్తులు అనర్హతగా గుర్తించారని తెలిపారు. అర్హత సాధించిన 47 మందిలో 46 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, కేవలం ఒక్కరు మాత్రమే గైర్హాజరయ్యారని వివరించారు. ఎంపిక ప్రక్రియలో పూర్తిగా మెరిట్, నిబంధనలకే పెద్దపీట వేసినట్లు ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సాధన, గిరిజన సంక్షేమ శాఖ డి.డి. అశోక్, ఇతర సంబంధిత శాఖల అధికారులు, అభ్యర్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉద్యోగికి ఘన సన్మానం ..





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న స్వప్న ఎఎస్ఐ గా పదోన్నతి పొంది తాండూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా టౌన్ పోలీస్ స్టేషన్ లో సిఐ కె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ఆమెను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె సేవలు కొనియాడుతు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఘనంగా వీడ్కోలు పలికారు. సిబ్బంది అందరు ఆమెతో కలిసి పనిచేసిన తమ ఉద్యోగ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగులు, పింఛనుదారుల ఆరోగ్యానికి ప్రజా ప్రభుత్వ భరోసా

-919 ఆసుపత్రులలో నగదురహిత వైద్యం

-పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నేడే ఓటరుగా నమోదు చేసుకోండి..మిరియాల ప్రీతమ్ పిలుపు







**శేరిలింగంపల్లి, అక్టోబర్ 07 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** ఉద్యోగులు, పింఛనుదారుల ఆరోగ్యానికి ప్రజా ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. 919 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో నగదురహిత వైద్యం అందిస్తోంది. ఎన్ఐహెచ్ఎస్ ద్వారా 15,395 చికిత్సలకు రూ.104.63 కోట్ల అనుమతులు మంజూరు చేసింది. నెలకు రూ.88 కోట్ల నిధులతో ఉద్యోగుల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. 30 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుపై పిలుపునిచ్చారు. పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ నేడే ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ నమోదు ప్రక్రియకు చివరి తేదీ 2026 నవంబర్ 6, అని తెలిపారు. ఓటరు నమోదు కోసం ప్ట్రజూం://ఛివశేంవతీఎం2.వశ్రీఖఅస్త్రుఋ.స్త్రశీజ.అఅ/ఎమ్మెల్సీ/ ఫోరం18 వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, లేదా ఇచ్చిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి అప్లై చేయవచ్చని మిరియాల ప్రీతమ్ సూచించారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మియాపూర్ హెచ్డిఎఫ్సి బ్యాంక్ వద్ద డ్యామేజ్ రోడ్డుకు మరమ్మతులు..రెడీ మిక్స్ కాంక్రీట్ తో పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు

-ప్రయాణికుల భద్రత కోసం సొంతంగా రంగంలోకి దిగిన మియాపూర్ ట్రాఫిక్ పోలీస్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 07 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** మియాపూర్ హెచ్డిఎఫ్సి బ్యాంక్ సమీపంలో డ్యామేజ్ అయిన రోడ్డును మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు రెడీ మిక్స్ కాంక్రీట్ తో సరిచేశారు. గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందికరంగా మారిన ఆ ప్రాంతంలో తరచూ ట్రాఫిక్ జామ్ తో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ పోలీసులు స్వయంగా చొరవ తీసుకున్నారు. ఉన్నతాధికారుల అనుమతితో రెడీ మిక్స్ కాంక్రీట్ ను తెప్పించి గుంతలను పూడ్చి రోడ్డును చదును చేశారు. వాహనదారుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా ఈ మరమ్మతులు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డు బాగు చేయడంతో వాహనదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రత కోసం ఇలా ముందుకు రావడం అభినందనీయమని పలువురు ప్రశంసిస్తున్నారు.

## మహిళా మోర్చా పాలసీ రీసెర్చ్ కో కన్వీనర్ గా సంగీత...



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన నల్లుల సంగీతకు బీజేపీ అధిష్టానం మహిళా మోర్చాలో కీలక బాధ్యత అప్పగించారు. ఆమెను మంచిర్యాల జిల్లా బీజేపీ మహిళా మోర్చా పాలసీ రీసెర్చ్ కో కన్వీనర్ గా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సంగీత పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తనవంతు శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలి

జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్ యోగితా రాణా అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ లతో కలిసి ఎఈఆర్ఓ లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ఎస్ఐఆర్ 2026లో భాగంగా జిల్లాలో మ్యాపింగ్ కాని, అనమోలీస్ ఓటర్ల సంబంధిత నోటీసులను పూర్తిగా పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 3ఈఆర్ఓ లు, 18ఎఈఆర్ఓ లు, అదనంగా కేటాయించబడిన18ఎఈఆర్ఓలు ఎస్ఐఆర్ సంబంధిత క్లెయిమ్స్, అబ్జెక్షన్ ప్రక్రియపై పని చేస్తున్నారని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు18సంవత్సరాలు నిండి ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని, నోటీసులు జారీ అయిన ప్రతి ఒక్కరు సంబంధిత డాక్యుమెంట్లను సమర్పించేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం జారీ చేయబడిన11డాక్యుమెంట్లలో నుండి మాత్రమే సంబంధిత ఓటర్లు డాక్యుమెంట్లు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత సమయంలోగా క్లెయిమ్స్, అబ్జెక్షన్ ప్రక్రియను పూర్తి చేయాలని, అవసరం మేరకు కుల ధ్రువీకరణ పత్రాలు నిబంధనలు మేరకు అందజేసినట్లు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఫారం 7ద్వారా అందిన దరఖాస్తులను మరణ ధ్రువీకరణ పత్రం పరిశీలన, సంబంధిత కుటుంబ సభ్యుల ఆమోదం ద్వారా తీసి వేయాలని, అర్హత కలిగిన ఏ ఒక్కరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లకు అవసరమైన సమాచారాన్ని బూత్ స్థాయి అధికారుల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముందుగా జైపూర్ మండలం ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 111,112 పోలింగ్ కేంద్రాలను సందర్శించి సంబంధిత బూత్ స్థాయి అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.

## పీవీఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ వే, రోడ్లపై ప్రమాదకరంగా బైక్ స్టంట్లు చేస్తూ, ఇతరులను భయబ్రాంతులకు గురిచేస్తున్న యుకుల అరెస్ట్, రిమాండ్.





**రాజేంద్రనగర్,'( లోకల్ గైడ్ ):** పీవీఎన్ఆర్ఎక్స్ ప్రెస్ వే, నడి రోడ్డుపై అతి ప్రమాదకరంగా బైక్ స్టంట్ లు చేస్తూ ఇతరులను భయభ్రాంతులకు గురి చేసిన ముగ్గురు యువకులను అత్తాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. రోడ్లపై మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ, సోషల్ మీడియా వేదికగా వికృత చేష్టలతో రచ్చ చేస్తున్న ఆకతాయి యువకులపై 1072/2026, సెక్షన్లు 281, 125, 3(5) బిఎన్ఎస్ (బి ఎన్ ఎస్ ) సెక్షన్ 180 .181.184.189.192 మోటారు వాహనాల చట్టం కింద కేసు నమోదు చేసినట్లు అత్తాపూర్ ఇన్స్పెక్టర్ సీతయ్య వెల్లడించారు. ఈ నెల 6వ తేదీన రాత్రి సమయంలో కాచిగూడ నెహ్రూ నగర్ కు చెందిన మహమ్మద్ ముర్తుజా కుమారుడు మహమ్మద్ మోహినుద్దీన్ అలియాస్ మోహిన్ ( వయసు 24), వృత్తిరీత్యా ఆటో డ్రైవర్, యాకుత్పురా నెహ్రూ నగర్ కి చెందిన మహమ్మద్ ఉస్మాన్ కుమారుడు మహమ్మద్ రిజ్వాన్ ( వయసు 21) వృత్తిరీత్యా ప్రైవేట్ ఉద్యోగి, కాచిగూడ సిబిబి క్వార్టర్స్ లో నివాసముండే తోల భాష కుమారుడు తోహిద్ ( వయసు 19), వృత్తిరీత్యా ప్రైవేట్ ఉద్యోగి. వీరు రాత్రి, పగలు అనే తేడా లేకుండా సరైన నెంబర్ ప్లేట్ లేకుండా ఉండే బైక్ లపై వెళుతూ స్టెంట్లు చేస్తూ ఇతర వాహనదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అదే సమయంలో పెట్రోలింగ్ విధుల్లో ఉన్న అత్తాపూర్ పోలీసులు వారిని వెంబడించి పట్టుకొన్నారు. పివిఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నంబర్ 257 (ఫ్లిప్కార్ట్ గోడౌన్ వద్ద నంబర్ ప్లేట్లు లేని మూడు హోండా డియో (ఒశీఅఝ ఱఅఱశీ) బైక్లపై (ఒకటి వైట్ అండ్ బ్లూ, రెండు గ్రే రంగు) తీవ్ర గందరగోళం సృష్టిస్తూ, విపరీతమైన వేగంతో వాహనాలు నడుపుతూ, ప్రాణాంతక స్టంట్లు చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఈ వికృత దృశ్యాలను ఇన్స్టాగ్రామ్లో కూడా పోస్ట్ చేశారు. ఈ కేసు నమోదు ఈ ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. వీరి వద్ద నుంచి ఆ మూడు బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. యడం జరిగింది.

తల్లిదండ్రులకు సూచనలు :

మైనర్లు మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దు.

మీ పిల్లలు సోషల్ మీడియా పిచ్చి, రీల్స్ వ్యామోహంతో లేదా వ్యూస్/లైక్స్ కోసం ఇటువంటి ప్రమాదకరమైన స్టంట్లు చేయకుండా వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గమనించండి.

లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారణమైతే, కేవలం పిల్లలపైనే కాకుండా తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం.

ఇటువంటి వికృత స్టంట్ల వల్ల యువత తమ ప్రాణాలను ప్రమాదంలో పడేసుకోవడమే కాకుండా, రోడ్డుపై ప్రయాణించే ఇతర అమాయక ప్రజల ప్రాణాలకు కూడా హాని కలిగిస్తున్నారు.

పోలీస్ శాఖ కఠిన హెచ్చరిక

పబ్లిక్ రోడ్లు, ఫ్లైఓవర్లపై (అత్తాపూర్, పి.వి.ఎన్.ఆర్ ఎక్స్ప్రెస్ వే సరౌండింగ్స్) రాంగ్ రూట్, నంబర్ ప్లేట్ లేకుండా తిరగడం, స్పీడ్ రేసింగ్ లేదా స్టంట్లు చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరం.

నంబర్ ప్లేట్లు తొలగించి వాహనాలు నడిపే వారిపై మరియు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై మోటారు వాహనాల చట్టం, బిఎన్ఎస్ సెక్షన్ల కింద నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయబడతాయి.

ప్రజల భద్రతకు భంగం కలిగించే ఎవరినీ విడిచిపెట్టబోమని, సీసీటీవీలు మరియు సోషల్ మీడియా నిఘా ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య,పౌష్టికాహారం అందించాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు రావు, మండల విద్యాధికారి, గ్రామ సర్పంచ్ ఫయాజ్ లతో కలిసి సందర్శించి పాఠశాలలోని తరగతి గదులు, రిజిస్టర్లను తనిఖీ చేసి పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేసే పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని, ప్రతి విద్యార్థి విద్యా పురోగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన అందిస్తు విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పర్యవేక్షించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం సకాలంలో అందేలా సంబంధిత అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో ప్రచారం

బహుజన వర్కర్స్ యూనియన్ కత్తెర గుర్తుకు ఓటు.

టీఆర్పీ నియోజక వర్గం అద్యక్షులు ఎమ్మె సంతోష్.





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ( లోకల్ గైడ్ ) :** తెలంగాణ ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా షాద్ నగర్ నియోజక వర్గం అద్యక్షులు ఎమ్మె సంతోష్ ఆర్టీసీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు బహుజన వర్కర్స్ యూనియన్ కత్తెర గుర్తుకు ఓటు వేయమని షాద్నగర్ బస్ స్టేషన్ లో టీఆర్పీ జెండా ఎగరవేయాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు ఎమ్మె సంతోష్ గారు మాట్లాడుతూ... తీన్మార్ మల్లన్న గారి నాయకత్వంలో బహుజన వర్కర్స్ యూనియన్ తో కొత్త నాయకత్వం ప్రశ్నించే గొంతుకైనటువంటి తీన్మార్ మల్లన్న గారి ఆశయాలతో ఆర్టీసీ కార్మికులకు వారి యొక్క డిమాండ్లను ప్రభుత్వంతో పోరాడి సాధించుకుంటాం అని హామీ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికులారా ఒక్కసారి ఆలోచించండి మోసగించే ప్రభుత్వాలకు కొమ్ముకాసే నాయకుల వెంట వెళితే నష్టం తప్పదని మీ న్యాయ మైన హక్కుల కోసం పోరాడే గొంతుకకు తోడ్పాటు అవ్వండని కోరారు. ఈ కార్యక్రమంలో ఫరుక్ నగర్ మండల అధ్యక్షులు ఆవ జగన్, షాద్నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఉప్పర మౌని రాములు, షాద్నగర్ టి ఆర్ పి నాయకులు గుల్ల హరిప్రసాద్, గడీల అంజయ్య, ఆర్టీసీ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో వెలుగుమట్ల పేదల సొంతింటి కల సాకారం...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

నవంబర్ నెలాఖరులోగా పూర్తిస్థాయిలో ఇండ్ల నిర్మాణాలు, మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలి

లబ్ధిదారులకు సకాలంలో నిర్మాణ బిల్లులు చెల్లింపు

వెలుగుమట్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, అక్టోబర్ - 07: లోకల్ గైడ్:** పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను తనిఖీ చేసి, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, నిర్మాణ దశలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకొని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి వెలుగుమట్లలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. గోడల నిర్మాణం, స్లాబ్ పనులు, పైకప్పు పనులు, తుదిదశ నిర్మాణ పనుల పురోగతిని ఒక్కొక్క ఇంటి వారీగా పరిశీలించారు. ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తూ, నిర్మాణాలను వేగంగా పూర్తి చేసేలా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ నెలాఖరు నాటికి ఇళ్ల నిర్మాణాలతో పాటు అంతర్గత రోడ్లు, ఇతర మౌళిక సదుపాయాల పనులను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు నిర్మాణ సమయంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా, నిర్మాణం పూర్తయిన దశల ఆధారంగా ప్రతి సోమవారం బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇల్లు పూర్తయిన అనంతరం మొత్తం రూ.5 లక్షల వరకు ప్రభుత్వ ఆర్థిక సహాయం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు వివరించారు. ఇప్పటికే అర్హత పొందిన లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం, బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నిర్మాణాలను పూర్తి చేసి, లబ్ధిదారులు తమ సొంతింటిలో గృహప్రవేశం చేసేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో కూడిన శాశ్వత గృహాలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499